

2వ పేజీలో..


## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి**

నకిరేకల్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త

నకిరేకల్ మండలం, గోరింకల పల్లిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొనుగోళ్లను వేగవంతం చేసి వారంలో కొనుగోలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 01, మే 2025 | 16 పేజీలు


# కాటేపల్లిలో.. ఉద్రిక్తత





**బాంబుల పేలుళ్లలో ముగ్గురు మృతి**

ఆరుగురికి తీవ్ర గాయాలు

ఐదుగురి కార్మికుల పరిస్థితి విషమం

గట్టి బందోబస్తు ఏర్పాట్లలో నిమగ్నమైన పోలీసులు

2 లో..

యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని మోటకొండూరు మండలం కాటపల్లి రెవిన్యూ శివారు లో గల ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్ కంపెనీలో మంగళవారం సాయంత్రం జరిగిన బాంబుల పేలుళ్ల తో శిథిలాధుల కింద ముగ్గురు శవాల ఆచూకీ లభ్యమయ్యాయి. మరో ఆరుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడగా మెరుగైన చికిత్స కోసం యశోద ఆసుపత్రి సికింద్రాబాద్ కు తరలించారు. ఇందులో ఐదుగురు పరిస్థితి విషమంగానే ఉన్నట్లు తెలుస్తుంది.

భువనగిరి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :



## భూమి ఉన్న ప్రతి ఒక్కరికీ భూదార్ కార్డులను అందజేస్తాం

**- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

మేళ్లచెరువు ఏప్రిల్ 30 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం 2025 ద్వారా భూమి ఉన్న ప్రతి ఒక్కరికీ భూదార్ కార్డులు భూమి యాజమాన్యపు పాస్ పుస్తకములు అందజేస్తామని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. బుధవారం మండలకేంద్రమైన మేళ్లచెరువు శ్రీకస్తూరి వెంకటేశ్వర కళ్యాణ మంటపంలో భూభారతి చట్టం అవగాహన సదస్సును జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబుతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి తెలంగాణ గీతంతో సదస్సు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్

2 లో..





# పది ఫలితాల్లో.. బాలికలదే హవా

96.81 శాతం ఫలితాలతో 14వ స్థానంలో నిలిచిన సూర్యాపేట

96. 88శాతంతో 11వ స్థానంలో నిలిచిన నల్లగొండ

90. 80శాతంతో 7 వ స్థానంలో నిలిచిన యాదాద్రి భువనగిరి

జూన్ 3 నుండి 13 వరకు అడ్వాన్సుడ్ సప్లమెంటరీ పరీక్షలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : పదవ తరగతి వార్షిక పరీక్షా ఫలితాలు బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ రవీంద్రభారతిలో విడుదల చేశారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. వెంటనే జవాబు పత్రాల మూల్యాంకనము పూర్తికావించి నెల రోజుల్లోనే ఫలితాలను విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఫలితాలను పరిశీలిస్తే బాలికల ఉత్తీర్ణత శాతం ఎక్కువగా ఉంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కూడా బాలికల ఉత్తీర్ణత శాతం ఎక్కువగా వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా 92.78 శాతం ఉత్తీర్ణత సాధించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరము 1.47 ఉత్తీర్ణత ఎక్కువగా వచ్చింది.

## భూ భారతి అవగాహన సదస్సులో ఆత్మహత్యాయత్నం



2 లో..

చింతలపాలెం, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త):

## భూ భారతి చట్టం రైతుల పాలిట గొప్ప వరం..

**జిల్లా కలెక్టర్ హనుమంతు రావు**



5వ పేజీలో..




## పది ఫలితాల్లో బాలికలదే ఆధిక్యత

(మొదటి పేజీ తరువాయి..)

సంక్షేమ గురుకులాల్లో 98.7!! ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్రవ్యాప్తంగా బాలికల ఉత్తీర్ణత 94.26!! ఉత్తీర్ణత సాధించారు. బాలురు 91.32!! ఉత్తీర్ణత సాధించారు. బాలుర కంటే బాలికలు 2. 94 శాతం ఎక్కువ ఉత్తీర్ణత పొందారు. రాష్ట్రంలో 96.81 శాతంతో సూర్యాపేట జిల్లా 14వ స్థానంలో నిలిచింది. 96. 88!!తో నల్లగొండ జిల్లా 11వ స్థానంలో నిలిచింది. 90. 80!!తో యాదాద్రి భువనగిరి జిల్లా ఏడవ స్థానంలో నిలిచింది. మూడు జిల్లాల్లో ఉత్తీర్ణత శాతంలో బాలికల హవా కొనసాగింది. సూర్యాపేట జిల్లాలో బాలురు 6077 మంది హాజరుకాగా 5845 మంది పాస్ అయ్యారు. బాలికలు 5810 మంది హాజరుకాగా 5663 మంది ఉత్తీర్ణులయ్యారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 11,887 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 11, 508 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలుర ఉత్తీర్ణత శాతం 96.18 కాగా బాలికల ఉత్తీర్ణత శాతం 97. 47!! ఉత్తీర్ణత సాధించారు. మొత్తంగా సూర్యాపేట జిల్లాలో 96.81 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. నల్లగొండ జిల్లాలో 956 మంది బాలురు పరీక్షలు రాయగా 9241 మంది ఉత్తీనులై 96. 40 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 9050 మంది పరీక్షలు రాయగా 8813 మంది ఉత్తీర్ణత సాధించి 97.73!! ఫలితాలు సాధించారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా మొత్తం 18636 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 18,054 మంది ఉత్తీనులై 96. 88 శాతం ఉత్తీర్ణత సాధించారు.

యాదాద్రి భువనగిరి జిల్లాలో 4,215 మంది బాలురు పరీక్షలు రాయగా 4,111మంది ఉత్తీనులై 97. 53!! ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 4,407 మంది పరీక్షలు రాయగా 4,321 మంది ఉత్తీనులై 98.05 శాతం ఉత్తీర్ణత సాధించారు. జిల్లా వ్యాప్తంగా 8622 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 8432 మంది ఉత్తీర్ణులై 97. 80!! ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో బాలికల హవా కొనసాగగా పదవ తరగతిలో కూడా బాలికల ఉత్తీర్ణత శాతం పెంచుకొని ఆధిపత్యాన్ని కొనసాగించారు. ఇది ఇలా ఉండగా పరీక్షలు మంచిగా రాసి ఏ సబ్జెక్టులోనైనా మార్కులు తక్కువగా వచ్చినట్లు అనుమానం వస్తే ఒక్కొక్క సబ్జెక్టుకు 500 రూపాయలు ఫీజు చెల్లించి రీకౌంటింగ్ చేయించుకోవచ్చు. అదేవిధంగా సబ్జెక్టుకు 1000 రూపాయలు చెల్లించి రీ వెరిఫికేషన్ చేయించుకోవచ్చు. పదవ తరగతి అడ్వాన్సుడ్ సప్లమెంటరీ పరీక్షల షెడ్యూల్ ను ఎస్ఎస్సి బోర్డు అధికారులు విడుదల చేశారు. జూన్ 3 నుంచి 13 వరకు పరీక్షలు జరగనున్నాయి.

పరీక్ష ఫీజు మే 16వ తేదీ వరకు చెల్లించాల్సి ఉంటుంది. జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు రోజుకు ఒక పరీక్ష చొప్పున నిర్వహిస్తారు. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. ఇది ఇలా ఉండగా రాష్ట్రంలో ప్రథమ భాషలో 98.62!!, ద్వితీయ భాషలో 99.93!!, తృతీయ భాషలో 99.19!! ఉత్తీర్ణత సాధించారు. గణితంలో 96. 18!!, సామాన్య శాస్త్రంలో 96.87!!, సాంఘిక శాస్త్రంలో 99.43!! ఉత్తీర్ణత సాధించారు.

## భూమి ఉన్న ప్రతి ఒక్కరికీ భూదార్ కార్డులను అందజేస్తాం

(మొదటి పేజీ తరువాయి..)

పవార్ మాట్లాడుతూ భూములకు ఆస్తిహక్కు, సంపూర్ణ రక్షణ కల్పిస్తున్న భూభారతి చట్టం రైతులకు శ్రీరామరక్ష అని అన్నారు. ఈ చట్టాన్ని ఉపయోగించుకొని అనేక ప్రయోజనాలు పొందాలని కోరారు. రెవెన్యూశాఖను బలపరిచేందుకు ప్రజలందరికీ పూర్తి స్థాయిలో సేవలు అందించేందుకు అధికారాలు వికేంద్రీకరణ చేస్తూ ప్రతి గ్రామానికి గ్రామ పరిపాలన అధికారిని నియామకం చేస్తున్నామని త్వరలో జిల్లాలోని అన్ని గ్రామాలకు 279 మంది గ్రామ పరిపాలన అధికారులు బాధ్యతలను చేపట్టనున్నారని తెలిపారు. భూభారతి చట్టం ద్వారా అనేక రకాల భూసమస్యలు సత్వరమే పరిష్కారం అవుతా యని కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగపంపకములు, గిఫ్ట్ ల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పు లు చేసి పట్టాదారు పాస్ పుస్తకాలను, భూదార్ కార్డులను అందజేస్తారని, వారసత్వంగా వచ్చిన భూములతోపాటు సాదా బైనమాలు, క్రమబద్ధీకరణ, రిజి స్ట్రేషన్, మ్యుటేషన్లలో, రికార్డులలో సవరణను భూభారతి చట్టం ద్వారా సరిచేయబడతాయని, ప్రతి ఒక రికీ తనకున్న భూమి సరిహద్దు వివరములతో భూదార్ కార్డులను అందజేయడం, భూముల సమస్యలను వెంటనే పరిష్కరించి రైతులకు సత్వరమే మేలు చేయడమే భూభారతి చట్టం యొక్క ప్రత్యేకత అని మరియు ప్రధాన ఆశ యమని అన్నారు. భూభారతి చట్టం జూన్ 2వ తేదీ నుంచి పూర్తి స్థాయిలో అమలులోకి వస్తుందని ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి రైతులకు భూ సమస్యలు పరిష్కరించి న్యాయం చేస్తామని అన్నారు. అందరికీ అర్థమయ్యే రీతిలో భూభారతి చట్టం గురించి సుదీర్ఘంగా వివరించారు. హుజూర్‌నగర్ ఆ ర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్ పోలేని జ్యోతి ఒక్కొక్క అంశాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు వివరించారు.

ఈ సదస్సులో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ,మండల స్పెషల్ ఆఫీసర్,జిల్లా కోఆపరేటివ్ బ్యాంకుల అధికారి సూరవచల పద్మ,కొట్టె పద్మ సైదేశ్వరరావు, గాయం గోపిరెడ్డి,వాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, కాకునూరు భాస్కరరెడ్డి, శంభిరెడ్డి, మహ్మద్ అబ్దుల్ ఫరీద్,ఆకాశపు పవన్‌కుమార్, షేక్ మోసిన్, పందిళ్లపల్లి గురవారెడ్డి, కొత్త ఉపేందర్, కనిశెట్టి నాగేంద్రబాబు,షేక్ రషీ ద్, బండి రామకృష్ణ, బాణోతు సునిత,కాంపాటి వెంకటేశ్వర్లు, దొంతగాని శ్యాంకుమార్, గోరుగంటి దీప్తి, చక్కెర రాజశేఖర్‌రెడ్డితోపాటు అనేక శాఖల అధికారులు, అన్ని గ్రామాల కార్యదర్శులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ చైర్మన్లు,సె క్రటరీలు,అన్ని గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు,రైతు సంఘాల నాయకులు,భారీ సంఖ్య లో రైతులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో అవాంతరాలు కలగకుండా చూడాలి

**యాసంగి ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్**

**- ఎర్రమంజిల్ కాలనీ పౌర సరఫరాల శాఖా ప్రధాన కార్యాలయం నుండి కొనసాగుతున్న వీడియో కాన్ఫరెన్స్**

**- వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**కొత్తగూడెం, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:** యాసంగి ధాన్యం కొనుగోళ్లపై పౌర సరఫరాల శాఖా రూపొందించిన విధి విధానాలను విస్తరిస్తున్న పౌర సరఫరాల శాఖా ముఖ్య కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ ధాన్యం కొనుగోళ్ల సునిశితమైన అంశం,ఆయా జిల్లాల కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ఎటువంటి అవాంతరాలు కలుగకుండా చూసుకోవాలి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిరానున్న 1520 రోజులు ధాన్యం కొనుగోళ్ల ఉద్పృతంగా ఉంటాయిఈ




సమయంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలిగోడౌన్లు అందుబాటులో లేని చోట అందుబాటులో ఉన్న మిల్లులకు ధాన్యం తరలించాలి 54.89 లక్షల ఎకరాల్లో రబీ సాగు137.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా 70.13 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు ప్రణాళికలుఅందుబాటులో సరిపడా గన్నీ బ్యాగులురాష్ట్రంలో పెరుగుతున్న ధాన్యం దిగుబడికి అనుగుణంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుధాన్యం కొనుగోళ్లకు రాష్ట్ర వ్యాప్తంగా 8,381 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం202122 ను పోల్చి చూస్తే ఈ రబీ సీజన్ లో అదనంగా 1,772 కొనుగోలు కేంద్రాలు ప్రారంభంసన్నాలకు సత్వరమే బోనస్ చెల్లింపులుధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాలో నగదు జమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన తో కలిసి పాల్గొన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సన్నాలకు సత్వరమే బోనస్ చెల్లింపులు,

ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాలో నగదు జమ అయ్యే విధంగా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ధాన్యం కొనుగోలులో భాగంగా సన్నా మరియు దొడ్డు ధాన్యం కొనుగోలుకు వేరువేరు గా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పౌరసరఫరాల శాఖ అధికారులు రుక్మిణి, త్రినాథ్ బాబు, సహకార శాఖ అధికారి కుర్షిద్ మరియు సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాటేపల్లిలో ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి..)

మృతి చెందిన ఇద్దరి మృతదేహాలు భువనగిరి ఏరియా ఆసుపత్రిలో ఉండగా మరొకరిది గాంధీ ఆసుపత్రిలో ఉన్నది. ప్రస్తుతం కాటపల్లి ఎక్స్ ప్లోజివ్ ఫ్యాక్టరీ సమీపంలో ఉద్రిక్తతవాతావరణం నెలకొంది. స్థానిక పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేసి పర్యవేక్షి స్తున్నారు.

**మృతుల వివరాలు**

1.గుమ్మగ్గుంట్ల సందీప్ మోటకొండూరు మండలం గ్రామం కాటేపల్లి
2.చెందోజు దేవి చరణ్ మండలం.గ్రామం మోటకొండూర్
3.కల్వల నరేష్ మండలం.గ్రామం ఆత్మకూర్ ( ఎం )

## భూ భారతి అవగాహన సదస్సులో ఆత్మహత్యాయత్నం

(మొదటి పేజీ తరువాయి..)



చింతలపాలెం మండలంలో భూభారతి అవగాహన సదస్సు జరుగుతుండగా దొంగల నాగరాజు పెట్రోల్ బాటిల్ తో తల్లి వీరమ్మ పురుగుల మందు డబ్బాతో ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించారు. భూ సమస్యల పై సమావేశం జరుగుతుండగా తమ భూసమస్యను పరిష్కరించాలని ఎన్నో ఏళ్లుగా రెవిన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. దీంతో పోలీసులు, రైతులు అడ్డుపడి తల్లి కొడుకులకు నచ్చచెప్పారు. తమ భూమి విషయంలో ఎన్ని సార్లు అధికారుల వద్దకు తిరుగుతున్న భూ సమస్య పరిష్కారం కావడం లేదని అధికారుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ స్పందించి, భూ భారతి చట్టం ద్వారా తప్పకుండా న్యాయం జరుగుతుందని, తమ భూసమస్యలో పూర్తిస్థాయి విచారణ జరిపి న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

ఇలా త్రిపాఠి కొనుగోలు కేంద్రం నిర్వాహకులను , సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె గోరింకలపల్లిలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని పరిశీలిస్తూ దాన్యం లో తేమశాతాన్ని ,అదేవిధంగా తాలు, చెత్త,చెదారం, తదితర అన్నింటిని ప్రత్యక్షంగా పరిశీలించారు . అకాల వర్షాలు వచ్చే సూచన ఉన్నందున కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని నిర్వాహకులు తక్షణమే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని చెప్పారు. ముఖ్యంగా నాణ్యత ప్రమాణాలతో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ఈ విషయంపై మరోసారి రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు.రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు సరైన తేమ శాతంతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల తేవాలని, అదేవిధంగా దాన్యంలో తాలు ఉండవద్దని ,చెత్త ,చెదారం మట్టి పెల్లలు వంటివి లేకుండా చూసుకోవాలని, అలాంటివి తక్షణమే కొనుగోలు చేసి మిల్లులకు పంపించడం జరుగుతుందని తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆకాల వర్షాలు వస్తే కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం తడిసిపోయేందుకు అవకాశం ఉందని, అలా కాకుండా నిర్వాహకులు ముందస్తుగానే అవసరమైనన్ని టార్పాలిన్లు సేకరించుకుని అందుబాటులో ఉంచుకోవాలని, ఎట్టి పరిస్థితులలో ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ధాన్యం సేకరణ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ వెంట ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్డీవో అశోక్ రెడ్డి, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, తహసిల్దార్, మార్కెట్ ఇన్చార్జి సీతవో శీలం నాగరాజు తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# మోటార్ సైకిళ్లను దొంగిలించే అంతరాష్ట్ర ముఠా అరెస్ట్

**జిల్లాలో 66 బైకులను దొగిలించిన ముగ్గురు రిమాండ్**

**రూ26,50,000 విలువగల14 బైకులు స్వాధీనం**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్**




*నల్గొండ ప్రతినిధి, ఏప్రిల్30, ప్రభాతవార్త:* తెలంగాణ లోని నల్లగొండ జిల్లా తో పాటు ఏపి లోని పలు జిల్లాల్లో ఖరీదైన బైకులే టార్గెట్ చేసుకుని చోరీలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర ముఠా ను వాడపల్లి పోలీసులు అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ తెలిపారు. ఎస్పీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు తో కలిసి నిందితుల వివరాలు వెల్ల డించారు. గత కొంతకాలంగా తెలంగాణ లోని దామర చర్ల, నల్గొండ, నార్కెట్ పల్లి, ఇబ్ర హీంపట్నం లలో రాత్రి సమయంలో ఇంటి ఆవరణలో పార్క్ చేసి ఉన్న బైకులు చోరీ ఆవు తుండటంతో వాహనాల యజమానులు ఆయా పోలీసుస్టేషన్ లలో ఫిర్యాదు చేశారు. దీంతో నల్గొండ ఎస్పీ శరత్ చంద్రపవార్ ఆదేశాలతో వరుస బైక్ చోరీలపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో వాడపల్లి శివారులోని అంతరాష్ట్ర బార్డర్ చెక్ పోస్ట్ వద్ద బుధవారం తెల్లవారుజామున వాడపల్లి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి తన సిబ్బందితో వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఏపీ వైపుకు వెలుతున్న టూవీలర్ ను ఆపి దానిపై ఉన్న ఇద్దరి వివరాలతో పాటు బైక్ డాక్యుమెంట్స్ అడిగారు. వారు పొంతన లేని సమాదానం చెప్పటంతో ఇద్దరినీ స్టేషన్ క ✓ ు తరలించి విచారించారు. పోలీసుల ఎంక్వరి లో ఏపీ లోని గుంటూరు జిల్లా చిలుకలూరిపేట మండలం కావూరు గ్రామానికి చెందిన నలమాల యర్రబ్బాయి అలియాస్ లూథర్, గుంజి అంకమరావు లు కూలీ పనులు చేసుకుంటూ జీవనోపాధి పొందేవారు. వీరు జల్సా లకు అలవాటుపడి ఖరీదైన బైకు లు దొంగిలించి వాటిని విక్రయించి ఎంజాయ్ చేయాలని నిర్ణయించుకున్నారు . మూడు సంవత్సరాలు గా తెలంగాణాలో ని దామరచర్ల, నల్గొండ, నార్కట్ పల్లి, ఇబ్రహీంపట్నం లతో పాటు ఏపి లోని మార్టూర్, పొన్నూర్ పట్టణాలలో ప్రభుత్వ కార్యాలయాలు ఎక్కువ జన సంచారం ఉన్న హోటళ్ళు, వైన్స్ ల వద్ద నిలిపి ఉంచిన వాహనాలను"కీ" లాంటి పరికరాన్ని ఉపయోగించి వాహనాలను చోరీ చేసి పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం జానపహాడ్ గ్రామానికి చెందిన మట్టిపల్లి శ్రీకాంత్ సహాయంతో గుంటూరు లో విక్రయించి వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తారని తెలిపారు. ముగ్గురుని అదుపులోకి తీసుకుని మరింత లోతుగా విచారించగా నల్గొండ జిల్లాలోనే 66 ఖరీదైన బైకులు చోరీచేసినట్టు నేరం అంగీకరించారని ఎస్పీ తెలిపారు. గతంలో వీరిపై వాడపల్లి పోలీస్ స్టేషన్ లో03, నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో 02 , నల్గొండ టూ టౌన్ లో 01 , నల్గొండ రూరల్ లో 01,నార్కెట్ పల్లి లో 02,ఇబ్రహీంపట్టణం లో1,ఏపీ లోని మార్టూర్ లో 02 , పొన్నూరు లో 1 , రాజమండ్రి1కేసు నమోదు అయినట్లు చెప్పారు. వీరి వద్ద నుంచి రూ 26,50,000 విలువైన 06 రాయల్ ఎన్ ఫీల్డ్ లు,07 బజాజ్ పల్సర్ బైక్ లు,01 హోండా షైన్ బైకు మొత్తం14 బైకులు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. నిందితులు అందించిన వివరాల తో చోరీ అయిన మరో 22 బైకుల రికవరీ చేయనున్నట్లు చెప్పారు. వరుస చోరీల కేసును ఛేదించిన మిర్యాలగూడ రూరల్ సిఐ పిఎన్ డి ప్రసాద్, సిసిఎస్ సిఐ డానియల్ కుమార్ , వాడపల్లి ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి , సిబ్బంది సతీశ్, భాస్కర్, వెంకటేశ్వర్లు, రషీద్, విష్ణువర్ధన గిరి, రాంప్రసాద్, పుష్పగిరి, శ్రీనివాస్ రెడ్డి లను అభినందించి రివార్డు ఇవ్వనున్నట్లు ఎస్ పి తెలిపారు. జిల్లాలోనేరాల అదుపుచేయటానికి నిఘా బృందాలు నిరంతరం పని చేస్తున్నట్లు ఎస్పీ శరత్ చంద్రపవార్ పేర్కొన్నారు .

# పదో తరగతి ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ





*హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 30:* పదో తరగతి ఫలితాల్లో హాలియాకు చెందిన వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఆకాంక్ష పాఠశాలకు చెందిన పి.హర్షిత్ 574 మార్కులతో టౌన్ మొదటి ర్యాంకు సాధించగా అదే పాఠశాలకు చెందిన డి.శ్రీ శాన్వి 556, ఎం.తిలక్ 555, రమ్యశ్రీ 554, వైష్ణవి 553, తరుణ్ 551, లాస్య 551, నవ్య శ్రీ 550 మార్కులు సాధించగా 500 మార్కులు దాటి 28 మంది విద్యార్థులు సాధించినట్లు ప్రిన్సిపాల్ రవీందర్ తెలిపారు. అదేవిధంగా కృష్ణవేణి పాఠశాల విద్యార్థి గీతాంజలి 559 మార్కులు సాధించగా 27 మంది విద్యార్థులు 500 పైన మార్కులు సాధించినట్లు పాఠశాల చైర్మన్ నిమ్మల లక్ష్మారెడ్డి, లక్ష య పాఠశాలకు చెందిన ఏ అభిలాష్ 559 సాధించగా 18 మంది విద్యార్థులు 500 పైన మార్కులు సాధించినట్లు డైరెక్టర్ నాగేంద్ర విజయభాస్కర్ రెడ్డి, టైం పాఠశాలకు చెందిన జాహ్నవి 558 సాధించగా 17 మంది విద్యార్థులు 500 పైగా మార్పులు సాధించినట్లు డైరెక్టర్ మంద నరేందర్ రెడ్డి, అక్షయ హైస్కూల్లో ఎం.కార్తీక్ 549 మార్కులు సాధించగా పాఠశాలకు చెందిన ఏడు మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ బిక్షపతిలు తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్స్, ఉపాధ్యాయులు యాజమాన్యం తల్లిదండ్రులు అభినందించారు.

# గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్

*హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 30:*



హాలియా మున్సిపాలిటీ 11వ వార్డు మాజీ కౌన్సిలర్, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, హాలియా మున్సిపల్ టిఆర్ఎస్ కౌన్సిల్ ఫోర్ లీడర్, నల్లగొండ జిల్లా మున్సిపల్ కౌన్సిలర్ ఫోరం చైర్మన్ వర వెంకట్ రెడ్డి భవాని ల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్ర వెంకటరెడ్డి బుసిరెడ్డి పాండురంగారెడ్డిని స్వాగతించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, మాజీ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, నెల్లికల్ మాజీ సర్పంచ్ పమ్మి జనార్ధన్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ బెడుదూరి వెంకటరెడ్డి,చామల మధుసూదన్ రెడ్డి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బుసిరెడ్డి

*పెద్దవూర ఏప్రిల్ 30 ప్రభాతవార్త*



హైదరాబాద్,వి.యమ్.ఆర్ కన్వెన్షన్,సాగర్ రోడ్,ఇంజాపూర్ నందు బోయ నరేందర్ రెడ్డి సరస్వతి(శ్రీదేవి)ల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై వధూవరులు నవ్యసంతోష్ లను బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆశీర్వదించారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో పెద్దవూర తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, ఉప సర్పంచ్ మట్టపల్లి ప్రదీప్ రెడ్డి,కర్నాటి మల్లారెడ్డి, సంజీవరెడ్డి, మట్టపల్లి, బి.వెంకటేశ్వర్లు, వల్లెం శేఖర్ రెడ్డి,ఇరుమాది రవీందర్ రెడ్డి, సుబ్బారెడ్డి, గణేష్, చామల మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# అనారోగ్యానికి గురైన పలువురిని పరామర్శ

**సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి**



**పెద్ద అడిశర్ల పల్లి, 30 ఏప్రిల్ ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన పలువురు అనారోగ్యంతో బాధపడుతున్న వారిని బుధవారం నాడు సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి మాజీ ఎంపీపీ తేరా సత్య నారాయణ రెడ్డి వారిని పరామర్శించారు, ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో సమస్య లను అడిగి తెలుసుకోవడంతో పాటు వారికి వైద్య పరంగా మనోధైర్యాన్ని అందించడంతోపాటు అన్ని విధాలుగా మీకు సహకరిస్తానని వారికి ధైర్యం చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో గణపురం శంకర్, బోల్లి గోర్ల కొండలు, వంగాల శ్రీనివాస్ రెడ్డి,పోతేం అంబేద్కర్, బోల్లి గోర్ల కోటేష్ యాదవ్, జెల్ల బుచ్చయ్య, గణపురం రామచంద్రం, పోతెం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు రెండు ఎద్దుల మృతి



**డిండి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త** మండల పరిధిలోని బ్రాహ్మణ పల్లి గ్రామ పంచాయతీ బుధవారం సాయంత్రం కురిసిన అకాల వర్షాలకు పిడుగుపాటుకు గురై జబ్బుల పెద్దయ్య అనే వ్యక్తి రెండు ఎద్దులు చనిపోయాయి. దీంతో పెద్దయ్య కన్నీటి పర్యంతమయ్యాడు. ఘటనా స్థలికి తాసిల్దార్ అంబటి ఆంజనేయులు, సీనియర్ అసిస్టెంట్ ముస్తఫా, సర్వేయర్ ముత్తయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. కాగా నిరుపేద రైతు కుటుంబాన్ని ప్రభుత్వాన్ని విధాలుగా ఆదుకోవాలని పలువురు గ్రామస్తులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# కుక్కల దాడిలో 31 గొర్రె పిల్లలు మృతి

*నడిగూడెం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:*

కుక్కలు దాడిలో 31 గొర్రె పిల్లలు మృతి చెందిన సంఘటన నడిగూడెం మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు



తెలిపిన వివరాల ప్రకారం నడిగూడెం గ్రామానికి చెందిన వట్టె సతీష్ గొర్రె పిల్లలు మేతకు గ్రామ వెలుపల పొలాలకు వెళ్లగా కుక్కలు మూకుమ్మడిగా దాడి చేశాయి. ఈ దాడిలో 31 గొర్రె పిల్లలు మృతి చెందినట్లు వాటి విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని తెలిపారు. నష్టపరిహారం చెల్లించి బాధితుడిని ఆదుకోవాలని పలువురు కోరారు. గ్రామంలో కుక్కల బెడద అధికమైంది. ఏ వీధిలో చూసినా కుక్కలు గుంపులు గుంపులుగా దర్శనమిస్తున్నాయి. దాడులకు పాల్పడుతుండడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

# మైనర్ బాలికపై అత్యాచార యత్నం

*గరిడేపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :*

మైనర్ బాలికపై ఒక యువకుడు అత్యాచారయత్నానికి పాల్పడ్డ ఘటన గరిడేపల్లి మండలంలోని కల్మలచెరువు గ్రామంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బాధితురాలు తన అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటుంది. మంగళవారం రాత్రి బాధితురాలు వీధిలో ఆడుకుంటుండగా కరెంటు పోయింది ఆ సమయంలో అక్కడికి వచ్చిన అమరవరపు సాయి అనే యువకుడు బాలికను మాయమాటలు చెప్పి ఇంట్లోకి తీసుకువెళ్లి అత్యాచారయత్నం చేయబోగా ఎవరో వచ్చిన అలికిడి కావడంతో బాధితురాలిని ఎవరికైనా చెప్పితే చంపేస్తానని బెదిరించి ఇంటికి పంపించేశాడు. రాత్రి బాధితురాలు తన అమ్మమ్మ ఇంటి వద్ద పడుకోగా మళ్లీ ఆ యువకుడు వెళ్లి బాధితురాలని లేపడంతో బాధితురాలు గట్టిగా కేకలు వేసింది. అక్కడే పడుకున్న తన అమ్మమ్మ మరియు చుట్టుపక్కల వాళ్ళు రావడంతో యువకుడు పరారయ్యాడు. దీంతో బాలిక జరిగిన విషయాన్ని మొత్తం కుటుంబ సభ్యులకు చెప్పడంతో బుధవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాలికను పరీక్షల నిమిత్తం హుజూర్నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గరిడేపల్లి ఏఎస్ఐ రాములు నాయక్ తెలిపారు.

## అక్షయ తృతీయ వేళ పసిడి మెరుపులు



కోదాడ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:

భారతీయ కుటుంబాలలో బంగారానికి ఒక ప్రత్యేక స్థానం ఉంది .ప్రపంచ దేశాలలో బంగారపు నిల్వలు ఉన్న అత్యధిక దేశంగా భారతదేశానికి పేరు ఉంది. అక్షయ తృతీయ వేళ బంగారం కొనుగోలు చేస్తే తమ ఇంట సిరిసంపదలు పెంపొందుతాయని ఉద్దేశంతో అక్షయ తృతీయ నాడు కనీసం వీసమెత్తైన బంగారం కొనాలని ప్రతి మహిళ కోరుకుంటుంది. నేడు మార్కెట్లో అత్యంత విలువ కలిగిన లోహంగా ఉన్న బంగారం 10 గ్రాములు లక్ష రూపాయలు పలుకుతున్నప్పటికీ బుధవారం అక్షయ తృతీయ సందర్భంగా పట్టణంలోని బంగారపు దుకాణాలు మహిళలతో కళకళలాడాయి. పలువురు దుకాణదారులు రకరకాల ఆఫర్లతో మహిళలను ఆకర్షించేందుకు ప్రయత్నించారు. పట్టణంలో ఒక్కరోజే కోట్ల రూపాయలలో వ్యాపారం నడిచినట్లు దుకాణదారులు తెలుపుతున్నారు. పట్టణానికి చెందిన ఒరుగంటి నారాయణ సన్స్ జ్యువలరీస్లో ఎంత బంగారం కొంటే అంత వెండి ఉచితం అనే ఆఫర్తో దుకాణానికి మహిళలు భారీ ఎత్తున చేరి కొనుగోళ్లు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఒరుగంటి బ్రహ్మం రాము నవీన్ నిఖిల్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలకు నమ్మకంగా ఆభరణాలను అందజేస్తూ వినియోగదారుల మనసులు గెలుచుకున్నామన్నారు. అక్షయ తృతీయ సందర్భంగా వజ్రాభరణాలపై సైతం ఐదు శాతం తగ్గింపును ఇస్తున్నట్లు తెలిపారు.

## మానవత్వం చాటిన ఎన్నారై రవి

అనంతగిరి ఏప్రిల్ 30 ప్రభాత వార్త:



విధి రాసిన రాతలో ఓ బాలిక ఒంటరిగా మిగిలిపోయింది.తల్లి చనిపోయిన కొన్ని రోజులకే తండ్రి చనిపోయి తల్లిదండ్రులని కోల్పోయి అనాధగా మారిన బాలికను హక్కున చేర్చుకునీ మానవత్వం చాటి ఆ చిన్నారికి చేయూతను అందించేందుకు ముందుకు వచ్చారు ఎన్నారై బెల్లంకొండ రవి. కలకోవ గ్రామ మాజీ సర్పంచ్, కమ్యూనిస్టు నాయకుడు మండవ శాంతిబాబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.కొన్ని రోజుల క్రితం భార్య మరణించడంతో సత్తిబాబు కూతురు కార్తీక ఒంటరి అయింది. సత్తిబాబు దశదిన కర్మలో పాల్గొన్న రవి పాపని చూసి చలించిపోయి రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తన పై చదువుల కోసం కృషి చేస్తానని ఆ చిన్నారికి హామీ ఇచ్చారు.దీంతో గ్రామస్తులు ఎన్నారై రవికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతగిరి మండలం పాలవరం గ్రామానికి చెందిన ఎన్నారై బెల్లంకొండ రవి ఫౌండేషన్ ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.

## మండవ శాంతి బాబుకి నివాళులు



మునగాల ఏప్రిల్ 30 ప్రభాతవార్త

కలకోవ సిపిఎం గ్రామ కార్యదర్శి మం డవ శాంతి బాబు ఆశ య సాధనకు కృషి చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు . శాంతి బాబు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బుధవారం సంతాప సభ కొంపెల్లి లింగయ్య అధ్యక్షతన నిర్వహించారు. తన తండ్రి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ఎర్ర జెండా పక్షాన ప్రజా సమస్యల పైన వాటి పరిష్కారం కొరకు పేదల పక్షపాతిగా నిరంతరం కృషి చేసేవాడని, చిన్న వయసులోనే ప్రజా మన్ననలు పొందిన వ్యక్తి అని అన్నారు. బాబు అకాల మరణం చెందడం పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటని అన్నారు పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ శాంతి బాబు మరణం సిపిఎం పార్టీకే తీరనిలోటు అని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జూలకంటి విజయలక్షి ్మ, షేక్ సైదా, బచ్చలకూర స్వరాజ్యం, బెల్లంకొండ సత్యనారాయణ, మండల కమిటీ సభ్యులు వెంకటాద్రి, వెంకట కోటమ్మ, స్టాలిన్ రెడ్డి, కృష్ణారెడ్డి, వీరబోయిన వెంకన్న, సతీష్, సుందరయ్య,శేఖర్ రెడ్డి, నాగరాజు, లింగయ్య, ధర్మరాజు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## 98.4!! ఎస్ ఎస్ సి మండల ఉత్తీర్ణత

మునగాల ఏప్రిల్ 30 ప్రభాతవార్త

98.4!! ఎస్ ఎస్ సి ఉత్తీర్ణత మండల వ్యాప్తంగా సాధించినట్లు ఎంఈఓ పిడతల.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్నత పాఠశాలల, గురుకుల స్కూల్, మోడల్ స్కూల్, కేజీబీవీ స్కూల్, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయుల కు పదో తరగతిలో 100!! ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. మునగాల మండలం 383 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకాగా 377 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఆరుగురు విద్యార్థులు ఫెయిల్ అయ్యారన్నారు. మండల టాపరు గా న్యూ ప్రజ్ఞా స్కూల్ 560, గురుకుల స్కూల్ 541, కేజీబీవీ స్కూల్ 530, మోడల్ స్కూల్ 525 మార్కులు సాధించినట్లు తెలిపారు.

## బిజెపిని బౌద్ధ స్థాయిలో బలోపేతం చేయాలి



˘అ నంతగిరి ఏప్రిల్ ప్రభాత వార్త:

బీజేపీని బూత్ స్థాయిలో బలోపేతం చేయాలని ఆ పార్టీ మండల సంవచనా ప్రభారి కడియం రామచంద్రయ్య అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని అపార్టీ మండల అధ్యక్షుడు చింతకుంట్ల సతీష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చింతకుంట్ల సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ సర్వసభ్య సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు.రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో గెలుపే ధ్యేయంగా ప్రతీ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని,రాష్ట్ర ప్రభుత్వం అవినీతి,దోపిడి విధానాలను ప్రజలకు తెలియ జేయాలన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు.అదేవిధంగా బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతం చేయిటకు మండల ప్రభారి వ్యవస్థను రాష్ట్ర మొత్తం ఏర్పాటు చేశారని అన్నారు.పార్టీ కార్యక్రమాల్లో కార్యకర్తలు చురుకుగా పాల్గొనే విధంగా ప్రస్తుతం డా.అంబేద్కర్ జయంతోత్స వాలపై,అటల్ బిహారీ వాజపేయి జయంతోత్స వాలపై వన్ నేషన వన్ ఎలక్షన్ ప్రతినెల జరిగే మన్ కీ బాత్ ప్రోగ్రాం ఫీడ్ బ్యాక్ వివరాలను నివేదిక ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు వంగవీటి శ్రీనివాసరావు,దండా శ్రీనివాసరెడ్డి,మల్లె బోయిన వెంకటేష్ యాదవ్,మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు

## చదువుకు పేదరికం అడ్డు కాదు

నడిగూడెం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:



పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మండల టాపర్ గా షేక్ నజ్మీన్ నిలిచి చదువుకు పేదరికం అడ్డు కాదని నిరూపించింది. పదవ తరగతి ఫలితాలలో స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో చదివిన నాజ్మీన్ 543 మార్కులు సాధించింది. విద్యార్థిని తండ్రి స్థానికంగా సైకిల్ షాప్ నిర్వహిస్తుండగా తల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్నారు .విద్యార్థిని గతం లో కూడా రాష్ట్ర స్థాయి పోటీపరీక్షలలో పోటీ పడి విజయాలు సాధించినది. నాజ్మీన్ మంచి మార్పులతో మండలంలో టాపర్ గా నిలవడంతో కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాజ్మీన్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరుణ ,ఉపాధ్యాయ బృందం ,తల్లిదండ్రులు స్థానిక హిందీ ఉపాధ్యాయుడు యం డి మోలానా అభినందించారు.

## ప్రీ ప్రైమరీ విధానం అమలకు చర్యలు

నడిగూడెం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ (నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ) విధానాన్ని ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వము యోచిస్తుంది. వచ్చే విద్యా సంవత్సరం నుండి ఈ విధానాన్ని అమలు చేయనున్నారు. ప్రీ ప్రైమరీ తరగతుల ఏర్పాటులో ప్రభుత్వ బడుల ఆవరణలోని అంగన్వాడీ కేంద్రాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వనున్నారు. జిల్లాలో సగానికి పైగా ప్రాథమిక పాఠశాలలో బోధన ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఉచితంగా యూనిఫాం, పుస్తకాలు, భోజనం అందించనున్నారు. జిల్లాస్థాయిలో విద్యాశాఖ మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు పాఠశాలలను ఎంపిక చేసి నివేదికను అందజేశారు. ప్రాథమిక విద్య బలోపేతంపై ప్రభుత్వము దృష్టిసారించింది. అంగన్వాడి కేంద్రాల నుంచి పలువురు విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు వెళుతున్న నేపద్యంలో రాష్ట్ర ప్రభుత్వము ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు గాను ప్రీ ప్రైమరీ విధానాన్ని అమలు చేసేందుకు నిర్ణయించింది. దీంతో అంగన్వాడీ కేంద్రాల్లో చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులు ప్రాథమిక పాఠశాలల్లో చేరే అవకాశం ఉంటుంది. నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ విద్యను అందించనున్నారు. వచ్చే విద్యా సంవత్సరం తప్పనిసరిగా ప్రీ ప్రైమరీ విధానాన్ని అమలు చేయనున్నారు.




## పేద ప్రజల పక్షాన సిపిఐ నిరంతరం పోరాటం



చిలుకూరు ఏప్రిల్ 30 ప్రభాత వార్తే

ప్తద ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేసేది కమ్యూనిస్టులు మాత్రమే అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు బుధవారం మండల కేంద్రంలోని డిఎన్ భవన్ లోన్ జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో వారు మాట్లాడారు పేద వర్గాలకు నిత్యవసర ధరలు పెంచుతూ కార్పొరేట్ వర్గాలకు లక్షల కోట్లు రుణాలు మాఫీ చేస్తున్న అన్నారు దేశంలోని పాలకవర్గాలు కార్పొరేట్ వర్గాలకు కొమ్ముకాస్తూ పేద ప్రజల పొట్ట కొడుతున్నారు అని ఆరోపించారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న తర్వాత జరగనున్న మండల జిల్లా రాష్ట్ర మహా సభలు లను విజయవంతం చేయాలని కోరారు ఈ సందర్భంగా 35 మందిని కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది కటికల నాగేశ్వరరావు బాల బోయిన రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొడ్డ వెంకటయ్య ఏఐ వై ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపురి కొండలు సిపిఐ మండల కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిలు షేక్ సాహెబ్ ఆలీ సిలువేరు ఆంజనేయులు ముక్క లక్షీ ్మనారాయణ కస్తూరి సైదులు వడ్డేపల్లి కోటేష్ తదితరులు పాల్గొన్నారు....

## నూరు శాతం ఉత్తీర్ణత

నడిగూడెం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:

పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు నూరు శాతం ఫలితాలను సాధించారు. మండలంలో 281 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 269 మంది ఉత్తీర్ణులయ్యారు. 95.73!! ఫలితాలను సాధించారు. సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 81 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా అంత ఉత్తీర్ణులై నూరు శాతం ఫలితాలను సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి ఉపేందర్ రావు తెలిపారు. నడిగూడెం బాలికల ఉన్నత పాఠశాల, రామాపురం, రత్నవరం, సిరిపురం, నడిగూడెం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లో నూరు శాతం విద్యార్థులు ఫలితాలను సాధించారు. కరివిరాల మోడల్ స్కూల్ విద్యార్థులు కూడా నూరు శాతం ఫలితాలను సాధించారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ఎస్.కె.నజ్మీన్ 600 మార్కులకు 543 మార్కులు సాధించి మండల స్థాయిలో టాపర్ గా నిలిచారు. సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని పి.కృష్ణవేణి 600 మార్కులకు గాను 541 మార్కులతో మండలంలో ద్వితీయ ర్యాంకు సాధించారు. సిరిపురం ఉన్నత పాఠశాల విద్యార్థి ఎం సురేష్ 528 మార్కులు సాధించి మండల స్థాయిలో తృతీయ ర్యాంకు సాధించారు. మండల స్థాయిలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులను ఎంఈఓ ఉపేందర్ రావు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, ప్రధానోపాధ్యాయులు కరుణ, ఉపేందర్ ఉపాధ్యాయులు అభినందించారు. చదువులో రాణించి మరిన్ని ర్యాంకులు సాధించాలని ఆకాంక్షి ంచారు.

## మే డే నిర్వహణకు ఏర్పాట్లు

నడిగూడెం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:

నేడు మండలంలో మేడే నిర్వహణకు వివిధ పార్టీల అనుబంధ సంఘాలు, ట్రేడ్ యూనియన్లు ఏర్పాట్లు సిద్ధం చేశారు. జెండా దిమ్మెలకు రంగులను వేసి ఆకర్షణీయంగా అలంకరించారు. మే డే సందర్భంగా గ్రామ వీధుల్లో ర్యాలీలు చేపట్టి సభలు సమావేశాలు నిర్వహించి జెండాలను ఎగరవేసేందుకు కార్మికులంతా సిద్ధమవుతున్నారు. పండుగ వాతావరణం లో మేడే జరుపుకునేందుకు చర్యలు తీసుకుంటున్నారు. నడిగూడెం, బృందావనపురం, వేణుగోపాలపురం, సిరిపురం, వల్లపురం, రామచంద్రాపురం, రత్నవరం, రామాపురం, తెల్లబెల్లి, శ్రీరంగాపురం, చాకిరాల తదితర గ్రామాలలో కార్మిక సంఘాల నాయకులు జండా దిమ్మెలకు రంగులను వేసి జండాలను కట్టారు. కార్మికులంతా ఐక్యంగా మేడే పండుగను జరుపుకునేందుకు సిద్ధమయ్యారు. కార్మిక చట్టాలను సమర్థవంతంగా

# భూ భారతి చట్టం రైతుల పాలిట గొప్ప వరం

## గ్రామ స్థాయిలో భూమీ రికార్డుల నిర్వహ భూ సమస్యలు లేని జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## జిల్లా కలెక్టర్ హనుమంతు రావు

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త:*

భూ భారతి చట్టం2025 ద్వారా రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ హనుమంతు రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని గంజి మార్కెట్ లో బుధవారం భూ భారతి చట్టం 2025 పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ హనుమంతు రావు జ్యోతి ప్రజ్వలనాతో ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ సమస్యలను శాశ్వత పరిష్కారం చేయడానికి క్షేత్ర స్థాయి అధికారులు, మేధావులతో చర్చలు జరిపి అనేక సమస్యలను పరిష్కరించే విధంగా ఏర్పాటుచేసిన చట్టమే భూభారతి చట్టం అని అన్నారు. భూ సమస్యలను దరఖాస్తు చేసుకొనుటకు, భూ భారతి పోర్టల్ సమస్యలను పరిష్కరించేందుకు అధికారుల గ్రామాలలో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి ప్రతి రైతు సమస్య పరిష్కరించ డానికి ఈ చట్టం ద్వారా వెసులుబాటు కల్పించారని తెలిపారు, సాదా బైనామాలను,గ్రామస్థాయిలో పరిష్కారం కానీ సమస్యలు మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో పరిష్కారం చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించారు. జిల్లా స్థాయి లో రెవిన్యూ సిబ్బందికి ఇప్పటికే అవగాహన కల్పించటం జరిగిందని, మండల స్థాయిలో ప్రజలకి చట్టం పై అవగాహన కల్పించేందుకు జిల్లాలోని అన్ని మండలాలలో ప్రజలకి సమస్యలు పరిష్కరించుకునే విధంగా అవగాహన సదస్సు ల ద్వారా పూర్తిగా తెలియజేసినట్లు పేర్కొన్నారు. ధరణిలో చాలా సమస్యలు పరిష్కరించలేని విధంగా ఉన్నాయని ప్రతి సమస్యని కలెక్టర్ ద్వారా గానీ కోర్టు ద్వారా గానీ పరిష్కరించే విధంగా ఉండేదని ప్రతి ఒక్కరు గ్రామం నుండి జిల్లాస్థాయి వరకు వచ్చి సమస్య పై దరఖాస్తు ఇవ్వాలంటే ప్రజలకి చాలా ఇబ్బందిగా ఉండేదని అన్నారు.భూ భారతి చట్టం ద్వారా సమస్యని బట్టి తహసీల్దార్, ఆర్ డి ఓ, కలెక్టర్ స్థాయి లో పరిష్కరించవచ్చు అని త్వరలో గ్రామ స్థాయి లో భూ సమస్యలు పరిష్కరించేందుకు గ్రామ పరిపాలన అధికారిని (జి పి ఓ) నియమించబోతున్నాట్లు తెలిపారు.భూ భారతి చట్టం ఏప్రియల్ 14 న ప్రారంభించి నాలుగు మండలాలలో పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు జరుగుతుందని,రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామం లో భూ భారతి చట్టం అమలు



జరుగుతుందని తెలిపారు. రైతులు కుటుంబంలో కొంతమంది మాత్రమే భూమిని పట్టా మార్పిడి చేసుకునేవారని భూ భారతి చట్టం అమలులో భాగంగా వారసత్వం /పౌతి అమలు చేసేటప్పుడు కుటుంబ సభ్యులందరికి,గ్రామ పంచాయతీలో నోటీసులు ఇచ్చి వారం గడువు ఇస్తామని ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేసే విధంగా పైసలు బాటు కల్పించాలని తెలిపారు.గ్రామ రెవిన్యూ రికార్డుల నిర్వహణలో భాగంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 న ప్రతి గ్రామంలో సదస్సులు నిర్వహించి ప్రతి రైతు కి 1 బి అందజేస్తామని ఏమైనా తప్పులు ఉంటే సరి చేస్తామని తెలిపారు.విస్తీర్ణం లో మార్పులు,మిస్సింగ్ సర్వే నెంబర్, సవరణలు లాంటిప్రతి సమస్యకి మీ సేవ ద్వారా కాకుండా స్వయంగా దరఖాస్తు చేసుకునేలా భూ భారతి పోర్టల్ రూపొదించారని తెలిపారు.ఆధార్ వల్లే ప్రతి ఒక్కరి భూమికి భూధార్ అనే యూనిక్యూ నెంబర్ ఇచ్చి ప్రతి భూమికి సరిహద్దులు నిర్ణయించి సర్వే మ్యాప్ ని భూ భారతి పోర్టల్ లో అప్డేట్ చేస్తామని తదుపరి ప్రజలు పోర్టల్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు అని తెలిపారు. భూ సమస్యలు లేని జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష ్యంగా అధికారులు పనిచేయాలని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సమస్యలు పరిష్కరించడంలో అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తుందని, పేద ప్రజలకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష ్యం అని అన్నారు. అంచలంచలుగా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, టీఎన్జీవో రాష్ట్ర నాయకుడు మందడి ఉపేందర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ ఆవేస్ చిస్తి, మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు, తహసిల్దార్ అంజిరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, రెవెన్యూ అధికారులు, పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## మోత్కూర్ లో బసవేశ్వరుని జయంతి వేడుకలు

*మోత్కూ ర్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త*



మల్లికార్జున మహాత్మ బసవేశ్వరుని జయంతి పురస్క రించుకొని బలిజ సంఘ ఆధ్వం ్యంలో మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని జామ చెట్ల బావి క్రాస్ రోడ్ వద్ద ఉన్నవిగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో బాహుపల్లి. విజయ్ కుమార్, జుంజురు బిక్షపతి, గుండ శేఖర్, కర్నే బసవయ్య, పట్టూరి అంజయ్య, ఆకుల సోమయ్య, పట్లూరి శివ, ఆరాని శేఖర్, చందా నాగరాజు, గోశెట్టి వీర సోమయ్య, ఇమ్మడి మహేష్, మడిగే భూమయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బసవేశ్వర స్వామి జయంతి

*ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 30 ప్రభాత వార్త:*



మండల కేంద్రంలోని బసవేశ్వర స్వామి జయంతి సందర్భంగా ప్రధాన మెయిన్ రోడ్డుపై గల బసవేశ్వర స్వామి విగ్రహానికి వీరశైవ లింగ బలిజ సంఘం గౌరవ అధ్యక్షులు పానుగంటి పూల మాల వేసి ఘనంగా నివా ళులు అర్పించారు. బుధవారం బసవ ేశ్వర జయంతిని పురస్కరించుకొని మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకు బసవేశ్వరుడు ఎంతో కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సూగురి హరిబాబు, పట్టూరి శంకర, స్వామసాదు రమాదేవి, గుండా సమ్మన్న, గుండా సోమరాజు, పానుగంటి శాంభవి, ఓం నమశ్శివాయ శ్రీమ్ సాధు, కార్తీక్ భార్గవి, కిష్టప్ప, నాగమ్మ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడులను ఖండిస్తూ ర్యాలీ

### దోషులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 30 ప్రభాత వార్త :*



పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చిచంపడాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ అనంతరం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకట్ మాట్లాడుతూ,.. పహాల్గములో పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలని,ఈ దాష్టికానికి పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ప్రపంచవ్యాప్తంగా దౌత్య చర్యలు చేపట్టాలని, కేంద్ర ప్రభుత్వము నిఘా విభాగాన్ని పటిష్టం చేయాలని, సైనిక విభాగంలో ఉన్న 1,80,000 పోస్టులను భర్తీ చేయాలని, సాధారణ పౌరులకి రక్షణ కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య,ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు,జిల్లా కోశాధికారి బొమ్మగాని ముత్యాలు, జిల్లా కార్యదర్శిలు డి. స్వామి,కె రాజగోపాల్, కె శ్రీనివాస్, కె. రవికుమార్, జి. వి. రమణారావు, జె కరుణాకర్, జి.సిద్దులు,జిల్లా నాయకులు బి.నర్సిరెడ్డి, ఎన్. కృష్ణారెడ్డి, డి. రవి, ఎస్. అనిల్, గీత, ఎం. సేవ, డి. వెంకన్న, పి. మోహన్ రెడ్డి, కె భాస్కర్, బి. యాదగిరి, ఎస్. వెంకటేశ్వర్లు, పి. నర్సయ్య, హరిశంకర్,మధుబాబు, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాల పై అవగాహన సదస్సులు

*బీబీనగర్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త*



:మండలంలోని కొండమడుగు గ్రామ పరిధిలో గల అంగన్వాడి కేంద్రాల తో పాటు రాయరావుపేట, జమీలాపేట, మహాదేవపురం, నెమురగొముల, మీధి తండా, జియాపల్లి గ్రామాల్లో గల అంగన్వాడి కేంద్రాల్లో బుధవారం బాల్య వివాహాల పై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చట్ట రిత్యా నేరమైనప్పటికిని, తల్లిదండ్రుల్లో అవగాహన లోపంతో చిన్నతనంలోనే పెళ్లిళ్లు చేయడం వల్ల ఏర్పడే ఇబ్బందులను వివరించారు. ఆడపిల్లలకు 18 సంవత్సరాలు, మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన పిదప పెళ్లిలు చేయాలని తెలిపారు. ఎవరైనా బాల్యవివాహాలు చేస్తే 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని తెలిపారు. అలా చేసే వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఏ. శోభారాణి, రహీమున్నీసా బేగం, ఎం. అనూష, యు. అమల, కే. లక్షి ్మ, జె. లావణ్య, వి. బాల సరస్వతి, ఎం సుజాత, జి. శారద, జి. శివలీల, ఆశాలు కే. బాలమణి, తల్లులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల్లో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

*బీబీనగర్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:*





10వ తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పోటీపడి ఉత్తమ మార్కులు సాధించారు. 97.9 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ గార్లపాటి రమేష్ రెడ్డి తెలిపారు. మండల టాపరులుగా గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కె. శ్రీహిత 572 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలువగా, కొండమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వట్నాల దివ్య ప్రియ 549 మార్కులు సాధించి రెండో స్థానంలో నిలిచారు. మహాత్మ జ్యోతిరావు పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు 100!! ఉత్తీర్ణత సాధించారు. సాయి మేఘన 582, పి. సాత్విక 578, టీ. సాత్విక 569, డి. భవ్య 564, డి. నందిని 563 మార్కులు సాధించి సత్తా చాటారు. 500 మార్కులకు పైన 39 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా 400కు పైగా మార్కులు 35 మంది విద్యార్థులు, 300కు పైగా ఇద్దరు విద్యార్థులు ఉత్తీర్ణులు అయినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 573 మార్కులు సాధించి కె. శ్రీహిత మండల టాపర్ తో పాటు, పాఠశాల మొదటి స్థానంలో నిలిచారు. కొండమడుగు ఉన్నత పాఠశాలకు చెందిన వి. దివ్య ప్రియా 549 మార్కులు సాధించి మండల ద్వితీయ టాపర్ గా నిలిచి, పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచారు. మండల స్థాయిలో టాపర్ గా నిలిచిన విద్యార్థిలను పలువురు అభినందించారు.

# పేదవాళ్లకే ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి: ఎమ్మెల్యే కోమటిరెడ్డి





**మునుగోడు ఏప్రిల్ 30 ప్రభాత వార్త**

మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో అదనపు గదుల నిర్మాణం తో పాటు ఆధునీకరించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. తెల్లవారుజామున బ్రహ్మీ ముహూర్తంలో ఆధునికరించబడిన అధికారిక క్యాంపు కార్యాలయం లో తన సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి తో కలిసి గృహప్రవేశం చేశారు.. నియోజకవర్గ ప్రజల సమస్యలు చర్చించడానికి, అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించడానికి మీటింగ్ హాల్, వ్యక్తిగత సిబ్బంది కి అదనపు గదుల నిర్మాణం, క్యాంపు కార్యాలయ ఆవరణలో సిసి పనుల నిర్మాణం తో పాటు శాసనసభ్యులు నివసించడానికి వీలుగా భవనాలను ఆధునికరించారు... ఆధునికరించిన అధికారిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ప్రారంభోత్సవానికి నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు ప్రారంభించిన ఈ ఇల్లు మునుగోడు ప్రజల ఇల్లు అని, ప్రభుత్వాలు వస్తుంటాయి మారుతుంటాయని అధికారం శాశ్వతం కాద ని మనం కూడా శాశ్వతం కాదని అన్నారు... కానీ ఆధునీకరించబడిన ఈ క్యాంపు కార్యాలయం శాశ్వతంగా ఉంటుందని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బడుగు బలహీన వర్గాల సంక్షేమం అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి కొరకు చర్చించడానికి ఇది ఒక వేదికగా మారుతుందని తెలిపారు . ఈ ప్రాంతం బాగుంటేనే మనందరం బాగుంటామని పేద ప్రజల కు కావలసిన కనీస అవసరాలు తీర్చాల్సి న బాధ్యత ప్రతి ఒక్క నాయకుని పై ఉందన్నారు క్యాంపు కార్యాలయం ప్రారంభించిన మొదటి రోజే మొదలైనా నియోజకవర్గ వ్యాప్తంగా ఇందిరమ్మ గృహాల మంజూరు, క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితిపై నియోజకవర్గంలోని అన్ని మండలాల ముఖ్య నాయకులు ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు ప్రభుత్వం ప్రకటించిన జాబితాలో నిజమైన లబ్ధిదారుల పేర్లు రావడం లేదని, ఆటో, ట్రాక్టర్, కారు నడుపుకుంటూ జీవనం కొనసాగించే పేదవాళ్ళకి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కష్టమైందని మండలాల నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు... మొదటి విడతగా అత్యంత నిరుపేదలైన పేదవాళ్లకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, తర్వాత విడతల వారీగా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు... ఈ సందర్భంగా ముఖ్య నాయకులు ముఖ్య కార్యకర్తల ఉద్దేశించి మాట్లాడుతూ ఏ ఒక్కరు కూడా తమ బంధువని స్నేహితుడని అనర్హుల పేర్లను ఇష్టానుసారంగా జాబితాలో చేర్చవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం యాదవ్ ,టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి, చండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ధోటి నారాయణ, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పబ్బు వెంకటయ్య, మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, పాలకూరి యాదయ్య, పాల్వాయి జితేందర్ రెడ్డి,ఆరేళ్ల సైదులు,నియోజకవర్గ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో

# పది ఫలితాల్లో జిల్లా మొదటి ర్యాంకు గాంధీజీ విద్యాసంస్థలు

**చండూరు,30ఏప్రిల్,ప్రభాతవార్త:**

ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో చండూరు మున్సిపాలిటీకి చెందిన గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని కోటయ్య గూడెంకు చెందిన అమ్మాయి గుడిసె అమూల్య 590 మార్కులు సాధించి జిల్లా స్థాయి మొదటి ర్యాంకు సాధించింది.అదేవిదంగా పందిరి శివప్రియారెడ్డి 579,ధార హాసిని 577,ఉప్పల రేణుక 575,నకిరేకంటి హన్సిక 574,ఆవుల శివాని 574,తుమ్మల నేహశ్రీ 573,పెండెం శృతి 572,కుంటిగొర్ల అజయ్‌కుమార్ 571,గడిపర్తి పూజ వైష్ణవి 571 మార్కులు సాధించారు. విద్యార్థులను బుధవారం గాంధీజీ విద్యాసంస్థల యందు జరిగిన అభినంద నసభలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు శాలువాలతో ఘనంగా సన్మానించి, మెమొంటో లను అందించారు. కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ గాంధీజీ విద్యాసంస్థలు 100శాతం ఫలితాలతో అద్భుతమైన విజయం సాధించిందని, ఫలితాలకోసం కృషి చేసిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు,తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.స్టేట్ ర్యాంక్,జిల్లా మొదటిర్యాంకు సాధించిన గాంధీజీ విద్యాసంస్థలను చండూరు



మున్సిపాలిటీ ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న,ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి,పులిపాటి రాధిక,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**చింతపల్లి,30ఏప్రిల్,ప్రభాతవార్త:**

మండలంలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన పదవ తరగతి విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు.తాజాగా విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి అధికమార్కులతో ఉత్తీర్ణులయ్యారు. చింతపల్లి, కుర్మేడు, తీదేడు,కుర్మపల్లి,గడియ గౌరారం,మాల్ విటినగర్,ఆదర్శ మోడల్ పాఠశాలలో 370మంది విద్యార్థులకు 366మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఎంఈవో నీరుడు అంజయ్య తెలిపారు. విటి నగర్ పాఠశాల విద్యార్థులు మండల ప్రథమ ర్యాంక్ శ్రీకృతి 554, ద్వితీయ స్థానంలో గీతికా 547,తృతీయ స్థానంలో సిరిచందన 528గా నిలిచారు.ప్రతిభ చాటిన ఎ విద్యార్థులను ఎంఈవో అంజయ్య అభినందించారు

# అంకితభావంతో పని చేస్తే గుర్తింపు

**చింతపల్లి,30ఏప్రిల్,ప్రభాతవార్త:**

ఉద్యోగ బాధ్యతను అంకితభావంతో పని చేస్తే అసలైన గుర్తింపు ఉంటుందని నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యాదన్ కుమార్ అన్నారు. కొలను మల్లేశం పదవి విరమణ కార్యక్రమంలో బుధవారం మాట్లాడుతూ తన 25ఏళ్ల సర్వీస్‌లో ఆయనతో కలిసి ప్రయాణించినట్లు తెలిపారు. మల్లేశం, కనకమ్మ దంపతులను సన్మానించారు. పదోన్నతిపై వెళుతున్న రేహామతున్నిసాను సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిఈలు సదానందం,కరునాసాగర్,జ్ఞానేశ్వర్,స్టాఫ్ వాజిద్దిన్,హనుమాన్,టిఎన్జీవో ప్రెసిడెంట్ మనోజ్ ప్రదీప్,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలకు మాత్రమే ఇవ్వాలి

**గట్టుప్పల్,30ఏప్రిల్,ప్రభాతవార్త:**

గట్టుప్పల్ మండలంలోని అంతంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు విషయంలో అన్యాయాలు జరుగుతున్నాయని పేర్కొంటూ అర్హులైన పేదలకు మాత్రమే ఇండ్లు కేటాయించాలని బిజెపి కిసాన్‌మోర్చా గట్టుప్పల్ మండల అధ్యక్షుడు వీరమల్ల రాజుగౌడ్ డిమాండ్ చేశారు.అర్హులైన నిరుపేదలకు ఇండ్లు లభించాల్సిన సమయంలో అనర్హులైనవారికి వంచనాత్మకంగా ఇండ్లు ఇవ్వడం అన్యాయమని ఆయన పేర్కొన్నారు.ఇందుకు సంబందించి మండల ఎంపిడివో, ఫీల్డ్ ఎంక్వైరీ నిష్టగా జరిపి,పార్టీ పరమైన పక్షపాతం లేకుండా ఇండ్ల పంపిణీ జరగాలని ఆయన కోరారు.


# పది ఫలితాల్లో ప్రతిభచాటిన స్పందన

**కొండమల్లేపల్లి,30ఏప్రిల్,ప్రభాతవార్త:**



బుధవారం వెలువడిన పది ఫలితాలలో కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బొడ్డుపల్లి స్పందన 600మార్కులకుగాను 561 సాధించి ప్రతిభ చాటింది.కొర్ర మహేందర్ 528, ఆంగోతు సందీప్ 517,ఇస్లావత్ చందులాల్ 515 గొడకొండ్ల మానస 501 మార్కులు సాధించి ప్రతిభ చాటారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరినీ ఎంఈవో నాగేశ్వర్‌రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు మల్లెల జనార్ధన్‌రెడ్డి,కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్, సరస్వతి,ప్రభావతి,యాదయ్య,సైదులు,బాబు, శ్రీనునాయక్,తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మునుగోడు వార్త



# పొరపాట్లకు తావులేకుండా విధినిర్వహణ అభినందనీయం

## ఎంపీడీవో శాంత కుమారి పదవి విరమణ



**మునుగోడు ఏప్రిల్ 30 ప్రభాత వార్త**

36 సంవత్సరాల విధినిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పదవీ విరమణ పొందడం అభినందనీయమని శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం అన్నారు. మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన టి.శాంతా కుమారి ఆత్మీయ వీడ్కోలు సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా ప్రస్థానం మొదలుపెట్టి వివిధ స్థాయిలో ఆమె నిబద్ధతతో పనిచేశారని తెలియజేస్తుందన్నారు. ఇటువంటి అధికారులను ఆదర్శంగా తీసుకొని నేటితరం ఉద్యోగులు స్ఫూర్తి పొందాలని సూచించారు. జడ్పీ సీఈవో ప్రేమకరణ్ రెడ్డి మాట్లాడుతూ నేటి కాలంలో పంచాయతీరాజ్ శాఖలో ఉద్యోగం చేయటం కత్తి మీద సాము లాంటిదని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ శాఖలలో ఏ శాఖలో లేని రాజకీయ ఒత్తిళ్లు పంచాయతీరాజ్ శాఖ కే ఉంటాయన్నారు. అయినప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారంలో పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగుల పాత్రే కీలకమని గుర్తు చేశారు. కార్యాలయ సూపరింటెంట్ మేకల విజయభాస్కర్ మాట్లాడుతూ ఎంపీడీవో గా కొద్దికాలం మాత్రమే మునుగోడులో పనిచేసినప్పటికీ తమ అనుభవాలను తమతో పంచుకోవడం వలన పనిచేసే విధానంలో ఎంతో మార్పు వచ్చిందన్నారు విధి నిర్వహణలో తమతో కఠినంగా వ్యవహరించినప్పటికీ ఉద్యోగులంతా సానుకూల ధోరణితో వ్యవహరించడం అభినందనీయమన్నారు. పలువురు కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది మాట్లాడుతూ ఎంపీడీవో తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్సీ, జడ్పీ సీఈవో ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కే .స్వరూపారాణి, ఇంచార్జ్ ఏపిఓ ఇండ్ల నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు చిత్రం రమేష్, పి .రాజశేఖర్,రవీందర్ రెడ్డి, వెంకటేష్, సరిత, మమత, గీత, పుష్పలత, సంగీత, ఈసీ జీడిమడ్ల మల్లేష్, టిఎ లు చారి, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# వివాహాలు, పండుగలకు పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**మునుగోడు ఏప్రిల్ 30 ప్రభాత వార్త**

మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బుదవారం నియోజకవర్గ పర్యటనలో భాగంగా చౌటుప్పల పట్టణంలో పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం నారాయణపురం మండలంలోని వివిధ గ్రామాల్లోని వివాహాలకూ హాజరై, స్థానికులతో సన్నిహితంగా ముచ్చటించారు.తరువాత మునుగోడు మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో ముదిరాజుల సామాజిక వర్గం నిర్వహించిన పండుగ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"ప్రజలతో కలిసి సంబరాల్లో పాల్గొనడం నాకు గర్వకారణం. వారి జీవితాల్లో ప్రతి ముఖ్య ఘట్టంలో భాగస్వామ్యం కావడమే నిజమైన ప్రజాసేవ" అని అన్నారు.ఈ పర్యటనలో ఆయనతో పాటు మునుగోడు మండల పార్టీ బాధ్యులు మందుల సత్యం, పలువురు మండల పార్టీ అధ్యక్షులు, ప్రముఖ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టుదలతో చదివారు...పది లో మెరిశారు!!

### పది ఫలితాల్లో 99శాతం ఉత్తీర్ణ!!
### గతం కంటే మెరుగైన ఫలితాలు!!
### ఉత్తీర్ణతలో బాలికలదే పైచేయి

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో చిట్యాల మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు విశేష ప్రతిభ చూపారు. ఉపాధ్యాయుల సూచనలు, తల్లి దండ్రుల ప్రోత్సాహంతో చక్కటి మార్కులు కైవసం చేసుకున్నారు. కష్టేఫలి అన్నట్లుగా సంవత్సరం పాటు ఎంతో శ్రమించి నేడు అందరితో శెభాష్ అనిపించుకున్నారు. మండలం లో 99 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణు లయ్యారు. మండలంలో మొత్తం 11 ప్రభుత్వ, 06 ప్రైవేట్ పాఠశాలల్లో ఇంగ్లీష్, తెలుగు మీడియాలలో మొత్తం 469 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 465 మంది ఉత్తీర్ణులవ్వగా, నలుగురు విద్యార్థులు అణుత్తీర్ణులయ్యారని మండల విద్యాధికారి పానుగోత్ సైదానాయక్ తెలిపారు. ఇందులో 11 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 268 మంది విద్యార్థులకు గానూ 264 మంది ఉత్తీర్ణులు కాగా నలుగురు అణుత్తీర్ణులయ్యారు. 98.50 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే ఆరు ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 201 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణు లయ్యారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు


ఏనుగు మోహన (570/600) | గుంటోజు సిరిచందన (567/600) | కర్నాటి శృతి (565/600)
ఉట్ల జ్యోత్స్న (564) | కంకల శిరీష (540) | పి. గాయత్రి (538) | పి. మణితేజ (528)

ఎంఈవో వివరించారు.

**నూరు శాతం ఉత్తీర్ణతతో**...మండలంలోని నేరడ, పెద్దకాపర్తి, వట్టిమర్తి, ఎలికట్టె, వనిపాకల, ఉరుమడ్ల, ఏపూర్, గ్రామాల్లోని జడ్పీ ఉన్నత పాఠశాలలు, చిట్యాల పట్టణంలోని లొయోల, గ్రీన్ గ్రోవ్, సేంట్ మేరీ, ఠాగూర్ విద్యాలయం, కృష్ణవేణి, న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలు నూరుశాతం ఉత్తీర్ణత సాధిం చారు. వెలిమినేడు జడ్పీహెచ్ఎస్ 98.24శాతం, గుండ్రాంపల్లి జడ్పీహెచ్ఎస్ 97.50 శాతం, చిట్యాల జడ్పీహెచ్ఎస్ 97.29 శాతం, చిన్నకాపర్తి జడ్పీహెచ్ఎస్ 94.73 శాతం ఉత్తీర్ణత సాధించారు.

**మండలంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు**...చిట్యాల పట్టణంలోని లొయోల పాఠశాలకు చెందిన విద్యార్థులు ఏనుగు మోహన 600 మార్కులకు గానూ 570 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానం, గుంటోజు సిరిచందన 567 మార్కులతో ద్వితీయ స్థానం, నేరడ జడ్పీ ఉన్నత పాఠశాల పాఠశాలకు చెందిన కర్నాటి శృతి 565 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. చిట్యాల లొయోల పాఠశాలకు చెందిన ఉట్ల జ్యోత్స్న 564, గుండ్రాంపల్లి జడ్పీహెచ్ఎస్ కు చెందిన కంకల శిరీష 540, చిట్యాలలోని ఠాగూర్ విద్యాలయంకు చెందిన పి. గాయత్రి 538, వెలిమినేడు జడ్పీహెచ్ఎస్ కు చెందిన పెంబళ్ల దీక్షిత 534, శ్రీరామోజు శివకార్తీక్ 533, నేరడ జడ్పీహెచ్ఎస్ కు చెందిన లక్ష్మీ ప్రణతి 529, చిన్నకాపర్తి, వెలిమినేడు జడ్పీహెచ్ కు చెందిన పాకాల మణితేజ, కంభంపాటి భవిష్య 528, గుండ్రాంపల్లి జడ్పీహెచ్ఎస్ కు చెందిన అన్నెబోయిన సంజన 527, పెద్దకాపర్తి జడ్పీహెచ్ఎస్ కు చెందిన గర్షకోటి వంశీకృష్ణ 524, కొత్తపల్లి సిద్ధు 520, గుండ్రాంపల్లి జడ్పీహెచ్ఎస్ కు చెందిన బి. అకత 517, షేక్ ఖాజా అబ్దుల్ ఖాదర్ 513, బి. మోక్షిత 506, వట్టిమర్తి జడ్పీహెచ్ఎస్ కు చెందిన గుత్తా పౌర్ణమి 506, వనిపాకల జడ్పీహెచ్ఎస్ కు చెందిన మేడి హరిణి 505 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు, మండల విద్యాధికారి పానుగోత్ సైదానాయక్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.




## పదవ తరగతి ఫలితాలలో మోడల్ స్కూల్ కొర్లపహాడ్,కేతేపల్లిలో 100 ఉత్తీర్ణత

*ప్రభాతవార్త కేతేపల్లి ఏప్రిల్ 30*



ఈరోజు విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మోడల్ స్కూల్ కొర్లపాడు కేతేపల్లి మండలం 100!! ఫలితాలను సాధించిందని ప్రిన్సిపల్ మమత తెలియజేశారు,పాఠశాల నుండి 81 మంది పరీక్షకు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణత సాధించారు. జగ్రిపోతుల హారిక 529 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలువగా, 520 మార్కులతో దాసరి ఇందు, ద్వితీయ స్థానంలో, 51 8 మార్కులతో చింతల లిల్లీ, తృతీయ స్థానంలో నిలిచారు.ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరినీ, అందుకు ప్రోత్సహించిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మమత అభినందించారు.

# కేంద్ర ప్రభుత్వ ఉపాధి పథకాలలో భాగంగా సబ్సిడీ ఋణ పథకాలు మంజూరులో దివ్యాగులకు ఇవ్వాలి

### బిజెపి రాష్ట్ర నాయకులు వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోలి ప్రభాకర్.....

**ప్రభాతవార్త నకిరేకల్ ఏప్రిల్ 30** కేంద్ర ప్రభుత్వం పథకంలో భాగంగా సబ్సిడీ రుణ పథకాలను దివ్యాంగులను,విస్మరిస్తున్న బ్యాంకుల ముందు ధర్నాలు చేపడతామని బీజేపీ రాష్ట్ర నాయకులు తెలంగాణ వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గోలి ప్రభాకర్ అన్నారు,బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన వికలాంగుల చైతన్య కార్యక్రమం లో భాగంగా 26 వ రోజు సందర్బంగా బుధవారం ఉదయం నకిరేకల్ పట్టణంలో పర్యటించి వికలాంగులతో సమావేశం అయ్యాఈ సందర్బంగా రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికలు ముందు ఇచ్చిన వికలాంగులకు ఇచ్చిన హామీల అమలుకొరకు అందరి చేత దరఖాస్తులు స్వీకరించారు, ఈ సందర్బంగా గోలి ప్రభాకర్ మాట్లాడుతూ ఎన్ని కష్టాలు ఇబ్బందులు ఉన్నా ఎంతో ఓర్పుతో ఉన్నత చదువులు చదువుకున్న దివ్యాంగులకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సబ్సిడీ పథకాలను లబ్ది కొరకు దరఖాస్తులు చేస్తుంటే ఏవో ఒక అసందర్భ కారణాలు చెపుతూ బ్యాంకు అధికారులు రుణాలు మంజూరు చేయడన్ని నిరకరిస్తున్నారు ,అని జిల్లా వ్యాప్తంగా వికలాంగులు ,మా దృష్టికి తీసుకు వస్తున్నారు, అని అలాంటి బ్యాంకులు అన్నిటిని గుర్తించి ఆయా బ్యాంకుల



ముందు ధర్నాలు చేస్తామని గోలి ప్రభాకర్ అన్నారు, ఈ విషయంలో బ్యాంకు సంబందించిన ఉన్నత అధికారులు దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేసారు, అదే విదంగా రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలు వెంటనే నెర వేర్చాలని డిమాండ్ చేసారు, ఈ కార్యక్రమంలో కృష్ణమా చారి, యెహోవా దాసు, శ్రీనివాస్ రెడ్డి, వెంకటరెడ్డి, బాలమణి, నాగరాజు ,తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో 99 శాతం ఉత్తీర్ణత

*చిట్యాల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*

పదవ తరగతి లలో చిట్యాల మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలను నుండి 469 మంది విద్యార్థులు పరీక్షకు రాయగా వీరిలో 465 మంది ఉత్తీర్ణత సాధించారు. పదవ తరగతి పరీక్షల్లో చిట్యాల మండలంలో 99 ఉత్తీర్ణత శాతం సాధించారు. మండలంలోని 11 ప్రభుత్వ పాఠశాలల నుండి 268 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 264 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు, ఉత్తీర్ణత శాతం 98.5 మండలంలోని 6 ప్రైవేటు పాఠశాలల నుండి 201 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 201 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలితాలలో మండలంలో మొదటి మరియు రెండవ స్థానాలలో ఏనుగు మోహన 570/600, గుంటోజు సిరి చందన 567/600 లయోలా హై స్కూల్, చిట్యాల. మూడో స్థానంలో కర్నాటి శృతి 565/600 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరడ మండల టాపర్లుగా నిలిచిన విద్యార్థిని, విద్యార్థులకు, ఉత్తీర్ణత సాధించిన అందరూ విద్యార్థిని విద్యార్థులకు, వారి ఉపాధ్యాయలకు మండల విద్యాశాఖ తరఫున ఎంఈఓ సైదా నాయక్ శుభాకాంక్షలు తెలియచేశారు.

## మేడే వాడ వాడల ఘనంగా నిర్వహించాలి - సిపిఐ(ఎం)

*నార్కెట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 30*

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా మండలం లో వివిధ గ్రామాల లో ఎర్రజెండాలు ఎగురవేయాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి బయన్న పిలుపునిచ్చారు. బుధవారం వివిధ రంగాల కార్మికులను కలిసి సమావేశం నిర్వహించి మేడే సందర్భంగా నార్కట్‌పల్లి మండల కేంద్రంలో సభను జయప్రదం చేయాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎనిమిది గంటల పని విధానం కోసం కార్మిక హక్కుల కోసం జరిగిన మహత్తరమైన పోరాటం అమరవీరుల స్ఫూర్తితో అవతరించిన ఎర్రజెండా ప్రపంచవ్యాప్తంగా పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించిందని అన్నారు. నేటి పాలకులు కార్మిక హక్కులను కాలరాస్తూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న బిజెపి విధానాలపై రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా పట్టణ కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్లో బహిరంగ సభ ఉంటుందని ఈ బహిరంగ సభకు కార్మికులు కర్షకులు మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయ వలసిందిగా కోరారు. ప్రతివాడల్లో గ్రామాలలో ఎర్ర జెండాలు ఎగురవేసి ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో చైతన్యం కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్,దండు రవి,ఆమనగంటి ఐలయ్య,బుల్లెద్దు సైదులు,తదితరులు పాల్గొన్నారు.




## బిసి కులగణనకు ఆమోదించిన ప్రదానికి ధన్యవాదాలు

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 30** కేంద్ర క్యాబినెట్ ఎన్నో సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా జన గణన తో పాటు కులగన చేయాలని దేశంలో బీసీలు అనేకమంది అనేక సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వంపై బీసీ ఉద్యమకారులు డిమాండ్ చేస్తున్న సందర్భంగా దేశములో కులగనన 1931లో మాత్రమే జరిగింది 94 సంవత్సరాల తర్వాత దేశంలోఈరోజు గౌరవ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర క్యాబినెట్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జన గణ తోపాటు కులగనన కూడా చేయాలని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం బీసీ సంఘర్షణ సమితి హర్షిస్తున్నా మని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాం బీసీ సంఘర్షణ సమితి అధ్యక్షులు అక్కినపల్లి లక్ష్మయ్య రజక ఒక ప్రకటనలో తెలిపారు.



# జర్నలిస్టుల సమస్యలపై అవసరమైతే జంగ్ సైరన్

అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సిందే
అక్రెడిటేషన్ నియమ నిబంధన లు మారిస్తే చూస్తూ ఊరుకోం
మీడియా అకాడమీ చైర్మన్ సొం త జిల్లా నుంచే పోర్నాట ప్రారంభి స్తాం
నల్లగొండ జిల్లా టియూడబ్ల్యుజె సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ఆస్కాని మారుతీ సాగర్



***నల్గొండ ఏప్రిల్ 30 ప్రభాతవార్త:*** తెలంగాణ రాష్ట్రంలో గడిచిన ఏడాదిన్నర కాలంగా జర్న లిస్టులు అనేకరకాల సమస్యలతో సతమతమవుతున్నారని తెలంగా ణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్న లిస్ట్_143 రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి ఆస్కాన్ని మారుతి సాగర్ ఆం దోళన వ్యక్తం చేశారు. జర్న లిస్టు లు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం త్వర లో జంగ్ సైరన్ ప్రకటిస్తామని వెల్ల డించారు. నల్లగొండ జిల్లా టి యు డబ్ల్యూజే అధ్యక్షుడు గుండగోని జ యశంకర్ అధ్యక్షతన బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన టియుడబ్ల్యూజే జిల్లా కార్య నిర్వా హక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రాష్ట్ర కోశాధికారి యోగానంద్, తేంజు అధ్యక్ష, కార్య దర్శులు విష్ణువర్ధన్ రెడ్డి, రమణ కుమార్, జాతీయ కార్యదర్శివర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్ లతో కలిసి ప్రసంగించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య నల్లగొండ జిల్లా కేంద్రంలో సుదీర్ఘ కాలంగా పెండింగ్ లోనే కొన సాగు తోందని, మీడియా అకాడమీ చైర్మ న్ సొంత జిల్లాలోనే ఇటువంటి పరి స్థితి నెలకొనడం బాధాకరమ న్నా రు. జర్నలిస్టులో ఇళ్ల స్థలాలతో పా టు ఇతరేతర ప్రధాన సమస్యల న్నింటి పరిష్కారం కోసం క్షేత్రస్థాయి లో జర్నలిస్టులు ఎక్కడికక్కడ నిల దీత కార్యక్రమాలకు సిద్ధం కావాల ని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల అ క్రిడిటేషన్ కాల పరిమితి విషయం తో పాటు విధివిధానాల రూపకల్ప నలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని ఆరోపించారు. గడి చిన పది సంవత్సరాలలో మాజీ చైర్మన్ అల్లం నారాయణ నాయక త్వంలో కింది నుంచి పై స్థాయి వర కు విభాగాల వారీగా ప్రతి ఒక్క జర్నలిస్టు న్యాయం జరిగే విధంగా అక్రిడిటేషన్ కార్డులు జారీ చేస్తే అ దేదో రాష్ట్రాన్ని దివాలా తీయించే కార్యక్రమం మాదిరిగా చిత్రీకరిస్తూ దుష్ప్రచారం చేయడం ప్రస్తుత అ కాడమీలో ఉన్న వ్యక్తులకు సరైం దికాదని సూచించారు. ఇప్పటికైనా వ్యక్తిగత రాగాద్వేషాలను వీడి జ ర్నలిస్టు సంక్షేమమే కేంద్రంగా ప్రస్తు త అకాడమీ పెద్దలు పనిచేయాలని హితువు పలికారు. ఏది ఏమైనప్ప టికీ ఏ ఒక్క జర్నలిస్టుకు అక్రిడిటే షన్ విషయంలో ఎలాంటి జాప్యం కానీ అన్యాయం కానీ జరిగితే టి యుడబ్ల్యూజే చూస్తూ ఊరుకోద ని, సమరశీల పోరాటాలకు సన్నద్ధ మవుతామని హెచ్చరించారు. మే 31 టిజెఎఫ్ రజతోత్సవ కు తరలిరావాలి... తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఆవిర్భవించి 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25 వ సంవత్సరంలోకి అడుగుపెడుతు న్న సందర్భాన్ని పురస్కరించుకొని మే 31వ తేదీన టిజెఎఫ్ రజతోత్స వ సభ హైదరాబాద్ కేంద్రంగా నిర్వ హించ తలపెట్టినట్లు మారుతి సాగ ర్ తెలిపారు. నల్లగొండ జిల్లా జర్న లిస్టులు ప్రతి మండలం నుంచి ఒక వాహనం చొప్పున పెద్ద ఎత్తున తర లిరావడం ద్వారా టీజేఎఫ్ రజతో త్సవ సభలను జయప్రదం చేయా లని పిలుపు నిచ్చారు. జిల్లావ్యాప్తం గా టీయూడబ్ల్యూజే సభ్యత పరం గా గాని, కమిటీల నిర్మాణం పరం గా గాని పటిష్టవంతంగా ఉన్నందు న రాష్ట్రంలో అన్ని జిల్లాల కంటే అ ధికంగా నల్లగొండ జిల్లా నుంచి భా రీ సంఖ్యలో జర్నలిస్టు తరలివచ్చి సభను దిగ్విజయం చేయాలని కో రారు. టియుడబ్ల్యూజే నూతన కమి టీ ప్రకటన... నల్లగొండ జిల్లా టి యూడబ్ల్యూజే జిల్లా నూతన కమి టీని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆ స్కాని మారుతిసాగర్ బుధవారం ప్రకటించారు. గౌరవాధ్యక్షునిగా ఫహిమొద్దీన్, అధ్యక్షునిగా గుండ గోని జయశంకర్ గౌడ్, ఉపాధ్యక్షు లుగా జనార్దన్ రెడ్డి (సాక్షి), శ్రీని వాస్ (డెక్కన్ క్రానికల్), ముద్నె వెంకటరెడ్డి ( సివిఆర్) , బుస్సా శ్రీని వాస్ (నమస్తే తెలంగాణ), ఎ.శ్రీ ని వాస్ (ఆంధ్రజ్యోతి) గాలయ్య (సా క్షి), లక్ష్మీకాంత్ ( ఆంధ్రజ్యోతి) ప్రధాన కార్యదర్శిగా వీరస్వామి (వార్త ), ఉప ప్రధాన కార్యదర్శి గా శివప్రసాద్ (ఆంధ్రప్రభ) కార్యద ర్శు లుగా విజయ్ (సాక్షి), రాము(టీ న్యూస్), రామ సాయిలు(సాక), దండ భాస్కర్ (టీవీ 5), వేణు (సా క్షి),గురుపాదం ( మన తెలంగాణ)మల్లేష్ (ఈనాడు), కార్యనిర్వహక కార్యదర్శులుగా అంజయ్య (జనం సాకి), మల్లే నాగిరెడ్డి (మనసాక్షి)స్పోర్ట్స్, కార్యక్రమాల అమలు కా ర్యదర్శిగా భాస్కర్ (పయోనీర్) కోశాధికారిగా నారాయణ(మన తెలంగాణ) కల్చరల్ కార్యదర్శిగా న ర్సింహా రావు(ఇండిపెండెంట్) గా నియమితు లయ్యారు. అదే విధం గా, కార్యవర్గ సభ్యులుగా, నకిరేకం టి శ్రీనివాస్(నమస్తే తెలంగాణ), వి. లక్ష్మి నారాయణ (ఆంధ్రజ్యోతి) పాష ( నమస్తే తెలంగాణ), శ్రీనివా స్ రెడ్డి(టీవీ5), కొండల్ (నమస్తే తె లంగాణ), ప్రసన్న కుమార్ (నమస్తే తెలంగాణ), రాజు(టీ న్యూస్), సై దులు (సాక్షి), సతీస్ ( ప్రజాజ్యోతి )శంకర్ ( న్యూస్ 18 ఛానల్), మీ సాల నరహరి, ఎస్ కే రహీం ( టీవీ 100) లను ప్రకటించారు. ఇక టి యుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా నరేందర్ ( నమస్తే తె లంగాణ), సుధీర్ కుమార్ ( సా క్ష్యం), అన్నబోయిన మట్టయ్య ( అన్వేషి ), ఫణింధర్ ( వెలుగు) నియమితులయ్యారు. ఈ సమా వేశంలోఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్ష, కార్యద ర్శులు వెంకటరెడ్డి, సాల్వాది జాన య్య, వీడియో జర్నలిస్ట్ అసోసి యేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అల్లి మల్లికార్జున్, శ్రీనివాస్ గౌడ్, పోటో జర్నలిస్ట్ అసోసియేషన్ తరపున ముచర్ల విజయ్, ముచర్ల శ్రీనివాస్, మట్టయ్య, కొమ్ము గిరి, మారటి నర్సింహ, వెంకట మధు, హరి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగంగా చేయాలి

...కలెక్టర్ ఇలా త్రిపాఠి

**చింతపల్లి,30ఏప్రిల్,ప్రభాతవార్త:** కొనుగోలు కేంద్రానికి వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంతోపాటు వెంకటంపేట ఎక్స్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని ధాన్యం నిలువ చేసే గోదాములను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాంటా వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు నిర్ధేశించిన రైస్ మిల్లులకు తరలించాలన్నారు.ఎండలేని సమయంలోనే కాంటా వేయాలని, రైతులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు,మంచినీటిని అందుబాటులో ఉంచాలని సూచించారు.రైస్ మిల్లులవద్ద కొనుగోలు కేంద్రాలనుండి వచ్చే ధాన్యాన్ని వెంటనే అన్‌లోడ్ చేసి ఓపిఎంఎస్‌లో అప్డేట్ చేయాలన్నారు.ప్రభుత్వానికి చెల్లించాల్సిన బియ్యం మిల్లర్లు మే నెల వరకు చెల్లించాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుందన్నారు.సహకార సంఘం అధికారులు రైతులవద్ద ధాన్యం కొనుగోలు విషయంలో జాప్యం చేయవద్దని సూచించారు.కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.లారీల కొరత ఉండటంతో



ధాన్యం కొనుగోలు సక్రమంగా సాగటంలేదని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా, సంబందిత అధికారులకు లారీల కొరత ఉండకూడదని సూచించారు.ధాన్యం కొనుగోలులో ఎలాంటి అవకతవకలు లేకుండా సక్రమంగా సాగాలని సూచించారు. వారివెంట ఏఎస్‌పి మౌనిక,ఆర్డీవో రమణారెడ్డి, సీఈవో రాజశేఖర్‌రెడ్డి, సివిల్‌సప్లై జిల్లా మేనేజర్ హరీష్ ,ఎమ్మార్వో రమాకాంత్‌శర్మ, ఎంపిడివో సుజాత,ఏవో శ్రావణకుమారి,ఏడిఏ శ్రీలక్ష్మి, ఏఈవో మౌనిక, తదితరులు ఉన్నారు.

## పది ఫలితాల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

***డిండి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త***

డిండి మండల స్థానిక తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాల విద్యార్థులు బుధవారం విడుదలైన పదవతరగతి ఫలితాలలో తమ సత్తా చాటారు. ఆర్. ఘనకీర్తి 549 మార్కులతో మండలం లో ప్రథమ స్థానం, మహ్మద్ రహమత్ ఫాతిమా బేగం 541 మార్కులతో ద్వితీయ స్థానం సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి !!అధ్యాపక బృందం విద్యార్థులకు శుభాభినందనలు తెలిపారు.




## పదవి విరమణ పొందడం అభినందనీయం

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ ఏప్రిల్ 30 ప్రభాతవార్త** బుధవారం ఉదయాదిత్య భవన్లో నిర్వహించిన సిపిఓ మాన్య నాయక్ పదవి విరమణ సన్మాన కార్య క్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ఇటు సిపిఓగా, అటు ఈడి ఎస్ సి కార్పొరేషన్ గా ప్రత్యేకించి రాజీవ్ యువ వికాసం కింద ఎక్కువ మొత్తంలో దరఖాస్తులు స్వీకరించేందుకు కృషి చేసిన సిపిఓ అభినంద నీయులని అన్నారు. నల్గొండ లాంటి పేద జిల్లాలో పేద ప్రజల కోసం పనిచేయడం సంతోషకర మన్నారు.పదవి విరమణ తర్వాత శేష జీవితం ప్రశాంతంగా గడపాలని ఆమె ఆకాంక్షి ంచారు. ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ రాజకుమార్, జెడ్పి సీఈవో ప్రేమ్ కరన్ రెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాస్,నూతన సిపిఓ శామ్యూల్, పరిశ్రమల శాఖ జీఎం కోటేశ్వరరావు, తదితరులు హాజరయ్యారు

## పది ఫలితాల్లో కట్టంగూరు విద్యార్థుల ప్రతిభ

***కట్టంగూర్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త***

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూర్ లో పదవ తరగతి ఫలితాల లో 96 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 76 మంది విద్యార్థులకు 73 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారని తెలిపారు. వై .భవాని అనే విద్యార్థి 510 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ ర్యాంకును సాధించిందని పేర్కొన్నారు. అదేవిధంగా 10వ, తరగతి ఫలితాలలో దుగినవెల్లి హై స్కూల్లో 16 మంది విద్యార్థులకు గాను 16మంది ఉత్తీర్ణులై 100!! ఫలితాలు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పబ్బతి వెంకటరమణ ఒక ప్రకటనలో తెలియజేశారు. నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడంలో కృషి చేసిన పాఠశాల ఉపాధ్యాయులు మరియు అందుకు సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన తహశీల్దార్ గుగులోతు ప్రసాద్

***కట్టంగూర్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త***



మండలంలోని అయిటిపాములలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం మండల తాసిల్దార్ గుగులోతు ప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు పరిశీలించి, రైతులతో మాట్లాడి నిర్వాహకులు పలు సలహాలు అందజేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు సజావుగా జరిగేలా చూడాలని సూచించారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఆశ నిరాశ

**-నిబంధనలు చూసి హడలెత్తుతున్న లబ్ధిదారులు**
**-లిస్టులో పేరైతే వచ్చింది.- ఐదు లక్షలతో ఇల్లు కాదు కదా?**
**-కడదామా వద్దా? -ఇల్లు ఎక్కడ కట్టినా పాత పద్ధతిలో చెల్లిస్తే బాగుండు!**

*రాజాపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

కోటి ఆశలతో ఎదురు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఆశ నిరాశ అనే చెప్పవచ్చు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని ఆశ పెట్టి పది సంవత్సరాలు కాలయాపన చేసింది అందరికి తెలిసిందే. మండలంలో ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూములు కట్టించిన పాపాన పోలేదు. కొత్త ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దగ్గరికి కావస్తున్నా ఏ ఒక్క ఇందిరమ్మ ఇల్లు పూర్తి కాలేదు. ఉమ్మడి జిల్లాలో 12 నియోజకవర్గాలకు 3500 ఇండ్లు చొప్పున 42,000 ఇండ్లు మంజూరయ్యాయి. ఒక్క నియోజకవర్గానికి అదనంగా 1000 నుంచి 2000 ఇండ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యేలు కోరుతున్నారు. ఉమ్మడి జిల్లాలో 1,08,012 మంది లబ్ధిదారులు ఇండ్లు మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు. నల్లగొండ జిల్లాలో 47,471,సూర్యాపేట జిల్లాలో 28,225, యాదాద్రి జిల్లాలో 32,313 మంది ప్రజలు ఇండ్లు మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకు న్నారు. ఉమ్మడి జిల్లాలో 1,745 గ్రామపంచాయతీలు,19 మున్సిపాలిటీలు,427 వార్డుల్లో నాలుగు పథకాల అమలకు దరఖాస్తులు తీసుకున్నారు. జిల్లాలో మండలానికి ఒక గ్రామం చొప్పున 17 మండలాల్లో 17 గ్రామాలను ఫైలెట్ గ్రామాలుగా గుర్తించి 724 ఇండ్లు మంజూరు చేసి ప్రొసీడింగ్స్ కాపీలను అందజేశారు. మండలంలో బూరుగుపల్లిలో ఫైలట్ గ్రామముగా ఎంపిక చేసి 34 ఇండ్లు మంజూరు చేశారు. ఇప్పటివరకు 19 నిల నిర్మాణానికి మొదటి విడతగా ప్రొసీడింగ్స్ అందజేశారు. ఐదుగురు మాత్రమే పేస్మెంట్ వరకు ఇంటి నిర్మాణం చేపట్టగా కొన్ని కారణాలవల్ల నలుగురికి బిల్లు ఇవ్వాలంటూ ప్రతిపాదనలు పంపారు వీరిలో ఇద్దరికి మాత్రమే లక్ష రూపాయల చొప్పున బిల్లు మంజూరి అయింది.. కట్టడానికి డబ్బులు లేవు కడదామా? వద్దా? అనే ఆలోచనలోలబ్ధిదారులు పడ్డారు.

**ఇందిరమ్మ ఇండ్ల నిబంధనలు ఇవే...** గ్రామ కమిటీలలో లబ్ధిదారులను ఎంపిక చేసిన తర్వాత ఆర్సీసీ ఇల్లు ఉన్న వారికి ఇల్లు ఇవ్వరు. రెండున్నర ఎకరాల కంటే ఎక్కువ సాగు భూమి లేదా 5 ఎకరాల నీటిపారుదల లేని భూమి ఉం



డొద్దు. నాలుగు చక్రాల వాహనం వ్యవసాయ అనుబంధ మూడు నాలుగు చక్రాల వాహనం ఉండొద్దు. రూపాయలు 50,000 కంటే ఎక్కువ కిసాన్ క్రెడిట్ కార్డు పరపతి ఉండొద్దు. ఇన్కంటాక్స్ చెల్లించే వారు అనర్హులు. తల్లిదండ్రులు జీవిత భాగస్వామి పిల్లల్లో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండకూడదు. ఇప్పటికే ఇల్లు నిర్మాణం చేపట్టి ఉండకూడదు. ప్రస్తుతం ఉన్న ఇంటికి అనుబంధంగా మరో రూము నిర్మాణం లేదా ఉమ్మడిగా ఇంటి నిర్మాణం చేసే వారికి పథకం వర్తించదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం లబ్ధిదారుడు ఉంటున్న పైకప్పు గోడల రకం కచ్చా లేదా పక్క నిర్మాణమా చూడాలి. ఫ్లాట్ ఉంటే పట్టా రిజిస్టర్ డాక్యుమెంట్ పాస్ పుస్తకం దానికి సంబంధించిన రుజువులు ఉండాలి. ఇంటి స్థలం 60 గజాల కంటే ఎక్కువ ఉందా గ్రామీణ ప్రాంతాల్లో నెలకు పదివేల మున్సిపాలిటీలో 25వేల కంటే తక్కువ ఆదాయం ఉండాలి. కుటుంబంతో కలిసి నివసిస్తూ ఉండాలి. మున్సిపాలిటీల్లో ఐదేళ్లకు మించి నివాసం ఉండాలి. 400 నుంచి 600 చదరపు అడుగుల్లో రెండు గదులు ప్రత్యేకంగా వంటగది టాయిలెట్తో ఇంటిని నిర్మించుకోవాల్సి ఉంది.

**కొనసాగుతున్న సర్వే...**

గ్రామాలలో ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికను ప్రభుత్వం స్పీడ్ అప్ చేసింది. ఎల్1, ఎల్ 2, ఎల్ 3 జాబితాల ఆధారంగా ఒక గ్రామానికి నలుగురి నుంచి ఐదుగురు అధికారులు సర్వే చేస్తున్నారు. గుడిసెలు, ఇంటిపై టార్పాలిన్ కవర్లు కప్పుకున్న వారు, పెంకుటీల్లో ఉన్నవారు, కిరాయికి ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు అధికారులు తెలిపారు. అయితే ముగ్గు పోసినప్పుడు ఎక్కడైతే పోశారో అక్కడనే ఇల్లు నిర్మించాల్సి ఉన్నది. ఏదైనా ప్రాబ్లం వచ్చి పక్కకు జరిగిన





టెక్నికల్ ప్రాబ్లం వచ్చి యాప్లో అప్లోడ్ కావడం లేదని దీంతో సమస్యలు ఏర్పడి ఇబ్బందులు పడుతున్నట్లు లబ్ధిదారులు తెలిపారు. బూరుగుపల్లిలో స్థలం లేక స్థలం కొన్నవారు ఇందిరమ్మ మొబైల్ యాప్తో కొందరు ఇబ్బందులు పడినట్లు తెలిపారు. బేస్మెంటు కట్టి మట్టి నింపడం వరకే లక్షన్నర ఖర్చు అయినట్లు లబ్ధిదారులుతెలిపా రు.

**అనుకున్నదొక్కటి.. అయింది ఒక్కటి!**

వైఎస్ఆర్ హయాంలో ఇచ్చినట్లు ఉన్న ఇంటికి అనుబంధంగా నిర్మించుకోవచ్చునని ఆ నిర్మాణానికి ఇల్లు పేరు నమోదు చేసుకుని డబ్బులు పొందవచ్చునని ఆశపడ్డారు. ప్రభుత్వ నిబంధనలు చూసి ప్రజల ఆశలు అడియాశలు అయ్యాయి. ప్రస్తుతం మెటీరియల్తో కాంట్రాక్టు ఇచ్చి ఇల్లు నిర్మాణం చేపట్టాలంటే పెరిగిన ధరలతో మార్కెట్లో ఫీట్ కు 2100 నడుస్తున్నది. 400 ఫీట్ల స్లాబుతో ఇల్లు పూర్తి చేస్తే 8,40000 కావలసి వస్తది.600 ఫీట్ల స్లాబ్ ఏరియాతో ఇల్లు నిర్మాణం చేపడితే 12 లక్షల అరవై వేల రూపాయలు ఖర్చవుతాయి. ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు చెల్లించనుండగా మిగతా డబ్బులు పెట్టుకోవడానికి ప్రభుత్వం సూచించిన సైజులలో కడితే అంత చిన్న ఇల్లు ఎలా సరిపోతుందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు నచ్చినట్లు కట్టుకుంటామని నిబంధనలు సడలించినట్లయితే మేలు జరుగుతుందని ఎక్కడ కట్టుకున్నా బిల్లు చెల్లించాలని పలువురు కోరుతున్నారు.

**రాజపేటకు 1000 ఇండ్లు ఇవ్వడానికి సిద్ధం... ప్రభుత్వ విప్**

నిరుపేదలు ఇల్లు కట్టుకోవడానికి ముందుకు వచ్చి ఇల్లు నిర్మించుకోవాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కోరారు. వెనుకబడిన రాజపేట మండలానికి 1000 ఇండ్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని పేదలు ఇల్లు కట్టుకోవడానికి ముందుకు రావాలన్నారు. ప్రతి సంవత్సరానికి 3500 ఇండ్లు తీసుకువచ్చి నియోజకవర్గంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు కట్టించి వారి కళ్ళల్లో ఆనందం చూడడానికి ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరి తర్వాత పరిస్థితి ఎలాగా ఉంటుందో వేచి చూడాల్సిందే.

## గౌడ్స్ యూనిఫామ్ ఆఫీసర్స్ ఆర్థిక సహాయం



*మునగాల ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

టిజీ గౌడ్స్ యూనిఫామ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధి నిర్వహణలో మృతి చెందిన నారగాని. రాంబాబు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా పలువు మాట్లాడుతూ కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ, విధుల్లో భాగంగా రోడ్డు ప్రమాదంలో చనిపోయినరాంబాబు గౌడ్ అకాల మరణం చెందిన కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం టీజీ గౌడ్స్ యూనిఫామ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యం లో కుటుంబానికి ఆర్థిక సహాయం గా రూ 57 వేల రూపాయలు అందించినారు. ఈ కార్యక్రమము లోటీజీ గౌడ్స్ యూనిఫామ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ శ్రీ వల్లపుదాసు శ్రీనివాస్ గౌడ్, మండవ అంజయ్యగౌడ్, గుండు అంజయ్యగౌడ్, కొండా రాంబాబు గౌడ్కారింగుల నాగయ్య గౌడ్, నారగాని కృష్ణ గౌడ్, గుణగంటి సుధాకర్ గౌడ్, గుడుగుంట్ల రామకృష్ణ గౌడ్, నారగాని అంజి గౌడ్ పాల్గొన్నారు.

## మండుటెండలో సైతం...మట్టి రోడ్డు నిర్మాణం



*గరిడేపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :*

మండుటెండను సైతం లెక్కచేయకుండా పంట పొలాలకు వెళ్లే మట్టి రోడ్డు నిర్మాణాన్ని ఉపాధి కూలీలు బుధవారం చేపట్టారు. ఉపాధి హామీ పథకం కింద పంట పొలాలకు వెళ్లే రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తుండడంతో గ్రామాల్లో పొలాలకు వెళ్లే రహదారులను నిర్మిస్తున్నారు. దీనిలో భాగంగా మండలంలోని కుతుబిషాపురం గ్రామంలో ఉపాధి కూలీలు మట్టి రోడ్డు పనులను చేపట్టారు. గతంలో పంట పొలాలకు వెళ్లే ఈ బాట అస్తవ్యస్తంగా ఉండేది, దీంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతుండడంతో ఈ ఏడాది ఉపాధి హామీ పథకం కింద పంట పొలాలకు వెళ్లే బాటలను బాగు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది. దీంతో గ్రామంలోని పంట పొలాలకు వెళ్లే ఈ బాటను ఉపాధి కూలీలు తీర్చిదిద్దారు. వేసవికాలం కావడం ఎండలు మండుతుండడం అయినప్పటికీ ఉపాధి కూలీలు మట్టి రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయగా, రైతులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ బోయిల ఎల్లమ్మ పాల్గొన్నారు.

## పులిచింతల విద్యుత్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్



*చింతలపాలెం ( ప్రభాత వార్త) ఏప్రిల్ 30 :*

మండలంలో బుధవారం నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సుకు హాజరైన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అవగాహన సదస్సు కార్యక్రమం అనంతరం పులిచింతల ప్రాజెక్టు ఎడమవైపున ఉన్న తెలంగాణ విద్యుత్ కేంద్రాన్ని సందర్శించారు. విద్యుత్ ఉత్పత్తి తీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు..కార్యక్రమంలో జెన్కో ఆీని దేశ్య నాయక్ , జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్డీవో శ్రీనివాసులు, తహసీల్దార్ సురేందర్ రెడ్డి, ఎంపిడిఓ భూపాల్ రెడ్డి, ఇంచార్జి ఎస్సై పరమేష్, జెన్కో సిబ్బంది తదితరులు ఉన్నారు..

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం:గొంగిడి సునీత

*మోటకొండూర్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

మ్తండల పరిధిలోని కాటపల్లిలోని ప్రీమియర్ ఎక్స్ ప్లొజివ్ కంపెనీలో మంగళవారం ప్రమాదం జరిగిన ఘటన స్థలాన్ని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ డిసిసి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, బుధవారం సందర్శించి ప్రమాద స్థలాన్ని పర్యవేక్షి ంచారు ప్రమాదం ఎలా జరిగిందని యాజమాన్యంతో అడిగి తెలుసుకున్నారు అనంతరం కాటపల్లి గ్రామంలో ధర్నా చేస్తున్న మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు , క్షత గాత్రుల కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు అనంతరం మండల కేంద్రానికి చెందిన చెందోజు దేవిచరణ్



ప్రీమియర్ ఎక్స ప్లోజివ్ కంపెనీలో బాంబు బ్లాస్టులో మృతి చెందగా బుధవారం కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు అన్ని విధాల కుటుంబానికి అండగా ఉంటామని గొంగిడి మహేందర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు బొట్ల



యాదయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు భూమండ్ల అయిలయ్య,మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు యండి బురాన్, ఆలేరు నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శులు జీవిలికపల్లి వెంకటేష్, కాదురి ఎలేందర్, జంపాల భాస్కర్, బీరకాయల రాములు,

## శివభక్తుడు రోహిత్శర్మకు సన్మానం

*హుజూర్నగర్టౌన్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

అయోధ్య నుంచి బయలుదేరి వారణాసి మీదుగా శ్రీశైలం అలాగే రామేశ్వరం వరకు పాదయాత్రగా వస్తున్న శివభక్తుడు రోహిత్శర్మకు బుధవారం పట్టణంలోని వాసవి, వాసవి వనితాక్లబ్ లెజెండ్ల ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి ఆలయంలో అల్పాహారం అందించి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవి



క్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారావు, ప్రధాన కార్యదర్శి వీరవల్లి వెంకటేశ్వర్లు,కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు,వాసవి వనితాక్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పొలిశెట్టి ఝాన్సీరాణి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి తిపిరిశెట్టి ప్రవల్లిక హరీష్, కోశాధికారి కొండా లీల తదితరులు పాల్గొన్నారు.




## బార్ వేలం కు భారీగా దరఖాస్తులు

### తెలుగు రాష్ట్రాల చరిత్ర రికార్డు ఎక్సైజ్ శాఖకు

### రూ 2.26 కోట్ల ఆదాయం

*మిర్యాలగూడ. ఏప్రిల్ 30 ప్రభాతవార్త:*



నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో నోటిపై చేయబడిన ఖాళీగా ఉన్న బార్ షాప్ కు ఎక్సైజ్ శాఖ దరఖాస్తులు ఆహ్వానించగా ఈనెల 4 నుండి 29 వరకు 226 దరఖాస్తులు అందినట్లు మిర్యాలగూడ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎల్.మహేశ్వర్ రెడ్డి తెలిపారు. సంబంధిత అధికారులు తెలిపిన



వివరాల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీ అయిన 25 బార్లకు ఎక్సైజ్ శాఖ నోటిఫికేషన్ విడుదల చేయగా నిర్ణి త సమయంలోగా రూ ఒక్క లక్ష రూపాయల డిపాజిట్ తో 226 దరఖాస్తులు అందగా ప్రభుత్వానికి రూ 2.26 కోట్ల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లోనే భారీగా ఒక బార్ షాప్ కు ఇన్ని దరఖాస్తులు రావడం చరిత్ర సృష్టిస్తుందన్నారు. మంగళవారం గడువు ముగిసిన వెంటనే ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సమక్షంలో నల్గొండ జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణన్ అమిత్ మాలేపాటి డ్రా తియ్యగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన సిద్దాపురం కొండమ రాజుకు బార్ నిర్వహణ దక్కినట్లు తెలిపారు. బారు నిర్వహణ బాధ్యతలు తగ్గించుకున్న సదరు అర్జీదారు ప్రభుత్వానికి 42 లక్షల రూపాయల ను రెంటల్ రూపంలో చెల్లించనున్నట్లు తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రాలకు మే నెల సెలవు

*మిర్యాలగూడ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

వేసవిలో అంగన్వాడీ కేంద్రాలకు మే నెలంతా సెలవు ఉంటుందని ఐసిడిఎస్శాఖ డైరెక్టర్కాంతివెస్లీ ప్రకటించారు. హైద్రాబాద్ ఐసిడిఎస్ డైరెక్టర్ కార్యాలయంలో డైరెక్టర్ కాంతివెస్లీ సంబంధితఅధికారులు, అంగన్వాడీ యూనియన్లతో సంయుక్త సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. సమావేశానికి సిఐటియు యూనియన్ నుండి రాష్ట్ర అధ్యక్షులు కె.సునీత, ప్రధానకార్యదర్శి పి.జయలక్ష్మి,ఉపాధ్యక్షురాలు కె.సమ్మక్కలు పాల్గొన్నారు. సమావేశంలో డైరెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకుమే నెలంతా సెలవులు ఇస్తున్నామని తెలిపారు. ఇతర సేవలు అందించేందుకు అంగన్వాడీ ఉద్యోగులందరూకృషి చేయాలన్నారు. నిర్ణయం వెలువడిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి సిఐటియు యూనియన్ నాయకుల తరుపునకృతజ్ఞతలు తెలిపారు. సెలవు ప్రకటించడం పట్ల హర్షం: అంగన్వాడీ కేంద్రాలకు వేసవిలో మే నెలంతా సెలవులు ఇస్తున్నామని ప్రకటించడం పట్ల అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్యూనియన్జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొందు పార్వతి, ఇంద్రపల్లి సైదమ్మలు హర్షం ప్రకటించారు. చరిత్రలో ప్రస్తుతప్రభుత్వ అధ్వర్యంలో మే నెలంతా సెలవులు నిర్ణయం తీసుకోవడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.ఇదే స్ఫూర్తితో పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారం భవిష్యత్లో మరిన్ని సమరశీల పోరాటలకు అంగన్వాడీటీచర్స్, హెల్పర్స్, మినీటీచర్స్ అందరూ సిద్దం కావాలని పిలుపునిచ్చారు. వారి వెంటఅంగన్వాడీ యూనియన్(సిఐటియు) నాయకులు అరుణ, రజిత, నాగమణి, అహ్మదీబేగం, సామ్రాజ్యం, రాధాబాయిలున్నారు

## అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు





*త్రిపురారం. ప్రభాతవార్త.*

రాష్ట్ర విద్యాశాఖ బుధవారం ప్రకటించిన పదవ తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలకు చెందిన కప్పి నిఖి త 559 మార్కులతో మండల టాపర్ గా నిలిచారు. అదేవిధంగా ఖిఆల్ఫాఖి ఉన్నత పాఠశాలకు చెందిన ఆర్ శంకర్ 558 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సలీం తెలిపారు. పాఠశాలకు చెందిన 22 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 100!! ఫలితాలతో ఆల్ఫా పాఠశాల టాపర్ గా నిలిచినట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులను ఫాతిమా తో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు

## పదవ తరగతి ఫలితాలలో జయ స్కూల్ విద్యార్థుల విజయకేతనం

*సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:*



పదవ తరగతి 2025 ఫలితాలలో జయ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించారు. 587 మార్కులు ఐదుగురు విద్యార్థులు సాధించారు.580 పైన 15 మంది విద్యార్థులు మార్కులను సాధించారు.570 పైన 52 మంది విద్యార్థులు మార్కులు సాధించారు.560 పైన 106 మంది విద్యార్థులు మార్కులు సాధించారు.550 పైన 154 మంది విద్యార్థులు సాధించారని జయ స్కూల్ కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్ లు బింగి జ్యోతి, జెల్లా పద్మలు తెలిపారు. జయ స్కూల్ నుండి 580 పైన మార్కులు సాధించిన విద్యార్థులు వి. హాసిని 587, కె.శ్రేష్ట 587, యం. అనన్య 587, యం. శ్రీదేవి 587, కె. శరణ్య 586, లోకేష్ 585, సాయి చర్విత 584, శ్రీజ 584, చాణక్య 583, హర్షవర్ధని 583, రేవంత్ రెడ్డి 580, మన్విత 580, ప్రగతి 580, వేద 580 మార్కులు సాధించారు.ప్రతిభను కనపరచిన విద్యార్ధిని విద్యార్దులకు, కృషి చేసిన అధ్యాపక బృందాన్ని, సహకారం అందించిన తల్లిదండ్రులను పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్ లు బింగి జ్యోతి, జెల్లా పద్మలు అభినందించారు.

## పది ఫలితాల్లో మండలంఅగ్రస్థానం.

*తిపురారం. ప్రభాతవార్త:*

విద్యాశాఖ బుధవారం ప్రకటించిన పదవ తరగతి వార్షిక పరీక్షఫలితాల్లో 98.5!! ఉత్తీర్ణత సాధించి అగ్రస్థానంలో నిలిచినట్లు మండల విద్యాధికారి రామావత్ రవి నాయక్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ మండలంలోని 5జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ల తో పాటు తెలంగాణ ఆదర్శ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం తో పాటు 3 ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులతో కలుపుకుని 342 మంది విద్యార్థులు పది పరీక్షలు రాయగా 337 మంది 98.5!! శాతం తో ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. వీరిలో అత్యధికంగా లిటిల్ ఫ్లవర్ పాఠశాలకు చెందిన కప్పి నిఖిత 559 మార్కులతో, ఆల్ఫా పాఠశాలకు చెందిన ఆర్ శంకర్ 558 మార్కులతో సత్తా చాటినట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన విద్యార్థులతో పాటు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి చెందిన పలువురు విద్యార్థులు 500 కంటే ఎక్కువ మార్కులు సాధించిన ట్లు తెలిపారు. మండలంలో పది పరీక్షలు రాసిన నలుగురు విద్యార్థులు మాత్రమే అను తీర్ణులైనట్లు మే 16 నుండి పరీక్ష ఫీజు చెల్లించి జూన్ 3 నుండి 13 వరకు జరిగే అడ్వాన్స్డ్ సప్లమెంటరీ పరీక్షలకు హాజరు కావచ్చన్నారు. పది పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను తమతో పాటు ఆయా పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు అభినందించినట్లు తెలిపారు.

## తెలుగు మాధ్యమంలో మండలస్థాయిలో ప్రథమస్థానం

*మిర్యాలగూడ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వం వెల్లడించిన పదోతరగతి ఫలితాల్లోమిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెం ఉన్నత పాఠశాల విద్యార్థి ధనావత్ శ్రీరామ్ తెలుగు మాధ్యమంలో525 మార్కులతో మిర్యాలగూడ మండలస్థాయిలో ప్రథమస్థానం సాధించగా ధనావత్ సాత్విక్ 503 మార్కులతోమండలస్థాయిలో ద్వితీయ స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పెద్దిరెడ్డి శిరిష, సీనియర్ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్యయాదవ్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులునిరంతరం శ్రమ విద్యార్థుల కృషి ఫలితంగా మండలస్థాయిలో ప్రథమ,ద్వితీయస్థానాలు సాధించారని, భవిష్యత్ల ో విద్యార్థులు ఉన్నత స్థానాలు సాధించేందుకు ఉపాధ్యాయ వర్గం కృషి చేస్తుందన్నారు. అనంతరం విద్యార్థులకుమిఠాయిలు, స్వీట్లు తినిపించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్రెడ్డి, జగదీశ్వర్రెడ్డి, మాధవి, శ్రీనివాస్రెడ్డి, జలరామ్, చంద్రకళ, సీతారాములు,రవి తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో శ్రీచైతన్య సత్తా

*మిర్యాలగూడ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వం బుధవారం వెల్లడించిన పదోతరగతి ఫలితాల్లో మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెంగ్రామపంచాయతీ పరిధిలోని కేశవనగర్కాలనీలో గల శ్రీచైతన్య పాఠశాల విద్యార్థి జినకల గౌతమ్తేజ్ 582/600 మార్కులతో టౌన్ ఫస్ట్ ర్యాంక్ సాధించినట్లు ప్రిన్సిపల్ శ్రీనివాసచారి తెలిపారు.పాఠశాల విద్యార్థి ప్రథమస్థానం సాధించడం పట్ల ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం

*మిర్యాలగూడ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేయాలని నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని తెలంగాణబిసి సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులుగౌడ్ పేర్కొన్నారు. బుధవారంస్థానికంగా అయన మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా బిసి రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్తో కులగణన చేయాలని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్గౌడ్ అధ్వర్యంలో పలుమార్లు ఢిల్లీ జంతర్మంతర్దగ్గర ధర్నా, పాదయాత్ర, నిరవదిక నిరాహార దీక్షల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం బిసిల నుండి వస్తున్న కులగణన డిమాండ్కు అనుకూలంగా 42శాతం రిజర్వేషన్లుతీర్మానం చేస్తూ నిర్ణయం తీసుకున్న విషయం విధితమేనన్నారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో బిల్లు పెట్టిఅమోదింపజేసి అరిక్టల్ 9లో చేర్చి జనాభా ప్రాతిపదిక రిజర్వేషన్ ప్రకటించాలని డిమాండ్చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొండ రామకృష్ణరాజు,కర్నాటి శివరామకృష్ణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుణగంటి వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

*నేరేడుచర్ల ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

రాజకీయాలకతీతంగా అర్హులైన నిరుపేదలకు, అంగవైకల్యం ఉన్నవారికి మొదటి ప్రాధాన్యతగా ఇందిర మైండ్లు మంజూరు చేయాలని బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అరి బండి సురేష్ బాబు డిమాండ్ చేశారు, ఆయన బుధవారం నేరేడుచర్ల లోని బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి చిత్తలూరు పెద్ద సైదులు, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయ బాబు, బి ఆర్ ఎస్ నాయకుడు సుదర్శన్ లతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇండ్లు, భూములు ఉద్యోగులకు ఇండ్లు మంజూరు చేస్తున్నారనీ, అనరుహులకు



మంజూరు చేసిన ఇండ్లను చూపిస్తే రద్దు చేస్తారా అని ఆయన ప్రశ్నించారు, అగ్ని ప్రమాదంలో ఇండ్లు కోల్పోయిన వారికి నిరాశ్రయులకు, నిరుపేదలకు తప్పనిసరిగా మంజూరు చేయాలని, ఇందిరమ్మ కమిటీలు అధికార పార్టీకి చెందిన వారికి ప్రాధాన్యతనిస్తూ అనరుహులని ఎంపిక చేస్తున్నారని విమర్శించారు, నియోజకవర్గానికి కేటాయించిన 3500 గృహాలలో పైలెట్ గ్రామాలకు పోను మిగిలినవి ఏ గ్రామానికి ఎన్ని కేటాయించారు ప్రకటించాలన్నారు, ఇందిరమ్మ కమిటీలు పరిశీలించిన జాబితాను వెల్లడించాలని కోరారు, ప్రభుత్వం నిర్దేశించిన డిజైన్ కాకుండా లబ్ధిదారుడికి అనుకూలంగా నిర్మించుకునే విధంగా అవకాశం ఇవ్వాలని కోరారు, ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఐదు లక్షలే కాకుండా అధిక మొత్తం వెచ్చించే లబ్ధిదారుడు నిర్మించుకునే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు, బి ఆర్ఎస్ రజతోత్సవ సభకు అంచనాలకు మించి ఊహించని విధంగా ప్రజలు పాల్గొని విజయవంతం చేశారని దీనికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు

# పది ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

## .. 94.76 శాతం ఉత్తీర్ణత

*నేరేడుచర్ల ఏప్రిల్ 30 ప్రభాతవార్త*







ప్దదవ తరగతి పరీక్ష ఫలితాలలో నేరేడుచర్ల మండలంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు, మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 172 విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 163 ఉత్తీర్ణులై 94.76 శాతం ఫలితాలు సాధించినట్లు మండల విద్యాధికారి పుట్లూరు సత్యనారాయణరెడ్డి తెలిపారు, నేరేడుచర్ల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 52 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 52 మంది ఉత్తీర్ణులైనట్లు 600 మార్కులకు గాను పాల్వాయి కీర్తన 522, బానోత్ మనోజ్ 513 మార్కులు సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు తెలిపారు, మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల బాలికల పాఠశాలలో 76 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 76 మంది ఉత్తీర్ణత సాధించి కే చందు ప్రియ, ఎన్ కీర్తనలు 563 మార్కులు పొందినట్లు పాఠశాల ప్రిన్సిపల్ అనుకరణ వెల్లడించారు, దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 16 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా నూరు శాతం ఉత్తీర్ణత సాధించి దామరచర్ల ప్రణవి 564, పంగ శ్రీవల్లిక 513 మార్కులు సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు పుట్లూరు సత్యనారా యణ రెడ్డి తెలిపారు, పెంచికల్ దిన్న జిల్లా పరిస్థితి ఉన్నత పాఠశాలలో 37 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా నూరు శాతం ఉత్తీర్ణత పొంది సద్దుల గీత 556 మార్కులు, జి శృతి 554 మార్కులు, సిరికొండ సౌమ్య 535, గుడు గుంట్ల చంద్రావతి 535 మార్కులు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాసరావు పేర్కొన్నారు

## అల్పాహారం పంపిణీ



*నేరేడుచర్ల ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

నేరేడుచర్ల వాసవి,వనిత క్లబ్ ల అధ్వర్యంలో అక్షయ తృతి సందర్భంగా చలివేంద్రం వద్ద జిల్లా ఆరోగ్య శిబిరాల ఇన్ చార్జ్ రాచకొండ శ్రీనివాసరావు పావని, కుక్కడపు కార్తీక్ ప్రవల్లికల సహకారంతో 300 మందికి అల్పాహారం పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలోవాసవిక్లబ్ అధ్యక్షుడు ఐత కృష్ణ సుమంత్, జిల్లా చైర్మన్ కొత్త లక్ష్మణ్మాజి అధ్యక్షులు వుటుకు రి నటరాజు,గోళ్ల సుదాకర్ ,పెయిడిమరి వాసు చెరుకు రాము అనిల్ గుక్తట్టమురి మదు నీలారాం ముర్తి గరిణెవాసు పాల్గొన్నారు

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి. ఏప్రిల్ 30 ప్రభాతవార్త:*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్షీ ్మనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్షి ్మ చెంచులక్షి ్మ సమేత శ్రీ లక్షీ ్మనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్షీ ్మనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భూ భారతితో భూ వివాదాలు పరిష్కారం



*చింతలపాలెం, ఏప్రిల్ 30 (ప్రభాత వార్త ):*

భూ భారతి చట్టంతో భూ వివాదాలు పరిష్కారం అవుతాయని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. బుధవారం చింతలపాలెం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 14 డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూ భారతి చట్టం 2025 ను అమలు చేయడం జరిగిందన్నారు. గతంలో ఉన్నటువంటి పొరపాట్లను సవరించుకునే అవకాశం ఈ చట్టంలో అందుబాటులో ఉందని తెలిపారు. గతంలో భూ సమస్యలకు న్యాయం పూర్తి స్థాయిలో చేయలేకపోయామని, ఇప్పుడు తహశీల్దార్ స్థాయిలోనే భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. భూ భారతి ద్వారా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సి న అవసరం ఉందన్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో గల రెవిన్యూ అధికారులకు భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారని, మండల గ్రామ స్థాయిలలో కూడా ఈ చట్టంపై పూర్తి స్థాయిలో అవగాహన రైతులకు కల్పించాలనే ఉద్దేశంతోనే అవగాహన సదస్సు లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సదస్సు లో పలువురు సందేహాలను వ్యక్తం చేయగా కలెక్టర్, అధికారులు రికార్డులను పరిశీలించి భూభారతి చట్టం ద్వారా న్యాయం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాంబాబు, ఆర్డీవో శ్రీనివాసులు, హుజూర్ నగర్ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రాధిక అరుణ్ కుమార్ దేశముఖ్, అగ్రికల్చర్ ఏడి రవీందర్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్లు వేములూరి రంగాచారి, కలగొట్ల కోటిరెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మార్వో సురేందర్ రెడ్డి, ఎంపీడీవో భూపాల్ రెడ్డి,రెవెన్యూ సిబ్బంది, అధికారులు,సిబ్బంది రైతులు పాల్గొన్నారు .

# హుజూర్ నగర్ వార్త

## సామూహిక జన్మదిన వేడుకలు



*నేరేడుచర్ల ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లోనిపెన్షనర్స్ భవనములో బుధవారం రిటైర్డ్ ఉద్యోగులకు సామూహిక జన్మదిన వేడుకలు నిర్వహించారు, ఉప్పల లక్ష్మారెడ్డి , మంచు శ్రీరాములు ల జన్మ దినం సందర్భంగా పూలమాలలతో శాలువ లతో సన్మానించారు, ఎహల్గాం కాశ్మీర్ ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి ఘనంగా నివాళులు అర్పించారు , కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, పి సత్యనారాయణ బి బుద్ధారెడ్డి బొడ్డుపల్లి సుందరయ్య చావా వీరభద్రరావు పో రెడ్డిశ్రీ రామ్ రెడ్డి పి శశికళ పీ థెరిసా జిలకరరామస్వామి జి సైదిరెడ్డి సీతారాములు నరజాల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

*హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:*



పట్టణంలో 14 వ వార్డులో లబ్ధిదారుడికి మంజూ రైన సీఎం సహాయనిది రూ 60,000 చెక్కును వార్డు ఇంచార్జ్ కోలపూడి యోహాన్ లబ్ధిదారుడు నేమ్మోజు లక్ష్మాచారి ఇంటి వద్ద స్థానిక నాయకులతో కలిసి బుధవారం అందించారు. యోహాన్ మాట్లాడుతూ ఉత్తంకుమార్ రెడ్డి సహ కారంతో వార్డులో అనేక అభివృద్ధి కార్యక్ర మాలతో పాటు పేదల కు సంక్షేమ పథకాలు అందజేయడం జరిగిందని తెలిపారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షు డు తన్నీ రు మల్లికార్జునరావు సహకారంతో వార్డు అభివృద్ధికి కృషిచేస్తు న్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్దారపు రామకృష్ణ. దుగ్గి సైదులు మామిడి అశోక్, కోల్లపూడి కాంతయ్య. బండి నాగేశ్వర రావు, తుపాకుల శీను, ముప్వ బాబు, గొర్రె నరసిం హ కోటి, జింకల నరసిం హ, రామకృష్ణా రెడ్డి, కోలపూడి ప్రవీణ్, కుడితొట్టి నిఖిల్, కోల్లపూడి విక్రమ్, నాగ రాజు, అనీఫ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాదిగ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి



*నేరేడుచర్ల ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

మ్తాదిగ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లుఎం ఈ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మంద దేవేందర్ ప్రసాద్ అన్నారు, స్థానిక ఏ వన్ ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎం ఈ ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ . జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురిని రాష్ట్ర కమిటీ లోకి తీసుకున్నట్లు తెలిపారు. నేరేడుచర్ల పట్టణానికి చెందిన డాక్టర్ పగడాల శ్రీనివాస్ (విద్యుత్ శాఖ) రాష్ట్ర ఎం ఈ ఎఫ్ కమిటీ లో ఎంపిక చేసినట్లు ప్రకటించగా పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న,సిద్ధ జాన్ విల్సన్ రాష్ట్ర కోశాధికారి, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు వల్ల పట్ల కృష్ణ,నల్లగొండ జిల్లా అధ్యక్షులు మామిడి సైదన్న, ఎం ఈ ఎఫ్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుడిబండలుగా కాకుండా గుండెల్లో పెట్టుకొని చూసుకోవాలి

**వయోవృద్ధులలో టాస్కా పై అవగాహన**

రాజాపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



కుటుంబ పోషణ కోసం జీవితాంతం కష్టపడే తల్లి దండ్రులను గుదిబండలుగా కాకుండా మన ఇంటి గుమ్మానికి కట్టిన మామిడి తోరణాలుగా పిల్లలు భావించి వృద్ధుల ఆలనాపాలనా చూడాలని నాగన్న వాళ్ళే కదా జిల్లా కౌన్సిలర్ రాపోలు రామచంద్రారెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు బల్ల దామోదర్, బీర్ల సుదర్శన్ లు విజ్ఞప్తి చేశారు. బుధవారం మండలంలోని బొందుగుల, పారుపల్లి గ్రామాలల్లో లో అక్కడి వయోజనులతో కలిసి టాస్కా ఫ్లెక్సీలను ఆవిష్కరించారు. వాల్ పోస్టర్ లను అతికించారు. ఈ సందర్భంగా టాస్కా ఆశయాలను విశదీకరించారు. వృద్ధుల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన పథకాలను వివరించారు. సంఘటితంగా వుంటే సమస్యలు సులువుగా పరిష్కారం అవుతాయని అన్నారు. బొందుగుల గ్రామపంచాయతీ ఆవరణలో, మండల టాస్క ఆధ్వర్యంలో, ఫ్లెక్సీ, కరపత్రాల, పోస్టర్ ల అతికించుట, పంపిణీ అందులోని వయోవృద్ధుల చట్టం ముఖ్యంశములను వివరించారు. తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్, సిద్ది ఎల్లయ్య, వీరయ్య, ముత్యం రాజు లు, పారుపల్లి గ్రామం లో జరిగిన కార్యక్రమం లో, బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి జుకంటి ప్రవీణ్, మాజీ సర్పంచ్ గౌర బక్కయ్య, రుద్రోజు శివలింగం, భీమ్ రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు. టాస్కా నుండి జిల్లా కౌన్సిలర్, రామ చంద్ర రెడ్డి, అధ్యక్ష కార్యదర్శులు బల్ల దామోదర్, బీర్ల సుదర్శన్ పాల్గొన్నారు.

# ఎస్ఎస్సి పరీక్షల్లో రాజపేటలో బాలికలదే హవా



రాజాపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

ఎస్ఎస్సిలో 2024 25 విద్యా సంవత్సరంలో రాజపేట మండలంలో బాలికలు పూర్తిగా టాపర్లుగా నిలవడంతోపాటు, 14 ఉన్నత పాఠశాలలో 11 స్కూల్లలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించి ఎంఈఓ చందా రమేష్ తన మార్కును చాటుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఏ మండలంలో లేనివిధంగా రాజపేట మండల ఎస్ఎస్సి ఉత్తీర్ణత శాతం ప్రత్యేకంగా నిలిచింది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినిలు తమ సత్తా చాటుకుని ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటు పాఠశాలల కంటే ఎక్కువేనని నిరూపించారు. రాజపేటలోని మాంటిస్సోరి ఉన్నత పాఠశాల ఎప్పటిలాగే ఈ విద్యా సంవత్సరం కూడా నూరు శాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు 500 మార్కులకు పైగా అధిక సంఖ్యలో సాధించి ప్రత్యేకంగా నిలిచారు. ప్రభుత్వ పాఠశాలలు 12 ఉండగా 10 పాఠశాలల్లో సోమవారం, సింగారం, పారుపల్లి, పాముకుంట, నమిల, కుర్రారం, దూది వెంకటాపురం, చల్లూరు, బొందుగుల, బేగంపేట, రాజపేట, రాజాపేట సక్సెస్ స్కూల్లలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించగా, రఘునాథపురం, రాజపేట బాలికల ఉన్నత పాఠశాలలో 90 శాతానికి పైగా ఉత్తీర్ణత పొందారు. మండల టాపర్ గా బేగంపేట ఉన్నత పాఠశాలకు చెందిన నాళ్ళ శ్రావణి 551 మార్కులతో మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలువగా, రాజపేట సక్సెస్ స్కూల్ కు చెందిన చింతల హాసిని 548 మార్కులతో ద్వితీయ స్థానంలో ఉంది. రాజపేట మాంటిసోరి హై స్కూల్ విద్యార్థిని వెంట శృతి 547 మార్కులతో మూడో స్థానంలో ఉండగా, రఘునాథపురం గ్రామానికి చెందిన సిహెచ్ అఖిలాదేవి 537 మార్కులతో రాజపేట సక్సెస్ స్కూల్ విద్యార్థిని పి. అక్షయ 537 మార్కులతో నాలుగవ స్థానాన్ని దక్కించుకుంది. ఐదవ స్థానంలో రాజపేట మంటిస్సోరి హై స్కూల్ విద్యార్థిని ఉప్పల మనస్విని 535 మార్కులతో ఐదవ స్థానంలో నిలిచింది. వీరిని రాజపేట మండల విద్యాధికారి చందా రమేష్, అన్ని పార్టీల నాయకులు, విద్యావేత్తలు జర్నలిస్టులు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల పట్టుదల తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉపాధ్యాయుల కృషి ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణ ఎంఈఓ చందా రమేష్ నాయకత్వం వల్లనే ఉత్తమ ఫలితాలు వచ్చాయని పలువురు సంతోషం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

# మృతుల కుటుంబాలకు పరిహారం ప్రకటించిన ప్రీమియర్ ఎక్స్ ప్లాజివ్ కంపెనీ

మోటకొండూర్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త



మండల పరిధిలోని మంగళవారం సాయంత్రం కాటపల్లి రెవెన్యూ శివారులో గల ప్రీమియర్ ఎక్స్ ప్లోజీవ్ కంపెనీలో బాంబులు పేలి ముగ్గురు కార్మికులు మృతి, ఆరుగురు గాయపడి విషయము విధితమే కాగా బాంబు పేలుళ్లలో ముగ్గురు కార్మికుల నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి మృతుల కుటుంబాలకు న్యాయం చేసే వరకు ఆందోళన కార్యక్రమాన్ని వదిలిపెట్టి ప్రసక్తి లేదని పరిసర గ్రామాల అఖిలపక్ష నేతల ఆధ్వర్యంలో రాయగిరి, మోత్కూరు వెళ్లే బీటీ రోడ్డు పై కాటపల్లి గ్రామం వద్ద రోడ్డుపై బేటాయించారు బాధిత కుటుంబాలకు అండగా నిలవడానికి పరిసర గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు పరిస్థితి అదుపుతప్పే వాతావరణం నెలకొనడంతో జిల్లా కేంద్రం నుండి పోలీసుల బలగాలను రప్పించి పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేశారు ఇది ఇలా ఉండగా బాధిత కుటుంబాలకు న్యాయం చేసి తీరాల్సిందేనని ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇతర ప్రజాప్రతినిధులు పట్టుబట్టడంతో మృతుల కుటుంబాలకు మోట కొండూరు గ్రామానికి చెందిన దేవోజు దేవిచరణ్ , ఆత్మకూరు గ్రామానికి చెందిన కాల్వల నరేష్ , కాటేపల్లి గ్రామానికి చెందిన గునుగుంట్ల సందీప్ లకు ఒక్కొక్క కుటుంబానికి కోటి రూపాయల చొప్పున పరిహారం ఇవ్వడంతో పాటు వారి కుటుంబంలో నుంచి ఒకరికి శాశ్వతంగా కంపెనీలో ఉద్యోగం కల్పించడానికి ముందుకు వచ్చింది క్షతగాత్రులు ఆలేరు గ్రామానికి చెందిన బర్ల శ్రీకాంత్, పులిగిల్ల గ్రామానికి చెందిన బుగ్గ లింగస్వామి, చాడ గ్రామానికి చెందిన రాజబోయిన శ్రీకాంత్ , అనాజ్ పురం గ్రామానికి చెందిన మహేష్ లకు ఐదు లక్షల రూపాయల పరిహారంతో పాటు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పూర్తిగా సహకరిస్తామని ప్రీమియర్ ఎక్స్ ప్లోజీవ్ కంపెనీ యాజమాన్యం దుర్గాప్రసాద్ అంగీకరించడంతో పరిస్థితి సద్దుమణిగింది అనంతరం మృతుల కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగుల ఉపేందర్ తెలిపారు అనంతరం డెడ్ బాడీలకు పంచనామా చేసి కుటుంబాలకు సభ్యులకు అప్పగించారు

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

తుర్కపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన బొత్త వెంకటేష్ ఎ.రాందాస్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొత్త రాములు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన గడిపే కిష్టయ్య మరణించడంతో ఆయన కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని కుటుంబ సభ్యులు గడిపే శ్రీకాంత్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ఉపాధ్యక్షులు శగరాజు , శగ మల్లయ్య, గడిపే సత్యనారాయణ, గడిపే లచ్చయ్య, గడిపే నరసింహులు, గడిపే ఇస్తారి , ఇటికాల రాజు పాల్గొన్నారు

## 10 ఫలితాలలో ప్రతిభ చాటిన బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు

హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు బుధవారం ప్రకటించిన 10వ తరగతి ఫలితాలలో మంచి ప్రతిభతో మండలంలోనే మొదటి స్థానంలో నిలిచారు. అయిల మౌనిక 600 మార్కులకుగాను 579 మార్కులతోపాటు 10/10 జీపిఏ సాధించి మండల టాపర్‌గా నిలిచినట్లు హెచ్ఎం జయ ప్రద తెలిపారు. గోసుల త్రిష 558 మార్కులు సాధించి 9.8 జీపిఏతో మండలసెకండ్ టాపర్‌గా నిలిచినట్లు తెలిపారు. పులి ఉమ 549, కె.కీర్తన 535, యు.హెమీమా 534 మార్కులతో వరుసగా 3, 4, 5 స్థానా లు సాధించారని అన్నారు. గురుకుల మైనార్టీ బాలికల పాఠశాలకు చెంది సమిత 567, సాజిద 565, సుమయ్య ఫాతిమ 564, నందిని 562, హుమేరా 555 మార్కులతో అత్యధిక మార్కులు పొంది పాఠశాలకు పేరు తెచ్చినట్లు ప్రిన్సిపాల్ ఎస్.కె.రహనా తెలిపారు. పాఠశాలలో 30 మంది 500లకుపైగా మార్కులు, 36మంది 400లు, మరో 5గురు విద్యార్థినిలు 300లకుపైగా మార్కులు సాధించి మొత్తంగా 100 శాతం ఫలితాలు సాధించారని తెలిపారు.





## సోమారం గ్రామంలో సివిల్ రైట్స్ డే

రాజాపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



సోమవారం గ్రామంలో బుధవారం సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ నర్సింలు హరిజన వాడలో కార్యక్రమాన్ని చేపట్టి రెండు గ్లాసుల పద్ధతి, అంటరానితనం లాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు ఏమైనా అమలవుతున్నాయా అనే విషయంపై ప్రజలతో చర్చించారు. సివిల్ రైట్స్ డే గూర్చి వివరించారు.

## లంబాడా బిడ్డపై నిందలు మోపడం సరికాదు

రాజాపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త.



కాలేశ్వరం విషయంలో లంబాడ బిడ్డ పై నిందలు మోపడం సరికాదని లంబాడ హక్కుల పోరాట సమితి బుధవారం చెప్పారు. బుధవారం ఇక్కడ లంబాడి హక్కుల పోరాటా సమితి మండల అధ్యక్షులు భూక్యా శ్రీకాంత్ నాయక్ మాట్లాడుతూ కాళేశ్వరం అవినీతిపరుడని ఒక లంబాడి బిడ్డ భూక్యా హరిరామ్ నాయక్ మీద నిందలు వేయడం ఎంతవరకు న్యాయమన్నారు. గతంలో రాష్ట్రంలో తెరాస పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి ఎన్నో సార్లు సభలల్లో, కార్యక్రమాలల్లో కాళేశ్వర కుంభకోణం వేల కోట్ల రూపాయలు కేవలం కెసిఆర్ కుటుంబం అవినీతి చేశారని ఆరోపణలు చేశారని, ఇప్పుడు అమాయక గిరిజన బిడ్డల పై హరిరామ్ నాయక్ పై ఎందుకు చర్యలని ప్రశ్నించారు. ప్రతి ఒక్కరు ఏ. ఈ, డి. ఈ, ,ఎస్. ఈ. ఓ, కింది స్థాయి నుండి పై స్థాయి వరకు అందరి పై ఏసీబీ చర్యలు తీసుకొని, ఇ. డి రైడ్స్ జరగాలని, సిబిఐ ఇంక్వేరి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాలోత్ రామ్ కుమార్ నాయక్, ముఖ్య కార్యదర్శి భూక్యా గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన తహసిల్దార్

రాజాపేట ఏప్రిల్ 30 ప్రభాతవార్త



దూది వెంకటాపురం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం తహసిల్దార్ ఇంద్రకర్ అనిత ఆకస్మికంగా సందర్శించారు. ఇప్పటివరకు తూకం వేసిన ధాన్యం వివరాలను, రైస్ మిల్లకు తరలించిన ధాన్యం బస్తాల వివరాలను, ప్రస్తుతం కేంద్రంలో ఉన్న ధాన్యం రాశులు కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకుంటున్న రైతుల సంఖ్య వివరాలను నిర్వాహకుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. నిర్వహణ పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల కోసం గుడారాలు వేయాలని, మంచినీటి వసతి కల్పించాలని తాసిల్దార్ చెప్పారు. తాసిల్దార్ వెంట ఆర్ఐ రమేష్ తదితరులున్నారు.

## పది ఫలితాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల హవా

తుర్కపల్లి, ఏప్రిల్ 30 ప్రభాత వార్త



తుర్కపల్లి మండలంలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచారు. వాసాలమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పలుగుల క్రాంతి శ్రీ 523 మార్కులు, జిల్లా పరిషత్ మాదాపూర్ కు చెందిన మహమ్మద్ బుష్రా 512 మార్కులు, మోడల్ స్కూల్ కు చెందిన కొక్కొండ సాయి వర్షిక 508 మార్కులు, తుర్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన పెండెం ఉదయ్ క్రాంతి 506 మార్కులు, దత్తాయ పల్లికి చెందిన టి. రుశాలి 504 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాలతి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు

# హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతులు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

జిల్లాలో ఏఆర్ నందు పనిచేస్తున్న కానిస్టేబుల్స్ కు ఏఆర్ హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి లభించింది. ఎస్ కే యాసిన్ పి వెంకటేశ్వర్లు, శ్రీధర్, నాగేశ్వరరావు, రామకృష్ణ, సోందు సాహెబ్, సుధాకర్, రమేష్ రెడ్డి పదోన్నతులు పొందారు.ప్రమోషన్ పొందిన సిబ్బంది బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ నరసింహను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిబ్బందికి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపినారు. ఉద్యోగోన్నతి తో పాటుగా బాధ్యతలు పెరుగుతాయని బాధ్యతలు కు అనుగుణంగా విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని, పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని ఎస్పీ కోరారు.క్రమశిక్షణతో మెలగాలని, తోటి సిబ్బందిని గౌరవించాలని సమన్వయంతో ముందుకెళ్లాలని



కోరినారు. ఆరోగ్యం పట్ల, కుటుంబాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారుఈ కార్యక్రమంలో అదనపుఎస్పి నాగేశ్వరరావు, ఏఆర్ డిఎస్పి నరసింహ చారి, పోలీస్ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు, అడ్మిన్ ఆర్ ఐ నారాయణ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళ రక్షణ చట్టాలపై అవగాహన

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

సిఎంఆర్ షాపింగ్ మాల్ సూర్యాపేట షీ టీమ్స్ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించి మహిళా రక్షణ చట్టాలు, మహిళల పట్ల వేధింపులపై పిర్యాదు, డయల్ 100, సైబర్ మోసాల నుండి రక్షణ, బాల్య వివాహాలు, లింగ నిర్ధారణ, మూఢనమ్మకాలు, సత్ప్రవర్తన తో పిల్లల పెంపకం తదితర అంశాలపై షాపింగ్ మాల్ మహిళా వర్కర్స్ కి అవగాహన కల్పించడం జరిగినది. సందర్భంగా షీ టీమ్స్ ఇన్చార్జి మహిళా ఎస్సై నీలిమ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా మహిళల రక్షణ పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉద్యోగం చేసే చోట మహిళలను గౌరవించాలని అన్నారు. ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే పోలీస్ వారికి ఫిర్యాదు చేయాలని



అన్నారు, సాంకేతికత పెరగడం వల్ల అదే స్థాయిలో సైబర్ మోసాలు మొబైల్ ఫోన్లకు వచ్చే లింకులు మెసేజ్లు అవగాహన లేకుండా అపరిచితులు తెలపడం బ్యాంక్ అకౌంట్ వివరాలు వ్యక్తిగత వివరాలు అపరిచితులు తెలపడం వల్ల సైబర్ మోసాలు జరుగుతున్నాయని అన్నారు. సైబర్ మోడం జరిగితే వెంటనే 1930 కి పిర్యాదు చేయాలని కోరారు.

# పదవ తరగతిలో మండల టాప్ ర్యాంకులు సాధించిన విద్యార్థులు

..నూతనకల్.. ఏప్రిల్30 ప్రభాత వార్త..





బుధవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మండల టాప్ ర్యాంకులు సాధించిన విద్యార్థుల వివరాలను మండల విద్యాధికారి రాములు నాయక్ తెలిపారు.మండల పరిధిలోని తాళ్ల సింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి మూశం పవన్ సూర్య558 ప్రథమ ర్యాంకు నూతనకల్ మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాల విద్యార్థి వేల్పుల చరణ్ 555 ద్వితీయ ర్యాంకు,తాళ్ల సింగారం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి మంచాల దయాకర్ 551 తృతీయ ర్యాంకు సాధించి మండల టాపర్లుగా నిలిచారని వారు తెలిపారు.మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని పాఠశాలల్లో విద్యార్థులు మంచిర్యాంకులు సాధించడంతోపాటు మంచి ఉత్తీర్ణత శాతాన్ని నమోదు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పదవ తరగతి ఫలితాలలో మెరిసిన ఆణిముత్యాలు

నాగారం ఏప్రిల్ 30 ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన ఆణిముత్యాలు మెరిశాయి.పదవ తరగతి పరీక్ష ఫలితాలలో నాగారం మండలం మహాత్మా రావ్ జ్యోతిరావు పూలే పాఠశాల నుండి బి నందకుమార్ 568 ఎస్ హర్షవర్ధన్ 551 బి నిశ్వంత్ 549 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుండి ఫణిగిరిలో పి పూజ 545 పసునూరి ఆదర్శ పాఠశాల జె శివ గణేష్ 545 జడ్పీహెచ్ఎస్ ఈటూరు మేడబోయిన ప్రశాంత్ 541 ప్రైవేట్ పాఠశాల మేరీ మదర్ నుండి సాయిశ్రీ 559 లక్ష్మీ ్మ ప్రసన్న 554 బండ గొర్ల శ్రావణి 553 మార్కులు సాధించారు. ప్రైవేట్ పాఠశాల కు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఫలితాలు సాధిస్తున్నారని ఎం ఈ ఓ వాసం ప్రభాకర్ అన్నారు . ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందించారు.

# మేడేను విజయవంతం చేయాలి

బిఆర్ఎస్కెవి నియోజకవర్గ అధ్యక్షుడు గౌడ్ చర్ల సత్యనారాయ

తుంగతుర్తి, ఏప్రిల్ 30, ప్రభాత వార్త..



ఉత్సవాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా కార్మికులు, కర్షకులు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని భారత రాష్ట్ర సమితి ట్రేడ్ నియోజకవర్గ ఇన్చార్జ్ గౌడ్ చర్ల సత్యనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్మిక సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు.కార్మిక, కర్షకుల హక్కుల సాధన కోసం పోరాడిన రోజు మేడే అన్నారు.ప్రపంచ కార్మిక దినోత్సవం గా మేడే ను రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు కర్షకులు బిఆర్ఎస్ పార్టీ అభిమానులు ప్రతి గ్రామంలో హాజరై జెండాలను ఎగురవేసి పండగ వాతావరణాన్ని సృష్టించాలని, కార్మికులకు, కర్షకులకు, అభిమానులకు పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా. గాదరి కిశోర్ కుమార్ గారిసహకారం తో మండలంలోని భవన నిర్మాణ కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు పంపిణి జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ తుంగతుర్తి మండల అధ్యక్షులు గడ్డం సోమేశ్ మండల ఉపాధ్యక్షులు కూరపాటి సోమేశ్ జాజుగల్ల అంబేద్కర్ పోలేపాక సురేష్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలి

జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)



మిల్లర్లు ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. బుధవారం సూర్యాపేటలోని నవరత్న రైస్ ఇండస్ట్రీస్, మునగాల లోని నాగార్జున రైస్ ఇండస్ట్రీస్ బాలాజీ రైస్ ఇండస్ట్రీస్ లను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కువ మొత్తంలో లారీలు వస్తున్నందున ఎక్కువమంది హమాలీలను ఏర్పాటు చేసుకొని వెంటనే దిగుమతి చేసుకునేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలని మిల్లర్లకు సూచించారు. ఆకస్మిక వర్షాలు పడుతున్నందున లారీలలో ధాన్యం ఉంటే తడుస్తాయి కాబట్టి మిల్లులకు వచ్చిన ధాన్యమును గోదాములలో దిగిన చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

## సూర్యాపేట వార్త



# ఘనంగా బసవేశ్వరుడి జయంతి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



సమాజంలో కుల, వర్ణ లింగ వివక్షతకు వ్యతిరేకంగా ఉద్యమించిన అభ్యుదయ వాది, సామాజిక తత్వవేత్త లింగాయత్ విభాగానికి స్థాపక సాధువుగా, గొప్ప సంఘసంస్కర్త అని వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం జిల్లా అధ్యక్షుడు వల్లెం శేఖర్, గౌరవాధ్యక్షులు వల్లెం ఉమామహేశ్వరరావు అన్నారు. జిల్లా కేంద్రంలో శంకర్ విలాస్ సెంటర్ వద్ద 892 బసవేశ్వర జయంతిని పురస్కరించుకొని బుధవారం ఆయన చిత్రపటానికి వీరశైవ లింగాయత్ బలిజ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వగురు మహాత్మ బసవేశ్వరునిగా 12 శతాబ్దంలో హిందూ కన్నడ కవిగా, తత్వవేత్తగా సమాజంలో మార్పులు తీసుకురావడానికి ఎంతో కృషి చేశాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సంకురిశెట్టి పరమేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సూర సోమేశ్వరి, జిల్లా ఉపాధ్యక్షురాలు తొగరు ఉప్పమ్మ, నల్లగొండ జిల్లా గౌరవాధ్యక్షుడు ఏడు కల కోటయ్య, జిల్లా మీడియా ఇంఛార్జ్ బత్తుల మల్లికార్జున్, వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ రిజల్టులో బాలికలుగా హవా

తిరుమలగిరి ఏప్రిల్ 30 ప్రభాతవార్త.

బుధవారం ప్రకటించిన తెలంగాణ రా!!ట్రస్ఎస్ సి పరీక్షల ఫలితాలలోభాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలతో పాటు!! ఇంగ్లీష్ మీడియం!! పాఠశాలల విద్యార్థులు 100!! ఉత్తీర్ణతతో!! ప్రతిభ చూపించారు. ప్రభుత్వ పాఠశాలలో!! మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల అనంతారంలో 96 మంది విద్యార్థులకు 95 మంది విద్యార్థులు ఉత్తీర్ణత చెందారు. వారిలో సిహెచ్. సౌమ్య బాయ్!! 556/600 మార్కులతో మండల ప్రథమ ర్యాంకు సాధించారు. ఏ.సంతోష్ 533/600. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏ. వైష్ణవి 549/600, ఏం. సాయి తరుణ్ 536/600. కస్తూరిబా గాంధీ పాఠశాలలో బి. భవ్య శ్రీ 540/600, వి. స్పందన 537/600. అదేవిధంగా ప్రైవేటు విద్యాసంస్థలలో కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో 28 మంది విద్యార్థులకు 28 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు. వారిలో జి. యజ్ఞేశ్వర్!! 566/600 మార్కులతో మండల టాపర్ గా నిలిచారు. బి బెనర్జీ రామ్ 554/600. మాంటిస్సోరి స్కూలు నందు శీల నందిని 564/600, స్వప్న గంధ 559/600!! మార్కులు సాధించారు. ఫాతిమా స్కూల్ నందు ఎండి. ఫిర్దోస్ 561/600, టి.మేఘన 552/600. మార్కులు సాధించారు అక్షర స్కూల్ నందు ఎన్ నందు 549/600, లాస్య శ్రీనిధి 527/600 మార్కులు సాధించారు. అదేవిధంగా మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న హైస్కూల్లో!! పదో తరగతి విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి 100!!!ఉత్తీర్ణత సాధించారు.మొత్తంగా మండల వ్యాప్తంగా 459 విద్యార్థులకు 455 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని ప్రభుత్వ పాఠశాలలో 292 మంది విద్యార్థులకు 290 మంది, ప్రైవేటు పాఠశాలల్లో 167 మందికి 165 మంది విద్యార్థులు మొత్తంగా 99.12854 శాతంతో ఉత్తీర్ణత సాధించారని!! మండల విద్యాధికారి ఇట్టమల్ల శాంతయ్య తెలిపారు.ఉత్తీర్ణులైన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం మోడల్ స్కూల్లో ప్రిన్సిపల్ సంజీవ్ కుమార్ మరియు!! ఉపాధ్యాయులు, హై స్కూల్లో దామెర శ్రీనివాస్, కస్తూర్బా స్కూల్లో ఎస్ఓ స





# 73 శాతం మార్కులో ఉత్తీర్ణత సాధించిన కలెక్టర్ దత్త విద్యార్థి భరత్ చంద్రాచారి

## ఫోన్‌లో అభినందనలు తెలిపిన కలెక్టర్ హన్మంతారావు

*సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలం శేరిగూడెం గ్రామానికి చెందిన భరత్ చంద్రాచారి ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోవడంతో ఈ ఏడాది పదో తరగతి చదువుతున్న దృష్ట్యా కలెక్టర్ హన్మంతారావు పదో తరగతి వార్షిక పరీక్షల ముందు అతడి ఇంటి తలుపు తట్టి బరోసా కల్పించారు. ప్రత్యేక దృష్టాతో ఉన్నత చదువు చదుకోవాలని, అందుకు అవసరమైన తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అందులో భాగంగా పదో తరగతి వార్షిక పరీక్షలు పూర్తి అయ్యేంత వరకు ప్రతి నెల 5 వేల నగదు, నిత్యవసర సరుకులను కూడా అందజేశారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి వార్షిక ఫలితాల్లో 73 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ఫోన్ ద్వారా భరత్‌చంద్రాచారిని అబినందించారు. తనకు ఇచ్చిన మాటా ప్రకారం ఉత్తమ ఫలితాలను సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కాగా తాను పదో తరగతిలో ఉత్తమ ఫలితాన్ని సాధించేందుకు తనను వెన్నంటి ప్రోత్సహించిన జిల్లా కలెక్టర్‌కు భరత్‌చంద్రాచారి కృతజ్ఞతలు తెలిపారు.

## పదిలో సత్తా చాటిన విద్యార్థులు

సంస్థాన్‌నారాయణపురం మండలంలో బుధవారం వెలువడిన పదో తరగతి వార్షిక ఫలితాల్లో మరోసాటి చత్తా చాటారు. మండలంలో ఎనమిది ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థినీ విద్యార్థులు మొత్తం బాలురు 125 మంది, బాలికలు 148 మందితో కలిపి మొత్తం 273 మందికి గాను 125 మంది బాలురు, 145 మంది బాలికలు మొత్తం 270 మంది ఉత్తమ ప్రతిభ కనపర్చి 98.90 శాతం ఫలితాలను సాధించినట్లు ఎంఇఒ ఒక ప్రకటనలో తెలిపారు. మండల టాపర్‌గా మోడల్ స్కూల్‌కు చెందిన జున్నీరా మహవిష్ 544 మార్కులు సాధించి అగ్ర స్థానంలో నిలువగా, ద్వితీయ సాథనంలో ఈ.సౌమ్య(సర్వేల్ ఉన్నత పాఠశాల), 525 మార్కులు, తృతీయ స్థానంలో ఎ.అంజలి(ఉన్నత పాఠశాల నారాయణపురం), ఆర్.సువర్ణ( బాలికల ఉన్నత పాఠశాల), బి.శ్యామ్‌కుమార్(బాలికల ఉన్నత పాఠశాల))లలు 524 మార్కులు సాధించారు.

# రాష్ట్ర, జిల్లా,స్థాయి ర్యాంకులు సాధించిన సిటీ టాలెంట్ స్కూల్ విద్యార్థులు






*సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:*

పదవ తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో సూర్యాపేట సిటీ టాలెంట్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర, జిల్లాస్థాయిలో ర్యాంకులు సాధించారు. మార్కుల ప్రభంజనాన్ని సృష్టించారు. రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకును సాధించి సత్తా చాటారు. కష్టపడి చదివి ర్యాంకులు సాధించినట్లు పాఠశాల మేనేజ్మెంట్ పేర్కొన్నారు. ఎస్. సాయి సృజన 600 మార్కులకు కాను 595 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించారు. బి. ప్రణవి 588 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ర్యాంకు సాధించారు. మరి కొంతమంది విద్యార్థులు మార్కుల ప్రభంజనాన్ని సృష్టించారు. జి. శ్రీజ 583 మార్కులు, పి. హర్షిత 581 మార్కులు, వై. ప్రజ్ఞా రెడ్డి 579 మార్కులు, ఎస్. సాయి గోకుల్ 577 మార్కులు, వై. శిశిర 577 మార్కులు, ఎన్. సుదీ పా రెడ్డి 57 మార్కులు, ఐ . కశ్యపు రామ్ 575 మార్కులు, ఎం. సాయి రిశ్విక్ 573 మార్కులు, జి. నితీషావర్ధిని 571 మార్కులు సాధించారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఆర్ ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపల్ టి మురళీధర్, ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ స్టాఫ్ అభినందించారు. చదువులో రాణించి మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షి ంచారు. పై చదువుల్లో కూడా కష్టపడి చదివి మార్కుల ప్రభంజనాన్ని సృష్టించాలని ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు.

# ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడిగా జానకి రాములు

*నాగారం ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

నాగారం మండల పరిధిలో నరసింహులు గూడెం ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడిగా వేముల జానకి రాములు ఉపాధ్యక్షులుగా తరాల వెంకన్న లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ సమస్యలు పరిష్కారం కొరకు కృషి చేస్తామని అన్నారు. యూనియన్ సభ్యులు బొల్లం వెంకన్న చిత్తలూరి వెంకన్న తరాల ఆంజనేయులు కొడవకంటి వెంకన్న పొర్ల మహేందర్ బచ్చు శ్రీనివాస్ మెరుగు మధు సతీష్ బాలకృష్ణ వెంకటేష్ మల్లేష్ లు ఎన్నికయ్యారు.



## పది ఫలితాల్లో శ్రీ చైతన్య స్కూల్ రికార్డ్ బ్రేక్

*సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 30, ప్రభాత వార్త:*




తెలంగాణలో విడుదలైన పదవ తరగతి ఫలితాలల్లో కనివిని ఎరుగని రీతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించి శ్రీచైతన్య స్టేట్ టాప్ మార్క్ 594/600 వి,రాజశ్రీ సాధించారని, అలాగే సూర్యాపేట శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థి ఆర్.లోకేష్ 589/600 సూర్యాపేట జిల్లా టాప్ మార్క్ డి.మనోజ్ 586/600 మార్కులు సాధించి రికార్డు బ్రేకింగ్ ఫలితాలు ఇచ్చారని పాఠశాల ప్రిన్సిపాల్ యస్, సతీష్ తెలిపారు.ఈ విజయాన్ని పురస్కరించుకొని పాఠశాల ఉపాధ్యాయులు సూర్యాపేట పట్టణం లో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి, బాణాసంచా కాల్చి, స్విట్స్ ను పంచుకున్నారు. అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను డీజీఎం సుధాకర్ వచ్చి పుష్పగుచ్చం ఇచ్చి, అభినందనలు తెలిపి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంను ఉద్దేశించి మాట్లాడుతూ నాడు నేడు ఏనాడు శ్రీచైతన్యకు సాటి లేదని, ర్యాంక్ ఏదైనా అది శ్రీ చైతన్యకే సాధ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మెన్ మల్లెపాటి శ్రీధర్, శ్రీవిద్య , ఆర్ ఐ సుజిత మేడం ,జోనల్ కో ఆర్డినేటర్ నాగేంద్ర డీన్ నాగమల్లేశ్వరరావు, ఐ. పి. యల్. ఇన్ ఛార్జ్ నాగేశ్వరావు, సి. బ్యాచ్ ఇన్ ఛార్జ్ మంగిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.




# ఎస్సెస్సీ ఫలితాల్లో సత్తా చాటిన చౌటుప్పల్ విద్యార్థులు

*చౌటుప్పల్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలంలో పదో తరగతి వార్షిక ఫలితాల్లో మండల విద్యార్థినీ, విద్యార్థులు మరోసారి సత్తా చాటారు. మండలంలో మొత్తం ప్రభుత్వ, ప్రైవేటు కలిసి 29 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఇందులో 513 మంది బాలురు, 652 మంది బాలికలు కలిపి మొత్తం 1165 మంది వార్షిక పరీక్షలకు హాజరు అయ్యారు. ఇందులో 490 మంది బాలురు, 645 మంది బాలికలు మొత్తం 1135 మంది ఉత్తీర్ణత సాధించి 97.4 శాతం ఫలితాలను వచ్చినట్లు మండల విద్యార్థికారి గురువారావు తెలిపారు. గత ఏడాది కంటే ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలను సాధించినట్లు ఆయన తెలిపారు. లక్కారంలోని మోడల్ స్కూల్‌లోని విద్యార్థినీ, విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపర్చి నూరు శాతం ఫలితాలను సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఆజారయ్య తెలిపారు. పాఠశాలకు చెందిన గంగ చౌదరి 538 మార్కులు, కొండె ఐశ్వర్య 537 మార్కులు, బొల్లమోని సిరి 535 మార్కులు సాధించారు. ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థినీలను ఆయన అభినందించారు.

# నల్లరాతి శిలల నుంచి జీవం పోసుకున్న అద్భుత కళాఖండం యాదాద్రి క్షేత్రం

## బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త:*



కార్మికుల దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ రేకుల శ్రీనివాస్ మాట్లాడ ుతూ. .ప్రపం చవ్యాప్తంగా కార్మికులకృషి విజయాలను గౌరవించడానికి ఆర్థిక వృద్ధి, సామాజిక పురోగతిని నడిప ించడంలో కార్మికులు పోషించే కృషి, అంకితభావం ముఖ్యమైన పాత్రను గుర్తించే కార్మికుల హక్కులు, న్యాయ ుమైన వేతనాలు, సురక్షి తమైన పరిస్థితుల కోసం వాదించడంలో కార్మిక ఉద్యమం యొక్క చారిత్రాత్మక పోరాటాలు, విజయాలను చరిత్ర మరువకూడదని అన్నారు.తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన యాదాద్రి భువనగిరి జిల్లాలోని, యాదాద్రి ఆలయ నిర్మాణంలో అద్భుత శిల్పకళా సౌందర్యం తరతరాలపాటు సగర్వంగా తలుచుకునేలా చరిత్రలో సుస్థిరంగా నిలిచిపోయేలా తెలంగాణ ఆధ్యాత్మిక రాజధాని యాదాద్రి ఆలయాన్ని నిర్మించిన కార్మిక సోదరులకు, కర్షకులకు అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక నిలిపివేయాలి

*అడ్డగూడూరు, ఏప్రిల్ 30 ప్రభాత వార్త:*

ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యుల ప్రమేయం లేకుండా ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాను నిలిపివేయాలని మండలంలోని చిన్నపడిశాల గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు చుక్క నరసింహ, మూస్క బిక్షం గ్రామ, మండల సమైక్య మహిళా అధ్యక్షురాలు ఆల్లె కల్పన బుధవారం ఎంపీఓ ప్రేమలతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమిటీలో ఉన్న ఐదుగురి సభ్యులకు తెలియకుండానే రాజకీయ నాయకులు ఇష్టానుసారం అనర్హులను లబ్ధిదారులుగా ఎంపిక చేసినట్లు చెప్పారు. ఇందిరమ్మ కమిటీ సభ్యుల సమక్షంలో నిజమైన అర్హుల ఎంపికకు గడువు ఇవ్వాల్సిందిగా వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు. ఎంపీడీవోను వివరణ కోరగా ప్రతి విషయం ఉన్నతాధికారుల దృష్టికి



# జన గణనతో పాటు కులగణన చేయడం స్వాగతిస్తున్నాం

## ప్రభుత్వ విప్ ,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

*భువనగిరి ,ఏప్రిల్ 30 ప్రభాతవార్త :*



జన గణనతో పాటు కులగణన చేయడం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడాన్నీ స్వాగతిస్తున్నామని ప్రభుత్వ విప్ ,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. జనగణన తో పాటు కులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటిచడం కాంగ్రెస్ పార్టీ,తెలంగాణ ప్రభుత్వం తరపున స్వాగతిస్తున్నామన్నారు...కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రంలో కులగణన చేయలేదని అనటం ఆశ్చర్యంగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రం కులగణన చేసిన తర్వాత దేశంలో రోల్ మోడల్ అయిందన్నారు.రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్ర చేస్తున్న సమయంలో వివిధ రాష్ట్రాల్లో వివిధ కులాల వ్యవస్థ చూసి దామాషా ప్రకారం మేమెంతో మాకు అంతా అనే గుర్తించడం కోసం మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం కులగణన చేయడం జరిగిందన్నారు..కులగణన చేయడమే కాకుండా దానికి చట్ట బద్ధత చేసి కేంద్రనికి పంపటం జరిగిదన్నారు.2018 సంవత్సరంలో జనగణన తో పాటు ఓబీసీ కులగణనను చేస్తామని చెప్పి రాజనాథ్ సింగ్ మాట తప్పరని అన్నారు. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు దేశం మొత్తంలో జనగణన తో పాటు కులగణన చేయాలని కోరారు.

# పదవ తరగతి ఫలితాలలో జిల్లా ఏడవ స్థానం సాధించడం శుభసూచకం

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త*



:జిల్లాలో పదవ తరగతి పరీక్షలు పాసైన ప్రతి విద్యార్థి కి కలెక్టర్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా పరిధిలోని నారాయణపూర్ మండలం కంకణాల గూడెం ( షెరిగూడం ) కలెక్టర్ దత్తత తీసుకున్న విషయం విదితమే.సదరు విద్యార్థి 10వ తరగతిలో 73!! మార్కులతో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించడంతో బుధవారం భరత్ చంద్ర చారికి కలెక్టర్ ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. అన్న మాట నిలబెట్టుకున్నావు. మీ ఇంటికి వస్తా,నీకు సన్మానం చేస్తానని తెలిపారు.పదవ తరగతి అనేది విద్యార్థులకు మైలు రాయిలాంటిది అని రాష్ట్రంలో జిల్లా ఏడవ ర్యాంకు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగాకలెక్టర్ ఛాంబర్ లో ఇంచార్జీ జిల్లా విద్యా శాఖ అధికారి ప్రశాంత్ రెడ్డిని సన్మానించి అభినందనలు తెలిపారు.ఇదే స్ఫూర్తి తో, పట్టుదలతో విద్యార్థులందరు కష్టపడి చదివి జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు.

# బసవేశ్వరుని వచనలు దేశానికి ఆదర్శం

*మోత్కూర్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

సాహిత్యంలో బసవేశ్వరుని పాత్ర మరువలేని దని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం బసవేశ్వరుడు 829వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బోధనలో సమదృష్టి తో ఎందరిని ఆకర్షించారని, వీరశైవ మతానికి తిరిగి పట్టం కట్టే రీతిలో వచనం రాశారని కొనియాడారు బసవేశ్వరుడు వచనాలు దేశానికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి జిల్లా నాయకులు కలిమల నరసయ్య, స్థానిక నాయకులు చింతా శ్రీహరి,రాంపాక నందకుమార్,ఎంత భాను ప్రసాద్, మహేష్యా,దయ్యి, తదితరులు పాల్గొన్నారు



# పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ

## 99.41శాతం ఉత్తీర్ణమండల ప్రథమ స్థానంలో గురుకుల విద్యార్థిని

*అడ్డగూడూరు, ఏప్రిల్ 30 ప్రభాత వార్త:*



అడ్డగూడూరు మండల పరిధిలోని ఐదు జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కస్తూర్బా గాంధీ విద్యార్థినిలు బుధవారం వెలువడిన పదో తరగతి వార్షిక ఉత్తమ ప్రతిభ కనబరిచారు. 169 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 168 మంది ఉత్తీర్ణత సాధించారు. 99.41 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ఎంఈఓ సబిత తెలిపారు. బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థిని వర్షిత 544 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు.

# కలెక్టర్ పై ఆరోపణలు చేయడం శోచనీయం

*రామన్నపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త*



జిల్లా మంత్రులను విమర్శించే స్థాయి చిరుమర్తికి లేదని,జిల్లా కలెక్టర్ హనుమంతరావు పై ఆరోపణలు శోచనీయమని రామన్నపేట మాజీసర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక రహదారి బంగ్లాలో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూభారతి సదస్సులో రైతులకు అవగాహన కల్పించేందుకు కలెక్టర్ హనుమంతరావు మాట్లాడితే దానికి కూడా రాజకీయ రంగు పులిమి పబ్బం గడుపుకునేందుకు ప్రయత్నిస్తున్నార ని ఆమె ఆరోపించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ఐఏఎస్ అధికారులు, రాష్ట్ర ,జిల్లా స్థాయి అధికారులు ప్రజలల్లో కి తీసుకువెళ్లి దానిపై అవగాహన కల్పిస్తారని,రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన మీకు అది కూడా తెలియనట్లు విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. ఒక కలెక్టర్ ను కాంగ్రెస్ కార్యకర్తగా అని మాట్లాడడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. బీఆర్ఎస్ పార్టీలోనే ఉనికి కోల్పోయి మతిభ్రమించి ఇష్టానుసారంగా దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి జమీరొద్దీన్, మాజీ ఎంపీటీసీ ఎండి రేహాన్, నాయకులు వనం చంద్రశేఖర్, రామిని రమేష్, ఎండి అక్రమ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టె సంతోష్, సాల్వేరు లింగం, ఎండి నాసర్, గొలుసుల ప్రసాద్, కేశవదాసు వెంకటేశం, అబ్రహం కుమార్, మిర్జా ఖదీర్ బేగ్, ఎండి అజర్, గురుకు శివ, ఉదయ్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# పదిలో ప్రభుత్వ పాఠశాలల ప్రభంజనం

*ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 30 ప్రభాతవార్త:*

విద్యాశాఖ బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో మండల ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారని మండల విద్యాధికారి కే మహాదేవ రెడ్డి బుధవారం తెలిపారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూర్, కోరటికల్, పల్లెర్ల, కూరెల్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు 98.47!! ఉత్తీర్ణత సాధించి ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా నిలిచారన్నారు. ఆత్మకూర్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని పరకాల చరితా శ్రీ 521 మార్కులతో ఉత్తీర్ణత సాధించి మండల టాపర్ గా, రచ్చ సిరి 510 మార్కులతో, గడ్డం సోను 508 మార్పులతో, చెరుకు కార్తీక 507 మార్కులతో ఉత్తీర్ణత సాధించి మండలానికి ఆదర్శంగా నిలిచారు. మండలంలో మొత్తం 196 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 193 మంది ఉత్తీర్ణులు అయినట్టు పేర్కొన్నారు.

# మేళ్లచెరువు మండలంలో 379 మంది 10వ తరగతి విద్యార్థులు ఉత్తీర్ణత

*మేళ్లచెరువు ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

మండలంలోని 5 ప్రభుత్వ పాఠశాలల నుంచి, 8 ప్రైవేట్ పాఠశాలల నుంచి మొత్తం మీద 13 పాఠశాలల నుంచి 393 మంది 10వ తరగతి విద్యార్థులు పరీక్షలు రాశారని, 379 మంది ఉత్తీర్ణులయ్యారని, 14 మంది ఫెయిల్ అయ్యారని, మొత్తం మండలంలో 96.44 శాతం ఉత్తీర్ణత రిజల్ట్ వచ్చిందని బుధవారం మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలనుంచి మేళ్లచెరువుకు చెందిన ఎస్కె.రిజ్వానా 532 మార్కులతో అత్యధిక మార్కులు సాధించిం దని, మేళ్లచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 26 మంది పరీక్షలు రాయగా 26 మంది పాస్ అయ్యారని, 100శాతం ఉత్తీర్ణత వచ్చిందని, రేవూరు జి ల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఆరుగురు పరీక్షలు రాయగా ఆరుగురు పాస్ అయ్యారని, 100 శాతం ఉత్తీర్ణత వచ్చిందని, ప్రైవేట్ పాఠశాల నుంచి ఐడియల్ స్కూల్ విద్యార్థి ధరణి 573 మార్కులతో అత్యధిక మార్కులు సాధించిందని వివరించారు.

# శ్రీకాంతాచారి మెమోరియల్ అవార్డు అందుకున్న గజ్జల శ్రీనివాస్

*తిరుమలగిరి ఏప్రిల్ 30 ప్రభాతవార్త.*



తెలంగాణ మలిదశ ఉద్యమానికి తన ప్రాణ త్యాగంతో ఊపిరి పోసిన నల్లగొండ జిల్లా ముద్దుబిడ్డ అమరుడు శ్రీకాంత్ చారి మెమోరియల్ అవార్డును తెలంగాణ ఉద్యమకారుడు సంస్కృతిక కళాకారుడు గజ్జల శ్రీనివాస్ కు సోమవారం ఈ అవార్డు ఇవ్వడం జరిగింది ఈ అవార్డులు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ, ఓయూ జేఏసీ చైర్మన్ దరువు అంజన్న చేతుల మీదుగా అందుకోవడం ఎంతో సంతోషంగా, గర్వంగా ఉంది. ఆయన తెలిపారు తెలంగాణ ఉద్యమంలో నిబద్ధత, నిస్వార్ధంగా పని చేసిన నాలాంటి ఉద్యమకారులను గుర్తించి, సత్కరించిన శ్రీకాంత్ చారి మెమోరియల్ సభ్యులకు, నింగి నేల మేము సైతం మీ ఆత్మీయ నేస్తం వారికి నా కృతజ్ఞతలు.రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం బడంగ్ పేట్ పెద్ద బావి మల్లారెడ్డి గార్డెన్స్ లో తెలంగాణ రాష్ట్ర భాషా సంస్కృతి శాఖ వారి సౌజన్యంతో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తొలి శాసన సభ స్పీకర్ మధుసూదనాచారి, తెలంగాణ ఉద్యమకారులు, ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.

# 97.80 శాతం ఉత్తీర్ణ

## టెన్త్ ఫలితాల్లో రాష్టస్థాయిలో7 వ స్థానంలో నిలిచిన జిల్లా.. గత సంవత్సరంతో పోలిస్తే అత్యుత్తమ ఫలితాలు

## పాసైన వారిలో బాలికలే అధికం

*భువనగిరి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:*



పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి రాష్ట్రంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఏడవ స్థానంలో నిలిచింది. గత సంవత్సరంతో పోల్చితేఉత్తీర్ణత శాతంలో 7 శాతం మెరుగుపడింది.గత సంవత్సరం 90.95 శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లా రాష్ట్రస్థాయిలో 25వ ర్యాంకు రాగాఈ సారి 97.80 శాతంఉత్తీర్ణత సాధించి 7వ ర్యాంకులో నిలిచింది.202223 లో 80.97 శాతం తో రాష్ట్రస్థాయిలో 23 ర్యాంకు, 202324లో 90.44 శాంతం తో రాష్ట్రస్థాయిలో 25 ర్యాంకు,202425 లో 97.80 ఉత్తీర్ణత సాధించడంతో పాటు రాష్ట్రస్థాయిలో ఏడవ స్థానంలో నిలవడంతో జిల్లా విద్యాశాఖ అధికారిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ పరీక్షలకు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల నుంచి మొత్తం 8622 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 8432మంది ఉత్తీర్ణులు కాగా 97.80శాతం ఉత్తీర్ణత శాతం నమోదైంది.ఇందులోబాలురు4215మందికి 4111 మంది పాస్ కాగా.. 97.53ఉత్తీర్ణత శాతం నమోదైంది. బాలికలు 4407మందికి4321 మంది పాస్ కాగా.. 98.05 ఉత్తీర్ణత శాతంనమోదైంది.గత సంవత్సర వెలుబడిన ఫలితాల్లో రాష్టంలో 25వ స్థానంలోఉన్న జిల్లా ఈ సారి 7వ స్థానానికి చేరింది. యాదాద్రి భువనగిరి జిల్లా ఏర్పాటనాటి నుండి నేటి వరకు సాధించని అత్యుత్తమ ఫలితాలు సాధించడంతో జిల్లా విద్య శాఖ అధికారులపై ప్రశంసల జల్లులు కురుస్తున్నాయి.

# ప్రశాంతంగా ధాన్యం కొనుగోలు చేస్తున్నాం

*భువనగిరి ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

:ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. రబీ ధాన్యం సేకరణపై బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల, ఆహార శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు ,ప్రిన్సిపల్ సెక్రెటరీ, సివిల్ సప్లై కమిషనర్ డి.ఎస్ చౌహాన్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌరసరఫరాలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరారెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులతో ఐ.డి.ఓ.సి.లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేవని జిల్లా కలెక్టర్ హనుమంతరావు రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రికి తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 366 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 76 వేల561 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 176.82 కోట్లకు గాను 85.66 లక్షలు చెల్లింపు చేశామని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...రానున్న 15 రోజులలో జిల్లా కలెక్టర్లు ,పౌరసరఫరాల, సంబంధిత శాఖల అధికారులందరూ ధాన్యం సేకరణకు అత్యంత ప్రాముఖ్యతనిచ్చి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణను పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాలుకు ఏ గ్రేడ్ 2320/ రూ.లు, కామన్ రకానికి 2300/ ను పొందేందుకు పూర్తి చర్యలు తీసుకోవాలని, అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏ రైతుఇబ్బందులు పడకుండా ,ఆకాల వర్షాలను దృష్టిలో ఉంచుకుని దాన్యం తడవకుండా టార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. దాన్యం సేకరణ పై వివిధ వార్తా పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు తక్షణమే వివరణలు



ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో కనీసం రెండు ధాన్యం ఆరబెట్టే యంత్రాలు కొనుగోలు చేయాలని ఆదేశించారు. వర్షం వచ్చేందుకు అవకాశం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలనుండి ధాన్యాన్ని మిల్లులకు తరలించడాన్ని వేగవంతం చేయాలన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... కొంతమంది మిల్లర్లు వివిధ కారణాలతో హెచ్ ఎం.టి, ఆర్ ఎన్ ఆర్, 1638 రకాల ధాన్యం నూకలు ఎక్కువగా అవుతున్నాయన్నని, సాకుతో సకాలంలో మిల్లుల వద్ద ధాన్యాన్ని దించుకోవడంలేదని, అలాగే క్వింటాలకు ఐదారు కేజీల తరుగు తీస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, మిల్లర్లు ఎట్టి పరిస్థితులలో తరుగు తీయవద్దని సూచించామన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ డిఎస్ చౌహాన్ మాట్లాడుతూ... ధాన్యం సేకరణలో మే 15 వరకు అత్యంత ముఖ్యమైన కాలమని, ఈ సమయం మొత్తం అధికారులు అప్రమత్తంగా ఉండి ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి.ఆర్.డి.ఓ. నాగిరెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజా రాణి, సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, జిల్లా సహకార అధికారి మురళి , వ్యవసాయ శాఖ అధికారి నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# మతం పేరుతో దేశ ప్రజలను అయోమకానికి గురి చేస్తున్న బిజెపి సర్కార్

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వెస్లీ**

*సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించి మతం పేరుతో ప్రజలను అయోమయానికి గురి చేస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డిలు ఆరోపించారు. స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో బుధవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ వాస్తవాలపై యువతీ, యువకులు అలోచింప జేయకుండా కేంద్రంలోని బిజెపి సర్కార్ మతం పేరుతో వారి ఆలోచన




విధానాలను పక్కదారి పట్టిస్తుందన్నారు. పెట్టుబడి దారులకు కొమ్ము కాస్తూ వారికి వత్తాసు పలుకుతూ యువతను నిర్వీర్యం చేస్తుందన్నారు. ఆపరేషన్ కగారు పేరుతో ప్రజలను అయోమయంలో చేస్తుందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించాల్సింది పోయి బడా పెట్టుబడి దారులకు కొమ్ము కాయడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా నేటి వరకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయడంలో ఘోరంగా విఫలం చెందిందన్నారు. అందాల పోటీలకి ప్రాధాన్యమిస్తున్న కాంగ్రెస్ సర్కార్ సంక్షేమ పథకాలను అమలు చేయకుండా పేదల సంక్షేమాన్ని విస్మరిస్తుందన్నారు. ఇండ్లు లేని పేదలందరికీ ఇండ్లు కట్టిస్తామన్న సర్కార్ నేటి వరకు ఆ దిశగా అడుగులు వేయడం లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరా ఉన్న వారికే ఇండ్లు మంజూరు చేస్తూ పేదలను విస్మరించడం సరికాదన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం నిజమైన లబ్దిదారులను ఎంపిక చేసి ఆదు కోవాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం శ్రీశైలం సొరంగ మార్గం నుంచి డిండి ఎత్తిపోతల పథకం అని, పాలమూరు ఎత్తిపోతల పథకం పేరుతో కొంత పని జరిగినా శివన్నగూడెం ప్రాజెక్టు పూర్తి చేసి అక్కడి నుంచి ఎత్తిపోతల ద్వారా రాచకొండ ప్రాంతానికి సాగునీరు తీసుక రావాలన్నారు. వెంటనే రాచకొండ ఎత్తిపోతల పథకానికి నిధులు కేటాయించి ఎలాంటి సాగునీటి వనరులు లేని నారాయణపురంకు శాశ్వతంగా సాగునీటి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కరువు మండలంగా ప్రకటించి ఎకరాకు రూ.30 వేల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గుంటోజు శ్రీనివాసచారి, మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, దోనూరి నర్సిరెడ్డి, సుర్కంటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, చింతకాయల నర్సింహా, కర్తాల భిక్షం, సురవి కృష్ణమూర్తి, కిరణ్, గాజుల అంజయ్య, గుంటోజు సుదర్శన్‌చారి, కుక్కల అంజయ్య, బొడ్డుపల్లి లాలయ్య, మర్రి మల్లారెడ్డి తదితరులున్నారు.

# నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

*సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:*

నాణ్యమైన వైద్య సేవలు అందించి ప్రజల నమ్మకాన్ని పొందాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొప్పుల వేణారెడ్డి, తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, సూర్యాపేట డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలో అమర్ నాథ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అతి తక్కువ ఫీజుతో అందించాలని సూచించారు. అత్యాధునిక వసతులతో ఏర్పాటు చేసిన ఈ హాస్పిటల్ నందు అందించే వైద్య సేవలను సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం డాక్టర్ అనంతుల అనూష మాట్లాడుతూ తమ హాస్పిటల్ నందు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అనుభజ్ఞులైన డాక్టర్లచే అత్యాధునిక వైద్య సౌకర్యాలతో అమర్ నాథ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం హాస్పటల్ యాజమాన్యం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, హాస్పటల్ మేనేజ్మెంట్ డాక్టర్ అనంతుల అనూష, డాక్టర్ జీవన్, జితేందర్ రెడ్డి, సుజాత తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా అక్షర తృతీయ అభిషేకములు

*మేళ్లచెరువు ఏప్రిల్ 30 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకలా ్యణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లోని శ్రీకోదండ రామాలయంలో, మండలంలోని అన్ని గ్రామాలలో,అన్ని దేవాలయాల్లో బుధవారం అక్షర తృతీయ అభిషేకములు, అర్చనలు, కుంకుమ పూజలు, అమ్మవార్లకు విశేష పూజలు, హారతులు, సుదర్శన హోమములు, లక్ష్మి వెంకటేశ్వర హోమములు, లక్ష్మి గణపతి హోమములు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, అన్నప్రసాద వితరణలు, గుడిసేవలు, పల్లకీ సేవలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యు లు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవ న్కువ ాారాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించిన ఆట్టి ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకో భడతాయని, ఇట ువంటి విషయాలో ఎవరిని ఉపేక్షి ంచేది లేదని హెచ్చరించారు. ఉద్యోగులందరు ప్రభుత్వ నియమ నిభందనలకు లోబడి పని చెయ్యాలని సూచించారు. ఆత్మకూరు (ఎస్) మండలం నెమ్మికల్ లో వివాదాస్పద భూమి పట్టా విషయమై విచారణ అధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబును నియమించినట్లు తెలిపారు. వివాదాస్పద భూమి పట్టా విషయం, మండల తహసిల్దార్ కార్యాలయంలో ఉద్యోగుల పనితీరుపై విచారణ నిర్వహించి పూర్తి నివేదికను తక్షణమే అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

# బాల్య వివాహాలను నిర్మూలించాలి

**-మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత**




*మిర్యాలగూడ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

బాల్య వివాహాల నిర్మూలనకు అన్ని వర్గాల ప్రజలు కంకణబద్దులు కావాలనిమిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ అర్.మమత అన్నారు. బుధవారం మిర్యాలగూడ ప్రాజెక్ట్, అశ్రిత స్వచ్చంద సంస్థ సంయుక్త అధ్వర్యంలో బాల్య వివాహాలనిర్మూలనపై మిర్యాలగూడ మండలం అలగడపలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్రిత స్వచ్చంద సంస్థ కమ్యూనిటీ సోషల్ వర్కర్ కవితతో కలిసి అమె మాట్లాడారు. అమ్మాయికి 18, అబ్బాయికి 21 ఏండ్ల లోపు వివాహం జరిపితే శిక్షించబడుతారని హెచ్చరించారు. బాల్య వివాహం వలన శారీరక ఎదుగుదల లేక బలహీనమైన శిశువులు జన్మిస్తారని పేర్కొన్నారు. బాల్య వివాహాల విముక్తి భారత్ కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోసెక్టార్ సూపర్‌వైజర్ రాధిక, సిఅర్పీల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీను, స్వచ్చంద సేవకులు వెంకన్న,శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# గట్టుప్పల్‌లో సిపిఎం అమరవీరుల సంస్మరణ సభ





*గట్టుప్పల్,30ఏప్రిల్,ప్రభాతవార్త:* గట్టుప్పల్‌లో సిపిఎం ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభ ఘనంగా జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, నేతలు బండ శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు. సభకు మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం అధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా నేతలు తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు ఘన నివాళులర్పించారు. సభలో జాన్‌వెస్లీ ప్రసంగించారు. శ్రామిక వర్గాల రాజ్యస్థాపనకై పోరాడిన వీరుల త్యాగాలను చిరస్మరణీయంగా గుర్తుంచుకోవాలని జాన్ వెస్లీ అన్నారు. దేశవ్యాప్తంగా మతోన్మాద శక్తులు చెలరేగుతున్నాయని, కేంద్ర ప్రభుత్వ విధానాలతో రైతుల, కూలీలు, పేదలు తీవ్రంగా నలిగిపోతున్నారని అన్నారు. దేశంలో ఉచిత విద్య, వైద్యం అందుబాటులోకి రాలేదని, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. అలాగే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఉద్యోగాల భర్తీలో విఫలమైందని, ఎన్నికల హామీలను అమలు చేయలేకపోతుందని అభిప్రాయపడ్డారు. ఎర్ర జెండా ఉన్నంతకాలం శ్రామిక వర్గాల పోరాటం కొనసాగుతుందని జాన్‌వెస్లీ అన్నారు. మేడే వేడులకలను మే 8వ తేదీవరకు పోరాట స్ఫూర్తితో నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సభలో ప్రజానాట్యమండలి కళాకారుల ఆటపాట అందరినీ ఆకట్టుకుంది. అనంతరం పోరెడ్డి సత్తిరెడ్డి జ్ఞాపకార్ధంగా 136 అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం, ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు కర్నాటి మల్లేశం, చాపల మారయ్య, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి, పార్టీ సీనియర్ నాయకులు తలకోల గోపాల్‌రెడ్డి, దొంతగోని పెద్దులు, తెరెట్‌పల్లి మాజీ సర్పంచ్ మలిగే శ్రీశైలం, పార్టీ సీనియర్ నాయకులు సురకంటి శ్రీనివాస్‌రెడ్డి, దోనూరి నర్సిరెడ్డి, సిపిఎం పార్టీ మునుగోడు మండల కార్యదర్శి సాగర్ల మల్లేశం, చండూరు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయగౌడ్, కర్నాటి సుధాకర్, టేకుమట్ల కృష్ణ, కర్నాటి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో ర్యాంకు సాధించిన గురుకుల విద్యార్థిని



*నడిగూడెం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:* పదవ తరగతి వార్షిక పరీక్షల్లో నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని పి. కృష్ణవేణి 541 మార్కులు సాధించి మండలంలో రెండో ర్యాంకు పొందారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారంతో కష్టపడి చదివి అధిక మార్కులు సాధించినట్లు కృష్ణవేణి తెలిపారు. మరింత కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తానన్నారు. మండలంలో రెండో ర్యాంకు సాధించిన కృష్ణవేణి ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, సునీత ఉపాధ్యాయులు అభినందించారు. చదువులో మరింత రాణించి అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షి ంచారు. అదేవిధంగా కే నందిని 521 మార్కులు, డి లాస్య 522 మార్కులు పి యశస్విని 521 మార్కులు సాధించారు.

## పదిలో ప్రభుత్వ పాఠశాలల విజయకేతనం





*అనంతగిరి ఏప్రిల్ 30 ప్రభాత వార్త:* మండలంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పది ఫలితాలలో సత్తా చాటారు. బుధవారం వెలువడిన పది ఫలితాలలో శాంతినగర్ జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ విద్యార్థిని పగిడిపాల కావ్య 551 మార్కులతో మొదట స్థానాల్లో నిలువగా, పాలవరం జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ విద్యార్థిని ఎమ్. పల్లవి, గోండ్రియాల జడ్. పి. హెచ్. ఎస్ హైస్కూల్ విద్యార్థి పి. శ్రీధర్ ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించి మండల టాపర్లుగా నిలిచినట్లు మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాసరావు తెలిపారు. ఉత్తమ ఫలితాలకు ప్రభుత్వ పాఠశాలలే నిదర్శనం అన్నారు. ముగ్గురు విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలవడం చాల సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు అత్యధిక మార్పులు సాధించి మండల టాపరులుగా నిలవడం గర్వంగా ఉందన్నారు. మొత్తంగా 249 మంది విద్యార్థులు పరీక్షలు రాయగ 13 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారన్నారు. మండల వ్యాప్తంగా 94.78!! ఉత్తీర్ణత సాధించినట్లు వారు పేర్కొన్నారు. టీచర్లు నాణ్యమైన విద్య బోధన, తల్లిదండ్రులు ప్రోత్సాహంతో ఈ ఫలితాలు సాధించామన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఫలితాలే పునరావృతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతగిరి బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని సిహెచ్ శ్రావ్య 571, పి. రోహిణి 569 అత్యధిక మార్పులు సాధించారన్నారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణపైన విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించారు.

## మండల టాపరుగా తూముల మున్ని మేఘన



*మునగాల ఏప్రిల్ 30 ప్రభాతవార్త* ఎస్ ఎస్ సి ఉత్తీర్ణత లో మునగాల మండల టాపర్ గా తూముల. మున్ని మేఘన నిలిచినట్లు న్యూ ప్రజ్ఞా హైస్కూల్ కరస్పాండెంట్ కాంసాని. పుష్పలత కృష్ణమూర్తి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం విద్య పట్ల ఇష్టంతో చదివినప్పుడే సత్ఫలితాలు సాధించవచ్చున్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలన్నారు. పాఠశాలలో విద్యార్థులు 100!! ఉత్తీర్ణ సాధించినట్లు తెలిపారు. ఎస్ఎస్సి లో 600 మార్కులకు 560 సాధించి మునగాల మండల టాపర్ గా నిలిచిన తూముల. మున్ని మేఘన ను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు.

## పదవ తరగతిలో మెరిసిన పినాకిల్ విద్యార్థులు



*నేరేడుచర్ల ఏప్రిల్ 30 ప్రభాతవార్త* పదవతరగతి పరీక్ష ఫలితాలలో నేరేడుచర్ల పట్టణానికి చెందిన పినాకిల్ పాఠశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించినట్లు ఆ పాఠశాల అధినేత షేక్ మదార్ తెలిపారు, తమ పాఠశాల చెందినపొట్టబత్తిని అంజన 570/600, దాసరి ప్రవీణ్ 561/600, కట్టబోయిన జశ్వంత్ 560/600 మార్కులు సాధించినట్లు 42 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 28 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు, నిరంతరం పఠనం, లేఖనం, సామాజిక ఆదర్శాలు, విలువలతో కూడిన విద్యను అందించడం ద్వారా ఈ ఫలితాలను సాధించామన్నారు , ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు

## అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్ అయిలయ్య బిజీ

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :* యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం బాహుపేట గ్రామంలో రెండు సిసి రోడ్లను ప్రారంభించి, ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ర్యాలీ నిర్వహించారు. భారత రాజ్యాగం, బాపు, అంబెడ్కర్‌ల చిత్రపటాలను చేతిలో పట్టుకొని ప్రజలకు వారి విలువలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రేణికుంటలో అంబేద్కర్ విగ్రహావిష్కరణకు రావాలని చెన్నూరు ఎమ్మెల్యే కు ఆహ్వానం

*రాజపేట, ఏప్రిల్ 30 ప్రభాతవా ర్త* రాజాపేట మండలం రేణికుంట గ్రామంలో నెలకొల్పిన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కు హాజరుకావాలని కోరుతూ చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి బుధవారం అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కరాటే బాలు ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ అధ్యక్షులు నీరటి బాల నర్స య్య ( కరాటే బాలు), నక్క మల్లయ్య, గొర్రె మల్లేష్, దాసరి జగన్నాథం, గొర్రె మొగులయ్య, గొర్రె రామచందర్, గొర్రె యాదగిరి, గొర్రె యాదగిరి, దాసరి మహేశ్వరి, దాసరి పద్మ, గొర్రె విజయ, నీరటి లక్ష్మి ్మ, బొడ్డు యాకమ్మ తదితరులు ఉన్నారు. రేణిగుంట మాల కులస్తులు అంబేద్కర్ విగ్ర ఆవిష్కరణకు రావాలని ఆహ్వాన పత్రాన్ని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి గారికి ఇవ్వడం జరిగినది ఇందులో అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు (కరాటే బాలు) నీరటి .బాల నరసయ్య నక్క మల్లయ్య గొర్రె మల్లేష్ దాసరి జగన్నాథం గొర్రె మొగులయ్య గొర్రె రామచందర్ గొర్రె యాదగిరి గొర్రె యాదగిరి దాసరి మహేశ్వరి దాసరి పద్మ గొర్రె విజయ నీరటి లక్ష్మి ్మ బొడ్డు యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్క్రైబ్ తో పరీక్షలు పాసైన అనన్య

*రాజాపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త* రాజపేట మండలం పాముకుంట ఉన్నత పాఠశాలకు చెందిన పాముకుంట విద్యార్థిని గంధమల్ల అనన్య స్క్రైబ్ చిక్క శ్రీరామ్ తో ఎస్ఎస్సి పరీక్షలు విజయవంతంగా రాసి పాస్ అయింది . మార్చి 21వ తేదీన ప్రారంభమైన ఎస్ఎస్సి పరీక్షలు ఏప్రిల్ 2 న, ముగియడంతో ఆ రోజు గంధమల్ల అనన్య నమ్మకంతో చెప్పిన మాటలు నిజమయ్యాయి. నిబంధనల ప్రకారం ఒక లాంగ్వేజ్ పరీక్ష రాయాల్సిన అవసరం లేకపోవడ0తో హిందీ పరీక్ష కు హాజరుకాని అనన్య మిగిలిన ఐదు సబ్జెక్టులు స్క్రైబ్ చిక్క శ్రీరామ్ పూర్తి సహకారంతో పరీక్షలు చక్కగా రాసి 500 మార్కులకు గాను 280 మార్కులు సాధించింది. ఎంఈఓ చందా రమేష్ సహకారం జీవితంలో మరువలేనిదని ఎస్ఎస్సి పరీక్షలు విజయవంతంగా రాసేందుకు తాను ఎంతో సహకరించినట్లు అనన్య చెప్పారు. స్క్రయిబ్ ఏర్పాటు చేసినందుకు ఆమె కృతజ్ఞతలు చెప్పారు. అనన్య తల్లిదండ్రులు, విద్యను బోధించిన ఉపాధ్యాయులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేసి ఆమెను అభినందించారు.

## తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు పశ్య కన్నమ్మ మృతి



*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త* నిజాం పరిపాలనలో హుజూర్‌నగర్ తాలుకా కేంద్రంగా రైతాంగ పోరాటంలో పాల్గొన్న నాటి తెలంగాణ పోరాట యోధురాలు, సీనియర్ కమ్యూనిస్ట్ నాయకురాలు పశ్య కన్నమ్మ (95) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. పార్టీ ఉద్యమంలో సోదరుడు దొంతిరెడ్డి శంభిరెడ్డితోపాటు భర్త రాంరెడ్డితో కలిసి ఎన్నో పోరాటాలలో, దాడుల్లో ఆమె పాల్గొన్నారు. రజాకార్లకు వ్యతిరేకంగా జరిపిన పోరులో సోదరుడు శంభిరెడ్డి చనిపోయినా నమ్మిన సిద్ధాంతం కోసం కమ్యూనిస్ట్ పార్టీలో పనిచేసి గ్రామ పంచాయితీ సభ్యురా లిగా, పంచాయితీ సమితి కోఆప్షన్ సభ్యురాలిగాఆమె పార్టీ తరుపు నుంచి ప్రాతినిద్యం వహించారు. హుజూర్‌నగర్ ప్రాంతంలో పేద కూలీల పక్షాన, నిరుపేదల పక్షాన ఆమె ఎన్నో ఉద్యమాలలో పాల్గొన్నారు. హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రిలో మహిళ డాక్టర్‌ను ఏర్పాటు చేసేంత వరకు ఆమె రాజీ లేని పోరాటాలు చేశారు. ఒకప్పటి కమ్యూనిస్ట్ మహిళ నాయకురాళ్లు ఆరుట్ల కమలాదేవి, కట్కూరిసుశీల, గుజ్జుల శారదాదేవి, బ్రిజిరాణి కౌర్, చంద్ర రాజకుమారిలతో కలిసి ఆమె రాష్ట్ర స్థాయి మహిళ సమాఖ్యలో పనిచేశారు. హుజూర్‌నగర్ ప్రాంతంలో నిరుపేద మహిళలకు ఆర్ధికంగా నిలదొక్కుకునేందుకు ఉచిత కుట్టుశిక్షణ, కంప్యూటర్, జర్దోషి సెంటర్‌ను ఏర్పాటు చేసి అందుకోసం కావలసిన స్థలం భవనాన్ని మంజూరు చేయించి కొన్ని వందల మందికి ఉపాధి అవకాశాలు కల్పించారు. ఆమె మృతి పట్ల సిపిఐ నాయకులతోపాటు పట్టణంలోని పలు పార్టీల నా యకులు తమ సంతాపాన్ని తెలియజేసి ఆమె ఈ ప్రాంతంలో చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు.

## ఉన్నత పాఠశాల టాపర్ కు సన్మానం

*బీబీనగర్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:* మండలంలోని జమీలా పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టాపర్ గా నిలిచిన రాయరావుపేట గ్రామానికి చెందిన మహమ్మద్ సమీర్ ను ఆ గ్రామ మాజీ సర్పంచ్ బొర్ర సంతోషా రమేష్ సన్మానించారు. పదవ తరగతి పరీక్షల్లో 535 మార్కులు సాధించి ఆ పాఠశాల టాపర్ గా నిలవడం పట్ల

# మే 2న చేనేత సభను విజయవంతం చేయండి

## -రాష్ట్ర చేనేత నాయకుడు తడక వెంకటేష్

భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:

మే 2న ఉదయం 11 గంటలకు భూదాన్ పోచంపల్లిలో పద్మశాలి సభా వేదిక వద్ద చేనేత పరిరక్షణ కోసం రాజకీయాలకతీతంగా నిర్వహించే చేనేత సభకు చేనేత నాయకులు కార్మికులు వ్యాపారులు, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర చేనేత నాయకుడు తడక వెంకటేష్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణ కేంద్రంలోని చేనేత సహకార సంఘ భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర చేనేత వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. పోచంపల్లిలో ఇక్కత్ పరిశ్రమపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు . చేనేత పరిశ్రమ పరిరక్షణ సమస్యల పరిష్కారం కోసం ఒక నివేదికను రూపొందించి ప్రభుత్వానికి అందజేయను న్నట్టు తెలిపారు . పోచంపల్లి ఇక్కత్ పరిశ్రమపై అవగాహన సదస్సు, సమస్యల పరిష్కారం కోసం చేనేత నాయకులు కార్మికులు వ్యాపారులు, గ్రామ ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవ కుమార్ , పోచంపల్లి బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ , పద్మశాలి చేనేత



కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు , చేనేత జన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు చిం త కింది రమేష్ , మార్కండేశ్వర దేవాలయ చైర్మన్ సీత సత్యనారాయణ, నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి , ముస్కూరి నరసింహ, సురపల్లి రవీందర్ , బిట్ల గణేష్, రుద్ర సూర్య ప్రకాష్, కూరపాటి స్వామి, జోగు శ్రీనివాస్, మెరుగు శశికళ, ఎరవ నీలమ్మ , కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడమే భూభారతి లక్ష్యం

## -ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

రెవెన్యూ వ్యవస్థను బలోపేతానికి చేయడమే భూభారతి లక్ష్యమని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం









ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హాజరయ్యారు.వీరితో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చేతన్య రెడ్డి, ప్రభుత్వ అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జ్యోతి ప్రజ్వలన నిర్వహించి భూభారతి చట్టం పోస్టర్ ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ భూ భారతి చట్టం రైతుల చుట్టం,భూ వివాదల శాశ్వత పరిష్కారానికి తెచ్చిందే భూ భారతి చట్టం అన్నారు.ప్రతి వ్యక్తికి ఆధార్ లాగా ప్రతి భూమికి భూదారని చెప్పారు.భూమి రికార్డులను మోసపూరితంగా మార్చి ప్రభుత్వ,భూధాన్,అసైన్డ్,దేవాదాయ,భూములన ు ఎవరైనా పట్టా చేసుకుంటే వాటిని రద్దు చేసేలా దిదిలితి కి అధికారాలు ఉంటాయన్నారు. కొత్త చట్టంలో అప్పీలు వ్యవస్థ తెచ్చుమని,ఎవరి భూమి అయిన వేరే వాళ్ళకు తప్పుగా నమ్మిదైతే ఎమ్మార్వో,ఆర్డీవో,జేసీ,కలెక్టర్‌కు అప్పీలు చేసుకొని పరిష్కరించుకోవచ్చన్నారు.ప్రతి గ్రామానికి గ్రామ పరిపాలన అధికారులను నియమించడంతో రైతులకు అన్ని సేవలు గ్రామంలోని అందుతాయన్నారు.రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసి రైతులకు ప్రజలకు అన్ని సేవలు అందించేలా ఉపయోగపడుతుందన్నారు.ధరణి వల్ల రైతులు భూ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలన్నిటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త ఆర్ఓఆర్ చట్టం భూభారతితో సులభంగా పరిష్కారం అవుతుందన్నారు.ధరణి రిజిస్ట్రేషన్ లో పొరపాటు జరిగిన సరిదిద్దుకునే అవకాశం ఉండేది కాదని రైతులు,పేదలు కోట్ల చుట్టూ తిరగాల్సి వచ్చేదని అన్నారు.ధరణి అన్నదమ్ములు,కుటుంబ సభ్యుల మధ్య తగాదాలు పెట్టిందని విమర్శించారు.ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టం మొత్తం పారదర్శకంగా ఉంటుందని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు.

# 65 సంవత్సరాల వృద్ధురాలికి బ్రెయిన్ ట్యూమర్ ఆపరేషన్ సక్సెస్

## - యశోద హాస్పటల్ సికింద్రాబాద్ డాక్టర్ కె.ఎస్.కిరణ

### యశోధలో హాస్పిటల్ ఘనవిజయం

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

గతంలో బ్రెయిన్ ట్యూమర్ వచ్చిన వాళ్ళు మా జీవితం ఇక్కడికి అయిపోయింది అని చాలా బాధ పడేవారని అలాంటి వారికి అవగాహన కల్పించాలని యశోద హాస్పిటల్ వైద్యులు డాక్టర్ కే. ఎస్. కిరణ్ న్యూరో సర్జన్ అన్నారు. యదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సంకల్ప కాన్ఫరెన్స్ హాల్లో డాక్టర్ కె.ఎస్ కిరణ్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.వారు మాట్లాడుతూ..భువనగిరి మండలం వడాయి గూడెం గ్రామానికి చెందిన శెట్టి ఐలమ్మ వయసు అరవై ఐదు సంవత్సరాల మహిళకు తలలో పెద్ద గడ్డతో తీవ్రమైన నొప్పితో బాధపడుతూ.మార్చి తొమ్మిదవ తారీఖున ఉదయం తొమ్మిది గంటల నుండి దాదాపు మూడు గంటల పాటు ఆమెకు నాలుగు చేతులు,కాళ్ళు అచేతనంగా స్పందించ కుండా అయిపోయి మూత్ర నాల సమస్యలు, తీవ్ర ఇబ్బందులతో యశోద హాస్పటల్ సికింద్రా బాద్ కు వచ్చిందని తెలిపారు.ఇట్టి పరిస్థితుల్లో ఉన్న మహిళకు వెంటనే మేము ఆమెను ఎమ్మారై బ్రెయిన్ చేయగా ఎడము ఫ్రంటల్ ప్రాంతంలో అనూహ్యంగా 6శ్రీ4,66 సెంటీమీటర్ పరిమా ణంలో ఒక పెద్ద యాక్సియల్ మాస్" ఉందని (ఎస్.ఎన్.డి, ఈ.ఎస్.బి ఏం.ఆర్) వైద్య పరీక్షలు నిర్వహించి స్పెక్ట్రోస్కోపీలో ఫలితాలు మెని జియోయాను సూచించామని అన్నారు.డాక్టర్ కిరణ్ ఎం ఎస్,ఎం హెచ్, ట్యూమర్ స్పెషలిస్ట్, యశోద హాస్పిటల్ వైద్య సిబ్బంది.మేము వెంటనే అది ఎడమ చేసి ఫ్రంటల్ మెనిందోయాగా గుర్తించి ఎస్ ఓ సీ మొత్తం తొలగించాలి అని నిర్ణయించామని దీనితో పాటు ఎడమ ఫ్రంటూ టెంపోరల్ క్రానియాట మీ చేసి పేషంటును మూడు రోజుల్లో సాధారణ స్థితికి తీసుకొచ్చామని తెలిపారు. ఆమెకు 11వ తారీఖు హాస్పిటల్ నుండి డిచార్జి ముందు సిటీ స్కాన్ చేయగా ఆమెకు సర్జరీ చేసిన భాగము పూర్తిగా సాధారణంగా ఉంది అని నిర్ధారణ చేశమని అన్నారు పేషెంట్ శెట్టి ఐలమ్మ మాట్లాడుతూ... నాకు తీవ్రమైన నొప్పితో కాళ్లు చేతులు పని చేయని పరిస్థితిలో వెంటనే యశోద హాస్పిటల్, సికింద్రాబాద్‌కు మా కుటుంబ సభ్యులు తీసుకెళ్లి నారని. అక్కడ వెళ్లిన వెంటనే హాస్పిటల్ డాక్టర్లు నాకు వైద్య పరీక్షలు నిర్వహించి నా తలలో స్పెక్ట్రోస్కోపీలో క్యాన్సర్ గడ్డను గుర్తించి వెంటనే యశోద హాస్పిటల్ సికింద్రాబాద్ డాక్టర్లు వారి సిబ్బంది కలిసి రెండు మూడు రోజుల్లో ఆపరే షన్ చేసి తిరిగి క్షేమంగా ఇంటికి పంపించారని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వెంకటాద్రి, జనరల్ మేనేజర్ సుదర్శన్, పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాలలో సౌకర్యాలు కల్పించాలి

## -కొనుగోలు కేంద్రంలో రైతులకు, హమాలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీచేసిన రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి



యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

బుధవారం యాదగిరిగుట్ట మండలంలోని మైలారిగూడెం గ్రామంలో గల పి.ఎ.సి.ఎస్. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరా రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.కొనుగోలు కేంద్రాల నిర్వహణ తీరును పరిశీలించారు. రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ధాన్యాన్ని పరిశీలిస్తూ ఎట్టి పరిస్థితుల్లో కూడా ఏ ఒక్క రైతు నష్టపోవడానికి వీలు లేదని, దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు ధాన్యం విక్రయించుకోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకొని పూర్తి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా తక్షణమే మిల్లులకు తరలించాలన్నారు. రైతుల వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ లో నమోదు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు తెచ్చిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు రిజిస్టర్ లో నమోదు చేస్తున్నారా లేదా అని సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట కేంద్రం నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

# పోచంపల్లి ఎస్ఎస్సి ఫలితాలలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ టాప్



భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:

బుధవారం విడుదలైన ఎస్ఎస్ సి ఫలితాలలో మున్సిపల్ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి బి. జితిన్ 600 మార్కులకు గాను 574 మార్కులతో మండల టాపర్ గా మరియు 51





మందికి 51 మంది ఉత్తీర్ణులుగా నిలిచారు. ఫలితాలపై కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ వంగూరి పాండు మాట్లాడుతూ పదో తరగతి పరీక్షా ఫలితాలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు అభివందనం తెలియజేస్తూ రానున్న కాలంలో మరింత ఉత్తమ ఫలితాలను సాధించడం కొరకు కృషి చేస్తామని తెలియజేశారు.